ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY


అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్త వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

బుధవారం 8 ఏప్రిల్ 2026 | Wednesday 8 April 2026 | హైదరాబాద్ Hyderabad
సంపుటి: 28 సంచిక: 16 | Vol.No 28 Issue No .16
పేజీలు: 12+12 | వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

# విజయన్, మోడీ మంచి మిత్రులు

- రాష్ట్ర యువతను మోసం చేస్తున్న పినరయ్
- కేరళంలో ఇక ఎల్‌డిఎఫ్‌కు కాలం చెల్లింది
- ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు



తిరువనంతపురం,ఏప్రిల్7 :కేరళ ప్రజలను పినరయి విజయన్ మోసం చేస్తున్నారని కేరళ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో తాను చర్చకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పినరయి విజయన్.. మోదీ నుంచి సూచనలు తీసుకుంటున్నారు. వారి మధ్య ఒప్పందం ఉంది. కేసుల నుంచి మోదీ ఆయనను రక్షిస్తున్నారు. రాష్ట్రంలో యువతను విజయన్ మోసం చేస్తున్నారు. కేరళ ప్రజల నుంచి నాకు ఫీడ్‌బ్యాక్ వచ్చింది. విజయన్‌కు కేసీఆర్ మంచి మిత్రుడు. కేసీఆర్ పాలన గురించి విజయన్ ప్రస్తావించారని రేవంత్ అన్నారు. కేరళం యువత హార్డ్ వర్కింగ్ పీపుల్ అని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. తాజాగా కేరళం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ అక్కడి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. గల్ఫ్ దేశాల అభివృద్ధిలో కేరళం యువత పాత్ర కీలకమన్నారు. కేరళంలోనే విషాద స్టోరీలకు యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వం చరమాంకం పలుకుందన్నారు. యూడీఎఫ్ గవర్నమెంట్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పినరయి విజయన్ అంటే తనకు గౌరవమని.. కానీ ఆయన ప్రభుత్వం అంటే తనకు నచ్చదన్నారు. ఊమెన్ చాండీ కరుణాకరన్ ఆధ్వర్యంలో కేరళ అభివృద్ధి చెందిందన్నారు. కేరళంకు పినరయి విజయన్, మోడీలు వద్దు. పినరయి విజయన్ జ్యోతి బసు, సోమనాథ్ చటర్జీలను మరచిపోయి చాలా కాలం అయ్యింది. ఎన్డీఏ తరపున పినరయి విజయన్ కేరళంలో పని చేస్తున్నారు. కేరళంలో ప్రతి సమస్యకు కారణం పినరయి విజయన్. గత పదేళ్లుగా పినరయి విజయన్ కాకుండా మరో వామపక్ష నేత లీడర్‌గా లేరు. 2023కు ముందు తెలంగాణను తాను తప్ప ఎవరు నడిపించ లేరు అని పినరయి విజయన్ స్నేహితుడు కేసీఆర్ అనుకున్నారు. కానీ కాంగ్రెస్ వచ్చి తెలంగాణలో అభివృద్ధి చేస్తోంది. కేరళంలో యూడీఎఫ్ వచ్చి పినరయి విజయన్ కోటను బద్దలు కొడుతుంది. మోదీ పినరయి విజయన్ పేరుతో కేరళంలోకి ఎంటర్ అవుతున్నారు. మోదీ, పినరయి విజయన్ ఇద్దరూ బ్రదర్స్. కేరళంలో పినరయి, ఢిల్లిలో మోడీ మంచి మిత్రులని సీఎం రేవంత్ విమర్శలు గుప్పించారు.



## గడువుకు ముందే దాడులు

- ఖర్గ్ ద్వీపంపై బాంబులు
- చూస్తూ ఊరుకోమని ఇరాన్ హెచ్చరిక

వాషింగ్టన్,ఏప్రిల్7 : పశ్చిమాసియాలో పరిస్థితులు మరింత చేదాటుతున్నాయి. ట్రంప్ హెచ్చరించినట్లుగానే గడువుకు ముందే ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ భీకర దాడులు చేపట్టాయి. విద్యుత్ ప్లాంట్లు, బ్రిడ్జ్‌లు లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి. ఇరాన్‌లోని ఖర్గ్ ద్వీపంపై కూడా అమెరికా క్షిపణి దాడులు చేసింది. మిగతా 2లో..



## ఇరాన్ నాగరికత అంతమై పోవడం ఖాయం

- ఇష్టం లేకపోయినా చర్యలు తప్పడం లేదు
- హర్మూజ్‌ను తెరవకపోతే విధ్వంసం తప్పదు
- మరోమారు ఘాటుగా హెచ్చరించిన ట్రంప్

వాషింగ్టన్,ఏప్రిల్7 : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇరాన్ నాగరికత మొత్తం నేటి రాత్రితో అంతమైపోతుందని అన్నారు. మిగతా 2లో..

## తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసింది

- కర్రెగుట్టల్లో స్వేచ్ఛగా తిరిగే వెసలుబాటు
- మావోయిస్టు అడ్డాలో అభివృద్ధి పరుగులు
- రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడి





ములుగు,ఏప్రిల్7 : తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసిందని డిజిపి శివధర్ రెడ్డి అన్నారు. ఒకప్పుడు తుపాకుల మోతతో, అశాంతితో నిండిన తెలంగాణ అటవీ ప్రాంతాల్లో ఇప్పుడు శాంతి గీతం వినిపిస్తోంది. దశాబ్దాల కాలంగా మావోయిస్టులకు అడ్డాగా ఉన్న ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి పరుగులు తీస్తోంది. తెలంగాణలో మావోయిజం పూర్తిగా అంతరించిందని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. 'ఫేస్ మిగతా 2లో..





## కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి

- బిఆర్ఎస్, బిజెపిలకు అధికారం కల్ల
- నాగర్ కర్నూలు కాంగ్రెస్ కార్యక్రంలో పిసిసి చీఫ్

నాగర్ కర్నూల్,ఏప్రిల్7 : తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే సైనికుల్లా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలు అధికారంలోకి రావని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కావాలని బావా బామ్మర్దులు హరీశ్ రావు, కేటీఆర్ కొట్లాడుకుంటున్నారని విమర్శించారు. మంగళవారం నాగర్ మిగతా 2లో..

## బెంగాల్‌పై కన్నేస్తే..పాక్ ముక్కలే



- పాక్ రక్షణ మంత్రి ఖవాజా వ్యాఖ్యలకు కౌంటర్
- రెచ్చగొట్టే ప్రకటనలపై మండిపడ్డ రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ,ఏప్రిల్7 : పాకిస్థాన్‌కు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బెంగాల్‌పై కన్నేస్తే ఈసారి పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలంటూ హెచ్చరికలు చేశారు. భవిష్యత్తులో భారత్ ఏమైనా దాడులకు పాల్పడితే.. కోల్‌కతానూ లక్ష్యంగా చేసుకుంటామని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల కవ్వింపులకు పాల్పడ్డారు. కోల్‌కతాపై దాడి చేస్తామన్న పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటుగా స్పందించారు. మిగతా 2లో..



## మీడియా సంస్థలపై దాడులు సరికాదు- రామ్

హైదరాబాద్,ఏప్రిల్7 : ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థల మీద వైసీపీ నేతలు చేసిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పేర్కొన్నారు. మిగతా 2లో..

## శబరిమలలో మహిళల ప్రవేశంపై నిషేధం

- 9మంది జడ్జిల సుప్రీం విస్తృత ధర్మాసనం విచారణ
- ప్రాచీన ఆచారాలు కేవలం మత విశ్వాసాలకు సంబంధించినవే
- ఇందులో మహిళల పట్ల వివక్ష లేదని కేంద్రం వాదన



న్యూఢిల్లీ,ఏప్రిల్7 : ప్రాచీనకాలం నుంచి కొనసాగుతోన్న సంప్రదాయాలకు అనుగుణంగానే శబరిమల ఆలయంలో మహిళలకు ప్రవేశ నిషేధం విధించారు కానీ.. దీనికి సంబంధించి వివక్ష ఏమీ లేదని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. మహిళల ప్రవేశాన్ని మిగతా 2లో..

## రైతుల భూములు లాక్కునే యత్నం దుర్మార్గం

- ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో భూ దందా
- బిఆర్ఎస్ నేతలను నిర్బంధించడం దుర్మార్గం
- హరీష్ రావు తదితరుల అరెస్ట్‌పై కెటిఆర్ ఆగ్రహం



హైదరాబాద్,ఏప్రిల్7 : ప్రశ్నించే గొంతులను పోలీసుల బలంతో నొక్కాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ మిగతా 2లో..

## ఆరు గ్యారెంటీలు 900 రోజులైనా ఏవీ

- పరిగిలో భూములు లాక్కునే యత్నం
- సిఎం రేవంత్‌పై విరుచుకుపడ్డ హరీష్ రావు
- పరిగి వెళుతున్న హరీష్ రావు తదితరుల అరెస్ట్
- శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు

హైదరాబాద్,ఏప్రిల్7 :పరిగిలో భూముల లాక్కొని తన సోదరుడికి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు నిప్పులు చెరిగారు. 6 గ్యారెంటీలు 100 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.. 900 రోజులైనా ఎందుకు పూర్తి చేయలేదంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మళ్లీ నిప్పులు చెరిగారు. మంగళవారం శంషాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ నువ్వు మళ్ళీ గెలవడం కాదు కదా ప్రతిపక్ష హోదా కూడా నీ పార్టీకి రాదని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్‌కే పరిమితం అవుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు మిగతా 2లో..



## రూ.39,436 కోట్లతో విలువైన 31 ప్రాజెక్టులు

- చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ ఆమోదం


అమరావతి,ఏప్రిల్7 : సీఎం చంద్రబాబు అధ్యక్షతన 16వ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా 1,11,278 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. అమరావతి క్వాంటం వ్యాలీలో 3 సంస్థల ఏర్పాటుకు ప్రోత్సాహక బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏపీలో ఎలక్ట్రానిక్స్ మిగతా 2లో..



## ఎబిఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడి

- ఇది ఫ్యాక్షన్ రాజకీయాలకు పరాకాష్ట
- తీవ్రంగా ఖండించిన చంద్రబాబు, లోకేశ్

అమరావతి,ఏప్రిల్7 : హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ దాడి యత్నాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు. వైసీపీ నేతలు, రౌడీలు దాడికి దిగడం మీడియా స్వేచ్ఛపై దాడిగా సీఎం అభివర్ణించారు. సొంతంగా మీడియా సంస్థలను నడుపుతూ.. మీడియాను అడ్డుపెట్టుకుని అనైతిక చర్యలకు పాల్పడుతోన్న వైసీపీ.. తమను ప్రశ్నించిన ఆంధ్రజ్యోతిపై ఆరోపణలు, దూషణలు చేయడం అసంబద్ధం అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మీడియా సంస్థలపై, ఆంధ్రజ్యోతిపై అనేక వేధింపులకు, కుట్రలకు పాల్పడినా నిబ్బరంగా నిలిచాయి తప్ప భయపడలేదని చంద్రబాబు



గుర్తుచేశారు. రౌడీ మూకలను వెంటేసుకుని స్వయంగా ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు మీడియా కార్యాలయంపైకి వెళ్లడం వైసీపీ రౌడీ సంస్కృతికి నిదర్శనమని ఈ సందర్భంగా చంద్రబాబు వ్యాఖ్యానించారు. వేమూరి రాధాకృష్ణ దశాబ్దాలుగా కేసులు, దాడులు, ఒత్తిళ్లకు భయపడ కుండా పత్రికను, ఛానల్‌ను నడుపుతున్నారన్నారు. దాడులు, నిరసనలు, బెదిరింపులతో మీడియాను భయపెట్టాలనే వైసీపీ రాజకీయాలకు కాలం చెల్లిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అధికారంలో ఉండగా మహిళల పట్ల, సొంత కుటుంబ సభ్యుల పట్ల వైసీపీ నాయకులు, ఆ పార్టీ అధ్యక్షుడు వ్యవహరించిన తీరును మహిళా సమాజం ఎప్పటికీ మర్చిపోదన్నారు. రాజధానిపై వైసీపీ కుట్రలను ప్రశ్నించిన ఆంధ్రజ్యోతి సంపాదకీయానికి మిగతా 2లో..

## వచ్చే మూడ్రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

- పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం

హైదరాబాద్,ఏప్రిల్7 : తెలుగు రాష్ట్రల్లో వచ్చే మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తాజా వివరాల ప్రకారం.. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర ప్రాంతాల్లో మేఘావృత మిగతా 2లో..

## ఐదు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్ నిషేధం

- 9వ తేదీ నుంచి 29 వరకు అమలు
- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన విడుదల

న్యూఢిల్లీ,ఏప్రిల్7 : ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎగ్జిట్ పోల్స్‌పై ఎన్నికల కమిషన్ నిషేధం విధించింది. ఏప్రిల్ 9వ తేదీ ఉదయం 7.00 గంటల నుండి ఏప్రిల్ 29వ తేదీ సాయంత్రం 6.30గంటల వరకు మిగతా 2లో..

## రూ.39,436 కోట్లతో విలువైన 31 ప్రాజెక్టులు

ఉత్పత్తుల తయారీపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా చంద్రబాబు సూచించారు. సాగు వ్యర్థాల సద్వినియోగం కోసం యూనిట్ల ఏర్పాటుకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఆధునిక భద్రతా ప్రమాణాలతో పారిశ్రామిక ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రాయలసీమను సౌరవిద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 325 గిగావాట్ల సౌరవిద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రానున్న రోజుల్లో సౌరవిద్యుత్ ఉత్పత్తి మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలని, సౌరవిద్యుత్ సామర్థ్యానికి అనుగుణంగా పెట్టుబడులు ఆకర్షించాలని సీఎం సూచించారు.

## ఎబిఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడి

సమాధానం చెప్పలేక.. దాడులు నిరసనలతో వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని సీఎం చంద్రబాబు దుయ్యబట్టారు. ఈ దాడులను విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ఖండించారు. ఫ్యాక్షన్ బెదిరింపులకు రాధాకృష్ణ భయపడే వ్యక్తి కాదని లోకేశ్ అన్నారు. 'జగన్ కళ్లలో ఆనందం చూడటం కోసం వైసీపీ రౌడీ మూకలు ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడికి ప్రయత్నించడం ఆ పార్టీ విష సంస్కృతిని మరోసారి బయటపెట్టింది. నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే దమ్మున్న ఛానల్ ఏబీఎన్-ఆంధ్రజ్యోతిపై వైసీపీ దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. సాక్షి హైదరాబాద్ ఆఫీస్‌కు ఆంధ్రజ్యోతి ఎంత దూరమో.. ఆంధ్రజ్యోతికి సాక్షి కూడా అంతే దూరంలో ఉంది అన్న సంగతి మర్చిపోవద్దు జగన్. మీడియా కథనాల పట్ల నిరసనలు తెలియజేసే పద్ధతి ఇది కాదు' అని లోకేశ్ అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభం అయిన మీడియా ప్రశ్నిస్తే జవాబు చెప్పాలి. కథనం ప్రచురిస్తే ఆధారాలతో ఖండించాలి. కథనం ప్రసారం చేస్తే తప్పయితే తప్పని చెప్పగలగాలి. ఇవేవీ మీ దగ్గర లేనప్పుడు ఇలాంటి దుర్మార్గపు దాడులకు తెగబడటం అలవాటుగా మార్చుకున్నారని మండిపడ్డారు..

## వచ్చే మూడ్రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

వాతావరణంతో పాటు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. ఇక తెలంగాణలోనూ పలు జిల్లాల్లో వర్షాలు పడనున్నాయి. భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉండగా, సూర్యపేట, వరంగల్, జనగామ, సిద్దిపేట జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే సూచనలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు, మెరుపులు ఉన్న సమయంలో బహిరంగ ప్రదేశాల్లో తిరగకూడదని సూచించారు. రైతులు, ప్రయాణికులు సైతం వాతావరణ పరిస్థితులను గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. పిడుగులు తాటి చెట్లు, విద్యుత్ స్తంభాల మీద ఎకువగా పడుతుంటాయి. కాబట్టి వర్షం పడుతున్న సమయంలో విద్యుత్ తీగల కింద, ట్రాన్స్ ఫార్మర్ సమీపంలో ఉండకూడదు. ఒక్కోసారి పిడుగు పడ్డ ప్రదేశంలోనే మరోసారి పడే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆ ప్రాంతానికి వెళ్లకూడదు. వర్ష సూచన ఉన్నప్పుడు గొడుగులపై ఇనుప బోర్డులు, కెమెరాలు, సెల్‌ఫోన్లు దగ్గర ఉంచుకోక పోవడం చాలా మంచిది. పశువులను గుడిసెలు, కొట్టాలు, షెడ్లలో కట్టివేయాలి. చెట్ల కింద ఉంచొద్దు. ఉరుములు, మెరుపులతో వర్షం పడినప్పుడు రైతులు పొలాల వద్ద ఉండకూడదు.

## ఐదు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్ నిషేధం

ఎగ్జిట్ పోల్స్ సర్వే నిర్వహించడం, వాటి ఫలితాలను వెల్లడించకూడదని ఎన్నికల కమిషన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నిర్దిష్ట సమయంలో ఎగ్జిట్ పోల్స్ నిర్వహించడం లేదా వెల్లడించడం ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 126ఎను ఉల్లంఘించడమేనని హెచ్చరించింది. ఉల్లంఘించిన వారికి రెండేళ్ల కఠిన కారాగారశిక్ష లేదా జరిమానా , లేదా రెండూ అమలు చేయవచ్చని ఆ ప్రకటనలో తెలిపింది.కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి సహా కేరళ, అస్సాం రాష్ట్రాల్లో ఏప్రిల్ 9న, తమిళనాడులో ఏప్రిల్ 23న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. పశ్చిమబెంగాల్‌లో రెండు దశల్లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు ఏప్రిల్ 30 వెలువడనున్నాయి. కేరళ, పుదుచ్చేరిల్లో మంగళవారం సాయంత్రం 6.00గంటలకు ప్రచారాన్ని నిలిపివేయాల్సి వుండగా, అస్సాంలో సాయంత్రం 5.00గంటల నుండి నిషేధం అమలు కానుంది. పరిమిత సంఖ్యలో పార్టీ కార్యకర్తలు లేదా అభ్యర్థి ఇంటింటికి వెళ్లి చేసే ప్రచారం మినహా, మరే ఇతర ప్రచారానికి అనుమతి లేదు.

## మీడియా సంస్థలపై దాడులు సరికాదు - రామ్

ప్రజస్వామ్యంలో మీడియాపై దాడులు చేయడం సరైన పద్ధతికాదన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో కేసీఆర్ హయాంలో ఉన్నప్పుడు ఇదే తరహా దాడులు చేసేవారని ప్రస్తావించారు. రాజకీయ విమర్శలు ఉంటే రాజకీయంగా చూసుకోవాలని.. బెదిరింపు ధోరణి సరికాదన్నారు. బాధ్యతాయుతమైన సంస్థపై వైసీపీ నేతలు చేసిన దాడిని ఖండిస్తున్నామని రామచందర్ రావు పేర్కొన్నారు.

## ఇరాన్ నాగరికతఅంతమై పోవడం ఖాయం

దానిని మళ్లీ ఎప్పటికీ పునరుద్ధరించలేరని 'ట్రూత్ సోషల్' వేదికగా పోస్టు పెట్టారు. ఇరాన్‌లో 47 ఏళ్లుగా ఉన్న అవినీతి, అరాచక పాలన అంతం కానుందని.. ప్రపంచ చరిత్రలో ఈ రాత్రి ఓ మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆ దేశాన్ని తుడిచిపెట్టడం నిజానికి తనకు ఇష్టం లేదని.. కానీ ఆ విధంగా చేయక తప్పట్లేదని పేర్కొన్నారు. అయితే, ఇరాన్‌లో కొత్త, తెలివైన నాయకత్వం వచ్చిందని, దాని వల్ల అద్భుతాలు జరిగే అవకాశం కూడా ఉందన్నారు.మరికొన్ని గంటల్లో ఇరాన్ హర్మూజ్‌ను తెరవకపోతే ఆ దేశంలోని ఇరాన్‌లో వంతెనలు, విద్యుత్ కేంద్రాలను లక్ష్యం చేసుకుంటామని సోమవారం ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ అమెరికా ప్రతిపాదనలను ఇరాన్ తిరస్కరించడంతో.. ట్రంప్ తాజాగా మరోసారి హెచ్చరికలు చేశారు. ఇరాన్‌లోని పౌర, మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తే.. అంతర్జాతీయ నేరంగా పరిగణిస్తామని ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటోనియో గుటెరస్ హెచ్చరించినప్పటికీ అమెరికా దాడులు కొనసాగిస్తోంది.ఇరాన్‌లోని ఖర్గ్ ఐలాండ్ లో ఉన్న దాదాపు 50 లక్ష్యాలపై తమ దళాలు దాడులు జరిపినట్లు అమెరికా వెల్లడించింది. అక్కడి రక్షణ వ్యవస్థలపై కూడా దాడులు చేసినట్లు తెలిపింది. ఈ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడానికి మెరైన్‌లతో ఆపరేషన్ చేపట్టడానికి అగ్రరాజ్యం యోచిస్తున్నట్లు సమాచారం. ఇరాన్‌లోని పలు ప్రాంతాల్లోనూ అమెరికా-ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ స్పందించింది. ఈ రాత్రికి ఇరాన్ నాగరికత తుడిచి పెట్టుకోబోతోందంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను తిప్పికొట్టింది. అమెరికా, దాని మిత్రదేశాలే పురాతన నాగరికత కలిగిన ఇరాన్ నుంచి మరిచిపోలేని దెబ్బను రుచి చూస్తారంటూ పేర్కొంది. ఈ మేరకు దక్షిణ ఆఫ్రికాలోని ఇరాన్ ఎంబసీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది.

## శబరిమలలో మహిళల ప్రవేశంపై నిషేధం

అనుమతించడమనేది ఆరాధనా స్వరూపాన్నే మార్చివేస్తుంది. ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా శతాబ్దాలుగా భక్తులు స్వామిని పూజిస్తున్నారని కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వెల్లడించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి గతంలో వెలువడిన తీర్పును మంగళవారం జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది జడ్జీల ధర్మాసనం సమీక్షిస్తోంది. ఈమేరకు పిటిషన్‌దారుల వాదనలు వింటోంది. దీనికి ముందు కేంద్రం తన వివరణను సమర్పించింది. ఈ అంశం పూర్తిగా మత విశ్వాసాలకు సంబంధించినదని పేర్కొన్నారు. న్యాయసమీక్షకు అతీతమైందని వాదించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి ఉన్న ఆంక్షలు కొనసాగించాలని సుప్రీంకోర్టును కోరారు. శబరిమల అయ్యప్ప ఆలయంలోకి 10-50 ఏళ్ల వయసున్న మహిళల ప్రవేశంపై నిషేధాన్ని రద్దు చేస్తూ 2018లో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు ఇచ్చింది. అయితే ఈ తీర్పుపై పలు రివ్యూ పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే 9 మంది సభ్యుల విస్తృత ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. శబరిమల ఆలయంలో మహిళల ఎంట్రీ అంశంపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నది. 9 మంది సభ్యుల ధర్మాసనం విభిన్న కోణాల్లో ఈ అంశాన్ని విచారిస్తున్నది. సుప్రీం ధర్మాసనంలో సీజేఐ సూర్యకాంత్‌తో పాటు జస్టిస్ బీవీ నాగరత్న, ఎంఎం సుందరేశ్, అషానుద్దిన్ అమానుల్లా, అరవింద్ కుమార్, ఆగస్టిన్ జార్జ్ మాసి, ప్రసన్న బి వర్లే, ఆర్ మహాదేవన్, జోయ్‌మాల్యా బాగ్చీ ఉన్నారు. 10 నుంచి 50 ఏళ్ల వయసున్న మహిళలకు శబరిమల ఆలయంలోకి ప్రవేశం లేదన్న అంశంతో పాటు మరికొన్ని అంశాలను సుప్రీంకోర్టు పరిశీలిస్తున్నది. అయితే సుప్రీం ధర్మాసనం ముందు కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసింది. కేరళలోని శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశం విషయంలో ఉన్న నిబంధనలను కేంద్ర ప్రభుత్వ సమర్థించింది. అయితే ఆ అంశం మత విశ్వాసాలకు చెందుతుందని, మతం పరిధిలోకి వస్తుందని, జుడిషియల్ పరిధిలోకి ఇది రాదని ప్రభుత్వం చెప్పింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపించారు. ఏదైనా అశాస్త్రీయ విధానం ఉంటే, దాన్ని శాసనాల ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు. ప్రతి మతపరమైన విధానాన్ని గౌరవించాలని, ప్రతి అంశాన్ని హుందాతనానికి, శరీర స్వేచ్ఛకు ఆపాదించలేమన్నారు. మసీదుకు వెళ్లినా, గురుద్వారకు వెళ్లినా.. ముఖాన్ని కప్పుకోవాల్సి వస్తుందని, అప్పుడు నా గౌరవాన్ని, హక్కును లాక్కున్నారని అనలేమని తుషార్ మెహతా చెప్పారు. మతపరమైన స్వేచ్ఛను రాజ్యాంగం రక్షిస్తుందన్నారు.

# ఆరు గ్యారెంటీలు 900 రోజులైనా ఏవీ

ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని చెప్పారు. పరిగిలో రైతులను పరామర్శించేందుకు వెళ్తుంటే తమను అరెస్టు చేశారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పాలన.. గడీల పాలన.. బేడీల పాలన.. గుడ్డి పాలన అంటూ హరీశ్ రావు అభివర్ణించారు. సాగుకు పనికిరాని భూముల్లో పరిశ్రమలు పెట్టండంటూ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఎస్సీ, ఎస్టీ రైతులు సాగు చేసుకుంటున్నా భూములను ఎందుకు లాక్కుంటున్నారంటూ ప్రభుత్వాన్ని సూటిగా ఆయన ప్రశ్నించారు. మీ పాలన అంతా బోగస్ మాటలు.. బోగస్ పాలన అంటూ రేవంత్ పరిపాలనను ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి మించిన రావణాసురుడు ఎవరైనా ఉన్నారా? అని ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రశ్నించారు. రామరాజ్యం వస్తుంది.. కేసీఆర్ రాజ్యం వస్తుందని ఈ సందర్భంగా హరీశ్ రావు విశ్వాసం వ్యక్తం చేశారు. పరిగిలో రైతులకు మద్దతు తెలిపేందుకు వెళ్తన్న హరీశ్ రావుతో ఆయన అనుచరులను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దాంతో హరీశ్ రావు పైవిధంగా స్పందించారు. పోలీసు నిర్బంధాలు, అణిచివేత చర్యల మధ్య వికారాబాద్ జిల్లా పరిగి రైతుల వద్దకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు బయల్దేరారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర రెడ్డి, దివాకర్ రావు, మాజీ చైర్మన్ ఎర్రోళ్ల దయాకర్‌రావుతో కలిసి ఆయన పరిగికి బయల్దేరారు. ఈ క్రమంలో మార్గమధ్యలో అప్పా జంక్షన్ వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు.పరిగికి చేరుకోకుండా హరీశ్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. హరీశ్‌రావు కాన్వాయ్ ముందుకు వెళ్లకుండా లారీలను రోడ్డుకు అడ్డంగా పెట్టారు. రైతులకు భరోసాగా వెళ్తున్న హరీశ్‌రావును అరెస్టు చేసేందుకు యత్నించారు. అయితే పోలీసుల తీరును బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ క్రమంలో పోలీసులు, బీఆర్ఎస్ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది. బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించిన ఆందోళన చేపట్టారు. దీంతో అప్పా జంక్షన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది.

అప్పా జంక్షన్ వద్ద అడ్డుకుని శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆయనతో పాటు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావును స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి పాలన రాక్షస పాలనగా మారిందని విమర్శించారు. పరిగిలో అన్యాయానికి గురైన రైతులకు భరోసా ఇవ్వడానికి వెళ్తున్న మమ్మల్ని అడ్డుకొని, అన్యాయంగా అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడికక్కడ దళిత, గిరిజన, బలహీనుల భూములు లాక్కుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో పోలీసుల రాజ్యం నడుస్తుందని అన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను పలకరించడానికి కూడా వెళ్లనివ్వడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## గడువుకు ముందే దాడులు

అలాగే కరాజ్ నగరంలో విద్యుత్ ప్లాంట్‌పై దాడి చేయగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. చమురు కేంద్రమైన ఖర్గ్ ద్వీపాన్ని లక్ష్యంగా చేసుకుని పలు దాడులు జరిగాయని ఇరాన్‌కు చెందిన మెహర్ న్యూస్ పేర్కొంది. ఇక ఇరాన్‌లో రైల్వే సర్వీసులు కూడా నిలిచిపోయాయి. ఇరానీయులు రైళ్ల ప్రయాణాలకు దూరంగా ఉండాలని ఇజ్రాయెల్ హెచ్చరించింది. అంటే రైళ్లను ఇజ్రాయెల్ టా÷-గ్గ్గ÷ట్ చేసుకుందన్న హెచ్చరికల నేపథ్యంలో ఇరాన్ ముందుగా స్టేషన్లు, రైలు సర్వీసులను నిలిపివేసింది. ఫిబ్రవరి 28 నుంచి పశ్చిమాసియా యుద్ధం జరుగుతోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హతమయ్యారు. అంతేకాకుండా పలువురు కీలక నేతలు కూడా చనిపోయారు. అప్పటి నుంచి ఇరాన్ కూడా ప్రతీకార దాడులతో చెలరేగిపోయింది. గల్ఫ్ దేశాలు లక్ష్యంగా క్షిపణులు ప్రయోగించింది. అంతేకాకుండా హార్మూజ్ జలసంధిని మూసేసింది. దీంతో ప్రపంచ దేశాల్లో చమురు, గ్యాస్ సంక్షోభం తలెత్తింది. అయితే హార్మూజ్ జలసంధిని తెరవాలని ట్రంప్ డెడ్‌లైన్ విధించారు. ఒప్పందం చేసుకోకపోతే 48 గంటల్లో ఇరాన్‌ను సర్వ నాశనం చేస్తామని ట్రంప్ బెదిరించారు. అయితే ఒప్పందం చేసుకునేందుకు ఇరాన్ ససేమిరా అంది. ఎట్టి పరిస్థితుల్లో ఒప్పందం చేసుకోబోమని తేల్చి చెప్పింది. తాజాగా ఒప్పందం రద్దు కావడంతో డెడ్‌లైన్‌కు ముందుగానే అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా భీకర దాడులు చేస్తున్నాయి. దీంతో పరిస్థితులు తీవ్ర ఉద్రిక్తంగా మారాయి. ఇరాన్ ఆర్థిక కిరీటమైన ఖర్గ్ ఐలాండ్ పై మరోసారి దాడులు జరిగాయని స్థానిక మీడియా వెల్లడించింది. హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు విధించిన గడువుకు కొన్ని గంటలే మిగిలి ఉన్నవేళ ఖర్గ్‌తో పాటు ఆ దేశంలోని రహదారులు, రైల్వే వంతెనలపై భారీ దాడులు చోటుచేసుకున్నాయి. ద్వీపంలోని మిలిటరీ టా÷-గ్గ్గ÷ట్లపైనా అమెరికా-ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించాయి. మార్చినెలలో కూడా అమెరికా ఓసారి ఈ ప్రాంతంలో దాడులు చేసింది. తాజా దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్-అమెరికాకు ఇరాన్ హెచ్చరికలు చేసింది. ఇన్నాళ్లు యుద్ధం ముగింపు గురించి ఓపికతో ఎదురు చూశామని..ఇక తమ సహనం నశించిందని ఐఆర్‌జీసీ పేర్కొంది. అమెరికా, ఇజ్రాయెల్ సహా వాటి మిత్ర దేశాలపై దాడులు చేస్తామని వెల్లడించింది. ఆయా దేశాలలోని మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటామని..చమురు, గ్యాస్ సరఫరాలకు ఏళ్ల తరబడి అంతరాయం కలిగిస్తామని హెచ్చరించింది.

# కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి

కర్నూల్‌లో కొత్తగా ఏర్పాటైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పేదలకు చేసింది ఏమి లేదన్నారు. అలాంటి పార్టీ రాష్ట్రంలో ఎలా అధికారంలోకి వస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ గుండెకాయ గ్రామాల్లో ఉందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గ్రామాల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండంటూ కేడర్‌కు ఈ సందర్భంగా ఆయన సూచించారు. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా పని చేసే కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కేడర్‌కు స్పష్టం చేశారు. పార్టీలో అందరికీ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి.. లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్రాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ.. తన పాదయాత్రలో అన్ని విషయాలను తెలుసుకున్నారని వివరించారు. అందుకే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి రేషన్ కార్డు మంజూరు చేశామని టీ పీసీసీ చీఫ్ చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళు, సన్న బియ్యం, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. పార్టీ అగ్రనేత సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఎన్ని నిధులు ఇచ్చారు? ఎన్ని నియామకాలు చేశారు? అంటూ ఆ పార్టీ నేతలకు టీ పీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నలు సంధించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేసి పోయిందని.. ఆ అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చుస్తుందని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీలను సైతం కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు రాజేశ్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సావర్కర్, కార్యదర్శి వంశీ చంద్ రెడ్డితోపాటు పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసింది

టు ఫేస్' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, కర్రెగుట్టల వంటి మారుమూల ప్రాంతాల్లో మారుతున్న పరిస్థితులను వివరించారు. ఒకప్పుడు దట్టమైన అడవుల్లో సమాంతర ప్రభుత్వాన్ని నడిపిన మావోయిస్టుల ఉనికి ఇప్పుడు తెలంగాణలో లేదని డీజీపీ స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్ విజయవంతం కావడంతో పాటు, కీలక నాయకత్వం , సైన్యాధ్యక్షులు సైతం బయటకు రావడంతో ఆ వ్యవస్థ పూర్తిగా కొలాప్స్ అయిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు ఈ ప్రాంతాలు నక్సల్ రహిత జోన్లుగా మారాయని, ప్రజలు స్వేచ్ఛగా తిరుగుతున్నారని తెలిపారు. గతంలో కనీస సౌకర్యాలు లేకపోవడమే నక్సలిజం పెరగడానికి ప్రధాన కారణమని గుర్తించిన ప్రభుత్వం, ఇప్పుడు ఆ లోటును భర్తీ చేస్తోంది. బాహ్య ప్రపంచంతో సంబంధం లేని కర్రెగుట్టల వంటి ప్రాంతాలకు ఇప్పుడు బిటి రోడ్ల నిర్మాణం జరుగుతోంది. దీనివల్ల ఆదివాసీలకు రవాణా సౌకర్యం మెరుగుపడింది. అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి వెళ్లడానికి గ్రామస్తుల కోసం ప్రభుత్వం ఒక ఆటో , టూ వీలర్‌ను కమ్యూనిటీ వాహనాలుగా అందజేసింది. గతంలో 12-13 కిలోమీటర్లు కాలినడకన వెళ్లాల్సిన దుస్థితి ఇప్పుడు తొలగిపోయింది. ఇప్పటికీ విద్యుత్ సౌకర్యం లేని మారుమూల ఇళ్లకు సోలార్ కందిళ్లను పంపిణీ చేయడం ద్వారా ప్రభుత్వం చీకట్లను తొలగిస్తోంది. కనీసం ఆధార్ కార్డులు, ఓటు హక్కు వంటి కనీస గుర్తింపు కూడా లేని ఆదివాసీలకు ఇప్పుడు అన్ని ప్రభుత్వ ఫలాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ బాస్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే అవకాశం ఉందని, అటవీ వనరులను కాపాడుకుంటూనే అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని డీజీపీ భరోసా ఇచ్చారు. తుపాకీ గొట్టం ద్వారా కాకుండా, అభివృద్ధి ద్వారానే మార్పు సాధ్యమని తెలంగాణ ప్రభుత్వం నిరూపిస్తోంది. కర్రెగుట్టల వంటి ప్రాంతాల్లో వేసిన రోడ్లు కేవలం రవాణా కోసమే కాదు, ఆ ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం వేసిన బాటలు అని చెప్పవచ్చున్నారు.

# బెంగాల్‌పై కన్నేస్తే..పాక్ ముక్కలే

ఇలాంటి రెచ్చగొట్టే ప్రకటనలను ఆయన చేయకుండా ఉండాల్సిందని, బెంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలుగా విడిపోతుందో భగవంతుడికే తెలియాలని అన్నారు. ఈ వ్యాఖ్యల పైనే తాజాగా రాజ్‌నాథ్ ఘాటుగా స్పందించారు. ఓ వార్తా సంస్థతో ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యల వల్లనే 55 ఏళ్ల క్రితం పాక్ రెండుగా విడిపోయిన విషయాన్ని గుర్తుచేశారు. 1971లో జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ నుంచి విడిపోయి బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా ఏర్పడింది. నాడు బంగ్లా విముక్తి పోరాటానికి భారత సైన్యం అండగా నిలిచింది. ఉద్రిక్తతలను పెంచే ప్రకటనలు చేయవద్దని ఇస్లామాబాద్‌ను ఆయన హెచ్చరించారు. వారు బెంగాల్‌పై కన్నేస్తే.. ఈసారి పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలి అని వ్యాఖ్యానించారు. భారత్ భవిష్యత్తులో ఎలాంటి దుస్సాహసాలకు పాల్పడినా కోల్‌కతాపై దాడి చేస్తామని ఖవాజా ఆసిఫ్ గత శనివారంనాడు నోరుపారేసుకున్నారు. దీనిపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్ర మమతా బెనర్జీ, ఎంపీ అభిషేక్ బెనర్జీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలకు దిగింది. కోల్‌కతాపై దాడి చేస్తామని బహిరంగంగా బెదిరించినా ఖవాజా ఆసిఫ్ ప్రకటలను ఖండించే ధైర్యం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షాకు లేకుండా పోయిందని అభిషేక్ బెనర్జీ విమర్శించారు. ఒక ఔన్సు ధైర్యం ఉన్నా కేంద్ర బలగాలకు, బీఎస్ఎఫ్, ఇండియన్ ఆర్మీకు పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి పట్టుకునేందుకు స్వేచ్ఛనివ్వాలని అన్నారు. మోదీ, అమిత్, రాజ్‌నాథ్ సింగ్‌కు ఆ సాహసం ఉందా? అని ప్రశ్నించారు. మమతా బెనర్జీ సైతం కోల్‌కతాపై దాడి చేస్తామన్న పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. భారత్ స్పందన తీవ్రంగా ఉంటుందని ఆయన ఎందుకు హెచ్చరించలేకపోతున్నారు? అని నిలదీశారు. ప్రధాని రాజీనామాకు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ తాజాగా స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## రైతుల భూములు లాక్కునే యత్నం దుర్మార్గం

ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. పరిగి నియోజకవర్గంలోని కాళ్లాపూర్, రాపోలు గ్రామాల్లో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల నుంచి 1200 ఎకరాల భూమిని బలవంతంగా లాక్కోవడాన్ని కేటీఆర్ తీవ్రంగా తప్పుపట్టారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను గాలికొదిలేసి పేదల భూములపై పడిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్ హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేశ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మెతుకు ఆనంద్, ఇతర నేతల అరెస్టులపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భూమిని కాపాడుకోవాలని పోరాడుతున్న రైతులకు బాసటగా నిలిచేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను అక్రమంగా గృహనిర్బంధం చేయడం, అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పిరికిపంద చర్య అని ఆయన అభివర్ణించారు. రైతు భరోసా, రుణమాఫీ, ఆరు గ్యారెంటీలు 420 హామీలను అమలు చేయకుండా రైతులను అరిగోస పెడుతున్న ప్రభుత్వం, ఇప్పుడు పరిశ్రమల పేరుతో భూ సేకరణకు దిగడం దుర్మార్గమని పేర్కొన్నారు. గత రెండున్నరేళ్లలో ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాని ఈ సర్కార్, భూములను దోచుకోవడంలో మాత్రం విపరీతమైన ఆసక్తి చూపిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు దొంగల్లా ఊళ్లు పంచుకుంటున్నట్లు భూములను కబ్జా చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్త కాదని, ఉద్యమ కాలం నుంచే ఇవన్నీ ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబడ్డామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం తాటాకు చప్పుళ్లకు, బెదిరింపులకు ఎవరూ భయపడేది లేదని, ప్రజల పక్షాన పోరాటం ఆగదని హెచ్చరించారు. ప్రభుత్వం ఎంత అణచివేతకు పాల్పడినా, బాధితులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. అక్రమంగా నిర్బంధించిన నాయకులను వెంటనే విడుదల చేయాలని, భూ సేకరణను తక్షణమే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఐటీ కారిడార్ లో హైడ్రా భారీ ఆపరేషన్

### - 12 వందల కోట్ల విలువైన 8 ఎకరాలు స్వాధీనం

హైదరాబాద్,ఏప్రిల్7 : ఐటీ కారిడార్ లో హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది . మంగళవారం ఖానామెట్ లో రూ. 12 వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చెర నుంచి కాపాడింది. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి..ఐటీ కారిడార్ కు చేరువలోని ఖానామెట్ లో 8 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు తొలగించింది హైడ్రా. స్థానికుల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు ఆక్రమణల కూల్చివేత చేపట్టారు. హైడ్రా కాపాడిన ప్రభుత్వ భూమి విలువ సుమారు రూ. 12 వందల కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు అధికారులు. ఖానామెట్ లోని సర్వే నంబర్ 55లో ఉన్న ప్రభుత్వ భూమిలో భారీ ఆపరేషన్ చేపట్టారు హైడ్రా అధికారులు. ఈ స్థలంలో తాత్కాలిక షెడ్లు, నిర్మాణాలు తొలగించారు హైడ్రా అధికారులు. హైడ్రా వార్నింగ్ తో ఆర్‌సీసీ ప్లాంట్‌ను స్వయంగా తొలగించింది ప్రభుత్వ భూమిని ఆక్రమించిన నిర్మాణ సంస్థ. ప్రభుత్వ భూమిలో కార్మికుల కోసం ఏర్పాటు చేసిన షెడ్లను తొలగించిన హైడ్రా.. మొత్తం భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. ప్రభుత్వ భూమిగా బోర్డులు ఏర్పాటు చేసి..అసైన్డ్ ల్యాండ్‌గా గుర్తించి, ప్రొహిబిటెడ్ లిస్ట్‌లో నమోదు చేసినట్లు తెలిపారు అధికారులు. రియల్ ఎస్టేట్ సంస్థల తప్పుడు ÷-లకెయిమ్‌లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు అధికారులు.

# సంపాదకీయం

## రాజకీయం కోసం అభివృద్ధికి మోకాలడ్డరాదు !

రాజకీయాలు వేరు..అభివృద్ధి వేరు. ఈ రెంటిని కలగలిపి చూస్తే..అభివృద్ధి వెనక్కి పోతుంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన విషయంలో ఇదే జరుగుతోంది. ఎపిలో అమరావతి విషయంలనూ ఇదే కనిపిస్తోంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు. ఇప్పుడు చూపిన నమూనా ప్రకారం ముందుకు వెళితే మంచిదే. అదేవిధంగా నిర్వాసితులకు ఉత్తమ ప్యాకేజీ, వారు ఆనందపడిపోయేలా ఉండాలి. ఇల్లుకు ఇల్లు, జాగాకు జగా అందాలి. మూసీని ప్రక్షాళన చేయడంలో ఎవ్వరికీ అభ్యంతరం ఉండదు. అలాగే మురుగనీటిని ఎలా, ఎక్కడికి తరలిస్తారన్నది కూడా పెద్ద సమస్య. హైదరాబాద్ మురుగునీటిని ఇంతకాలం మూసీలో పారబోస్తున్నారు. దానికి ప్రత్యామ్నాయం చూపాలి. ఇకపోతేమూసీ ప్రక్షాళనను వ్యతిరేకిస్తున్న బిఆర్ఎస్, బిజెపిలు ప్రత్యామ్నాయాలు చూపడం లేదు. ఇలా చేద్దామని సలహాలు ఇవ్వడం లేదు. ఎందుకంటే ఇది రాజకీయం. రాజకీయాన్ని అభివృద్ధితో ముడిపెట్టడం వల్లనే మూసీ ప్రక్షాళనను ఈ రెండు పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ తెలంగాణ అడుక్తికునేలా చేసింది. ఇలాంటి రాజకీయాల వల్లనే తెలంగాణ మరింత వెనకబాటుకు గురవుతుంది.

ఇకపోతే అమరావతి విషయంలో జగన్, ఆయన అనుచరగణం చేస్తున్న విమర్శలు, రాజకీయాలు చూస్తుంటే..ఇలాంటి నాయకులు ఉన్నందుకు సిగ్గుపడాలి. అమరావతి రాజధాని నిర్మాణం అవసరం. కానీ అసలు రాజధానే అవసరం లేదంటున్న వారు రాజకీయాల్లో ఉండడానికి లేదు. 2019 ఎన్నికల్లో 151 సీట్ల భారీ మెజారిటీని జగన్ మోహన్ రెడ్డికి కట్టబెడితే చేసిందేమిటి. ఆనాడు మావిగన్ ఆలోచన ఎందుకు రాలేదు. ఆనాడు మడు రాజధానులంటూ ఎందుకు ఊరేగారు. రాజధాని అవసరం లేదన్న వారు ఐదేళ్లు కాలయాపన చేశారు. అప్పటి నుంచి జగన్ రాజకీయ నిజస్వరూపం వెల్లడవుతూ వచ్చింది. ప్రజలకు ఆయన ఏమిటో బోధ పడింది. కక్షలు, కార్పణ్యాలు, అసూయా ద్వేషాలతో ఐదేళ్లపాటు సాగించిన పాలనతో ప్రజలకు చైతన్యం వచ్చి ఉండాలి. ఎందుకంటే ఇలాంటి నేతను మోసినందుకు సిగ్గుపడాలి. రాజకీయాల్లో వైఫల్యాలను గుణపాఠాలుగా మలచుకొని ముందుకు సాగాలి. కానీ ఇక్కడ బిఆర్ఎస్, అక్కడ జగన్ పార్టీకి ఇవేవీ కానరావడం లేదు. ఇప్పటికీ ఈ రెండు పార్టీల నేతలకు జ్ఞానోదయం కావడం లేదు. వారికి కావలసిం దల్లా అధికార పీటం తప్ప, అభివృద్ధి కాదు. భజనపరులు చుట్టూ ఉంటే అధికారంలో ఉన్నప్పుడు ప్రజా వ్యతిరేకత కనిపించదు. ప్రజలకు డబ్బు పంచితే గంపగుత్తగా ఓట్లు పడతాయని లెక్కలు వేసుకున్న నేటి విపక్ష నేతలు ఆనాడు మళ్లీ తమదే అధికారం అని ఢంకా బజాయించారు. అందుకే అధికారంలో ఉన్నప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేయాలి. ఇప్పుడు రేవంత్ రెడ్డి అయినా అదే చేయాలి. ఎందుకంటే భూకబ్జాలపై వస్తున్న ఆరోపణలపై మేల్కోవాలి. వెంటనే ఖండించాలి. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన తనయుడిపై విపరీతమైనా ఆరోపణలు ఉన్నాయి. వీటిని ఖండించకపోవడంతో అనుమానాలు మరింతగా బలపడుతున్నాయి. రేవంత్ ఇలాంటి విషయాలపై ఖచ్చితంగా లేకుంటే వచ్చే ఎన్నికల్లో ఆయన కూడా మూసీలో కొట్టుకు పోవడం ఖాయం. నిర్మాణాత్మక పనులు ఇంకా రేవంత్ మొదలు పెట్ట లేదు. ఎంతసేపు రేషన్ కార్డులు, సన్నబియ్యం, చీరలు, ఫ్రీ బస్సు వంటివే కనిపిస్తున్నాయి. ఇవేవీ అభివృద్ధి కాదని గుర్తించాలి. ఇకపోతే ఆనాడు వైనాట్ 175 అన్న జగన్ ఇప్పుడు మళ్లీ మనదే అధికారం అంటున్నారు. తెలంగాణలో కెటిఆర్ కూడా అదే మాట్లాడుతున్నారు. ఎపిలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తికావస్తోంది. ఇంకేముందీ ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, ఇక ఉన్నది రెండేళ్ల కాలమని, చివరి సంవత్సరం అంతా ఎన్నికలకే పోతుందని, తన పాదయాత్ర కూడా ఉంటుందని జగన్ నమ్మబలుతుకున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలను ప్రజలు మరచిపోరని ఏ పార్టీ అయినా గుర్తించాలి. అధజకారంలో ఉన్నప్పుడు జగన్‌కు మావిగన్ ఆలోచన రాలేదు. అంటే అమరావతి మీద ద్వేషంతో చేస్తున్నదే అని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. మహా నగరాలతో 'మావిగన్' పోటీ పడుతుందని ప్రచారం కూడా మొదలెట్టారు. రాజ్యాంగంలో రాష్ట్రాలకు రాజధాని అనే పదం లేదని జగన్ చెప్పడం చూస్తుంటే, ఇలాంటి వ్యక్తిని ఎందుకు ఆదరించాలో ప్రజలు కూడా ఆలోచించాలి. హైదరాబాద్ మహా నగరం నుంచి వస్తున్న ఆదాయంతోనే తెలంగాణ నడుస్తోంది. ఇప్పుడు రేవంత్ ఫ్యూచర్ సిటీ అంటున్నారు. ఇది సాధ్యామా అన్నది కూడా ఆలోచించాలి.

నగరాలు వాటంతటే అవే రావాలి తప్ప, చేస్తే రావు. అరావతి వేరు...ఫ్యూచర్ సిటీ వేరు అని గుర్తించాలి. ఆంధ్రప్రదేశ్‌కు ప్రస్తుతం విశాఖపట్నం నుంచి అధికంగా ఆదాయం వస్తోంది. అమరావతి మహా నగరంగా అభివృద్ధి చెందితే రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. రైతులు ఇచ్చిన భూములను అభివృద్ధి చేసి, అందులో కొంత భాగాన్ని విక్రయించి ఆ డబ్బుతో మౌలిక వసతులు కల్పించబోతున్నారు. హైదరాబాద్ ఇప్పటి రూపం సంతరించుకోవడానికి మూడు దశాబ్దాలకు పైగా పట్టింది. అభివృద్ధి అనేది నిరంతర పక్రియ. సంకుచితంగా ఆలోచించేవారు అభివృద్ధి గురించి ఆలోచించలేరు. అందుకే రాజకీయాలు వేరు. అభివృద్ధి వేరు. రాజకీయ పార్టీల నేతలకు దూరదృష్టి ఉండాలి. అభివృద్ధిపై అవగాహన ఉండాలి. వందేళ్ల ముందు గురించి ఆలోచించాలి. అంతేగాని రాజకీయాలతో వెనకేసుకుని బతుకుదామనుకునే వారు పాలకులు కాబోరు.

# ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి అందరం కృషి చేయాలి

### ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా


జనగామ, ఏప్రిల్07(విజన్ ఆంధ్ర):ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి అందరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యమే సమాజాభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. ప్రజలందరికీ నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వివిధ విభాగాల వైద్యాధికారులందరూ సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అన్ని పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడటాన్ని తగ్గించాలని సూచించారు. అందుకు కావలసిన సదుపాయాలను మెరుగుపరచడంలో అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వ ఆసుపత్రుల పాత్ర కీలకమని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకునేలా చూడాలన్నారు. వైద్య రంగంలో



పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. వివిధ ఆరోగ్య కేంద్రాల్లో, ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. వారి కృషి వల్ల ప్రజలకు మెరుగైన వైద్యం అందుతోందన్నారు. అనంతరం ఈ నేపథ్యంలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన వివిధ విభాగాల వైద్యాధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలతో పాటు జ్ఞాపికలను అందించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, డీసీహెచ్ఎస్ శర్మ, సూపరింటెండెంట్ లు, ప్రోగ్రామింగ్ అధికారులు, సీహెచ్సీ, పీహెచ్సీల వైద్యాధికారులు, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఇతర సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నర్సింగ్ విద్యార్థినుల ర్యాలీ

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07 (విజన్ ఆంధ్ర) కాజీపేట: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఫాదర్ కొలంబో కాలేజ్ ఆఫ్ నర్సింగ్ బి.ఎస్సి మొదటి సంవత్సరం విద్యార్థులు, యాజమాన్యం మరియు అధ్యాపకుల ఆధ్వర్యంలో స్థానిక ప్రజలను మరియు వైద్య సిబ్బందిని ఉద్దేశించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డైరెక్టర్ ఫా. సంపత్ కుమార్ మరియు, ప్రిన్సిపాల్ టి.మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ టి. మాధవి మాట్లాడుతూ.... కాలానుగు ణంగా మారుతున్న ఆహారపు అలవాట్ల వల్ల వివిధ రకాల అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని వివరించారు. ముఖ్యంగా అసమతుల్యమైన ఆహారం, జంక్ ఫుడ్ వినియోగం మరియు మారుతున్న జీవనశైలి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. అలాగే సరైన ఆహారపు అలవాట్లు పాటించడం, సమతుల్య



ఆహారం తీసుకోవడం, రోజువారీ శారీరక మరియు మానసిక వ్యాయామం చేయడం ద్వారా మనిషి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎ.శాలిని,టి.అంఖిత,రాజేందర్,తదితరులు పాల్గొన్నారు

# అమృత్ 2.0 పనులను వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



వనపర్తి, (విజన్ ఆంధ్ర) : వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 2.0 పథకంలో భాగంగా చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో పబ్లిక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన పనులను సందర్శించి తనిఖీ చేశారు. మొదట పట్టణంలోని మర్రికుంట పాల కేంద్రం వెనుక నిర్మిస్తున్న నీటి ట్యాంకును పరిశీలించారు. ప్రస్తుతం వనపర్తి పట్టణంలో ఎన్ని నీటి ట్యాంకులు ఉన్నాయని వాటి సామర్థ్యం ఎంత అని కలెక్టర్ ఆరా తీశారు. పబ్లిక్ హెల్త్ డి ఈ స్పందిస్తూ ప్రస్తుతం వనపర్తి పట్టణంలో 6.5 ఎం ఎల్ డి సామర్థ్యంతో 30 వాటర్ ట్యాంకులు ఉన్నాయని చెప్పారు. ఇంకా పట్టణానికి అదనంగా 5.5 ఎం ఎల్ డి సామర్థ్యం కలిగిన నీటి ట్యాంకులు అవసరం ఉన్నాయని తెలిపారు. అయితే ప్రస్తుతం అమృత్ పథకంలో భాగంగా 8 ట్యాంకులు మంజూరైనట్లు, వాటిలో 5 ట్యాంకుల పనులు ఇప్పటికే ప్రారంభం అయ్యాయని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ట్యాంక్ నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. దీంతోపాటుగా మున్సిపాలిటీ పరిధిలో అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన పనులన్నింటినీ వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పెద్దగూడెం డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీ సందర్శన వనపర్తి మండలం పెద్దగూడెం శివారులోని పెద్దగూడెం శివారులోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీని కలెక్టర్ సందర్శించారు. కాలనీలో పబ్లిక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన సిసి రోడ్డు పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం కాలనీలో ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులకు సూచించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో లబ్ధిదారులే ఉంటున్నారా లేదా తనిఖీ చేయమని తహసిల్దార్ కు సూచించారు. కాలనీవాసులు తాగునీరు సహా పలు సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పబ్లిక్ హెల్త్ డి ఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

# అంకుర్‌లో వైభవంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

### లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నూతన వస్త్రాలు అందించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి, (విజన్ ఆంధ్ర) :ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి కల సహకారం కోసం ఎదురుచూస్తున్న ఆ కుటుంబాలకు నేడు ఇందిరమ్మ ఇళ్లు కట్టించి వారి కొంత ఇంటి కలను సహకారం చేసింది నేటి కాంగ్రెస్ సర్కార్ మంగళవారం వనపర్తి మండలం గుంటూరు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుని గృహప్రవేశాలు చేసిన లబ్ధిదారుల ఇళ్లకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వెళ్లారు. ఈ సందర్భంగా అంకుర్ గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి భీష్ముడు, కొండకింది శారద శేఖర్ రెడ్డి, కావేరి వెంకటేశ్వర్ రెడ్డి,నిర్మల శేఖర్ రెడ్డి, మాధవి ముత్యాలు కుటుంబాలకు సంబంధించిన దంపతులకు నూతన వస్త్రాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత ప్రభుత్వాల హాయంలో సొంత ఇల్లు కట్టుకోలేక పాత ఇళ్లల్లో ఇబ్బందులు పడ్డామని



నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సొంత ఇంటి కల సహకారం అయ్యిందని, తమ కల సహకారం చేసిన ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, తమ ఇంటి పెద్ద కొడుకు లాగా తన సొంత అన్నలాగా సమావేశాలకు హాజరై మాకు నూతన వస్త్రాలను అందించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సర్పంచులు, గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అల్లిపురం గ్రామ అభివృద్ధికి రూ.48 లక్షల రూపాయలు నిధులతో రోడ్లు, డ్రైనేజీలు స్మశాన వాటిక పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07 (విజన్ ఆంధ్ర)గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ పరిధిలోని అల్లిపురం గ్రామంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో భాగంగా స్మశాన వాటికకు మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ. 18 లక్షల నిధులతో చేపట్టనున్న పనులకు మరియు గ్రామంలోని పలు కాలనీల్లో సుమారు రూ. 30 లక్షల నిధులతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, స్మశాన వాటికలు వంటి మౌలిక సదుపాయాలు ప్రజల రోజువారీ జీవన విధానానికి ఎంతో కీలకమని, అందుకే ఈ పనులను ప్రాధాన్యతగా చేపడుతున్నామని చెప్పారు. అల్లిపురం గ్రామంలో స్మశాన వాటిక వద్ద సరైన సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఆ సమస్యను పరిష్కరించేందుకు రూ. 18 లక్షలతో మౌలిక సదుపాయాల కల్పన చేపడుతున్నామని తెలిపారు. ఈ పనులు పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతాయని చెప్పారు. అదే విధంగా గ్రామంలో పలు ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతినడం, డ్రైనేజీల కొరత కారణంగా వర్షాకాలంలో నీటి నిల్వలు ఏర్పడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని రూ. 30 లక్షల నిధులతో రోడ్లు మరియు డ్రైనేజీల నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం అవసరమైన ప్రతి పనిని దశలవారీగా



చేపట్టి పూర్తి చేస్తామని ఎమ్మెల్యే నాగరాజు గారు స్పష్టం చేశారు. ప్రజలు సూచించే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. అభివృద్ధి పనులు నాణ్యతతో, పారదర్శకంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేస్తేనే సమగ్ర పురోగతి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడం తన బాధ్యతగా భావిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# పరిపాలన సేవలను సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 07 ( విజన్ ఆంధ్ర ) : జిల్లాలో పరిపాలన సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు జిల్లా పరిషత్ భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవనం నిర్మాణం ద్వారా అన్ని విభాగాలను ఒకే చోట సమీకరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని,నిర్మాణ పనుల పురోగతిని సమీక్షిస్తూ, పనులు నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. భవనంలో ఆధునిక సౌకర్యాలు, సమావేశ మందిరాలు, కార్యాలయ గదులు ఏర్పాటు చేస్తున్నట్లు,భవనం నిర్మాణంలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని,అవసరమైన మౌలిక సదుపాయాలు విద్యుత్, నీటి సరఫరా,



పార్కింగ్ వసతులు కల్పించాలని అన్నారు. ఈ భవనం పూర్తయిన తరువాత ప్రజలకు పరిపాలనా సేవలు వేగవంతంగా, సులభంగా అందుతాయని అన్నారు. మొదటి అంతస్తు పనులు పూర్తి అయిన వాటికీ పేంటింగ్ పనులు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ గారి తో పాటు జడ్ పి సి ఇ ఓ సుదీర్, ఉమేష్ కుమార్, డిప్యూటీ ఇ ఇ శ్రీనివాస్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

### వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి
### 178 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
### ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు అండ
### సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తోందని వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, కల్యాణ లక్ష్మి చెక్కులు, షాది ముబారక్ చెక్కులను ఎప్పటికప్పుడు అర్హులైన లబ్ధిదారులకు అందిస్తూ వారికి ఎంతో తోడ్పాటును అందిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో నిరుపేదల అభ్యున్నతి కోసం ఎంతగానో పాటుపడుతుందన్నారు. ఒక్కో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారునికి 5 లక్షల రూపాయలు చెల్లించి వారి సొంతింటి కల నెరవేరుస్తుందని దాంతో ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు లేక నానా ఇబ్బందులు పడిన నిరుపేదలు నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సొంత గూడు ఏర్పాటు చేసుకున్నామని ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. అలాగే రేషన్ కార్డు లేని ప్రతి నిరుపేదకు రేషన్ కార్డు ఇచ్చి వారికి సన్న బియ్యం పంపిణీ చేస్తూ నిరుపేదల ఆకలి తీరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా వనపర్తి



నియోజకవర్గం పరిధిలోని 8 మండలాలు, రెండు మున్సిపాలిటీలకు సంబంధించి 178 మంది కళ్యాణ లక్ష్మి షాది ముబా రక్ లబ్ధిదారులకు ఆయన ఒక లక్ష 16 రూపాయల విలువగల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులు పొందిన లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, అధికారు లు ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. వనపర్తి పట్టిన కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### మల్కాజ్గిరి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి లక్ష్మీకాంత్ రెడ్డి

మల్కాజిగిరి, ఏప్రిల్ 7,(విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మల్కాజ్గిరి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి లక్ష్మీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మల్కాజిగిరి నియోజకవర్గంలోని వివిధ డివిజన్ లకు నూతన అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఆనంద్ బాగ్ లో క్యాంపు కార్యాలయంలో మల్కాజిగిరి– 183, బలరాం నగర్ –184, నేరేడ్ మెట్ –188, యాప్రాల్ –189 డివిజన్ ల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆ డివిజన్ లకు నూతనంగా అధ్యక్షులను ఎన్నుకున్నారు. మల్కాజిగిరి డివిజన్ ప్రెసిడెంట్ గా జీడి. సంపత్ కుమార్ గౌడ్, బలరాంనగర్ డివిజన్ ప్రెసిడెంట్ గా శ్రీకాంత్ ముదిరాజ్, నేరేడ్ మెట్ డివిజన్ ప్రెసిడెంట్ గా తారక రాఘవన్, యాప్రాల్ డివిజన్ ప్రెసిడెంట్ గా చిత్ర గోకుల్ గా ఎన్నుకున్నట్లు లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వి. రజని పెద్దగూడెం తండాలో ప్రపంచ ఆరోగ్యం దినోత్సవ అవగాహన సదస్సు




వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి ): ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో పెద్దగూడెం తండాలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో తండవాసులకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన, తాజా ఆహార పదార్థాలను తీసుకోవడం వలన మరియు పౌష్టిక ఆహారం తీసుకోవడం వలన అనారోగ్యానికి గురి కాకుండా ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. నివారణ చర్యలను పాటిస్తూ ఆరోగ్యంగా జీవించాలని కోరారు. అదేవిధంగా తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజెన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం, బాల్యవివాహాల నిర్మూలన చట్టం మరియు గ్రహించనిరోధక చట్టం గురించి తెలిపారు. జిల్లా వైద్య అధికారి సాయినాథ్ మాట్లాడుతూ ప్రతిరోజు వ్యాయామం చేయడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో కల్పిస్తున్న సదుపాయాల గురించి తెలియజేశారు. కడుకుంట్ల వైద్యాధికారి రాకేష్ మాట్లాడుతూ మద్యపానం ధూమపానం వలన రోగ నిరోధక శక్తి తగ్గి అనారోగ్యాల బారిన పడే అవకాశం అధికంగా ఉంటుంది కావున ధూమపానం, మద్యపానాల అలవాటు మానుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీదేవి, గ్రామపంచాయతీ కార్యదర్శి రేణుక, సర్పంచ్ వాల్య నాయక్ గ్రామ పెద్దలు టిక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర)జిల్లాలో పదవ తరగతి పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని విశ్వభారతి టెక్నో పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణ తీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షా కేంద్రంలోని తరగతి గదులను సందర్శించి,విద్యార్థులు పరీక్ష రాస్తున్న తీరును గమనించారు. పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు,సెల్ ఫోన్లు అనుమతించరాదని అన్నారు.పరీక్ష సమయంలో బిట్ పేపర్‌ను సమయానికి అందజేయాలన్నారు. సమాధాన పత్రాలను తీసుకునే సమయంలో పరిశీలించాలని సూచించారు.విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులు ఏదైనా అస్వస్థతకు గురైతే,వెంటనే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్,అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.పరీక్షలు ముగిసేంత వరకు అప్రమత్తతతో పకడ్బందీగా విధులు నిర్వహించాలని హొసూచించారు.ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా పూర్తి పారదర్శకంగా,పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత పరీక్ష కేంద్రం అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ సేవలను పారదర్శకంగా అందజేయాలి

## – ఉండవెల్లి మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



అలంపూర్ ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర)ప్రజలకు రెవెన్యూ సేవలను వేగవంతంగా, పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉండవెల్లి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా, నిర్దిష్ట గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రిజిస్ట్రేషన్, ఈ–కేవైసీ ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మీ సేవ కేంద్రాల ద్వారా అందించే సర్టిఫికెట్లను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి త్వరితగతిన జారీ చేయాలని తెలిపారు. ప్రజలు సమర్పించిన ప్రతి దరఖాస్తును బాధ్యతగా తీసుకొని, సమయానికి వాటిని పరిష్కరించాలన్నారు. సెన్సస్ కార్యకలాపాలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం వచ్చిన పదవ తరగతి విద్యార్థినితో కలెక్టర్ మాట్లాడి, ఆమె వివరాలను తెలుసుకుని, సర్టిఫికెట్‌లను త్వరితగతిన జారీ చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. అలాగే నూతనంగా నిర్మాణంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని కలెక్టర్ పరిశీలించి, నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఉండవెల్లిలోని నిర్మాణంలో ఉన్న పలు ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని, గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడి ఉద్యోగుల పనితీరును పరిశీలించారు. ఉపాధి హామీ పనులను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకునేలా కూలీల సంఖ్యను పెంచాలని, కూలీలకు ఎప్పటికప్పుడు వంద శాతం చెల్లింపులు జరిగేలా చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ ధరణిషా, ఎంపీడీవో తిరుపతయ్య, ఇతర అధికారులు రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

# పెబ్బేరు ప్రెస్ క్లబ్ నూతన భవన స్లాబ్ పనులు ప్రారంభం

## ఉమ్మడి జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తున్న పెబ్బేరు మీడియా మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా పనులు షురూ



వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి ): ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు పొందిన పెబ్బేరు ప్రెస్ క్లబ్‌కు ఎట్టకేలకు సొంత భవన భాగ్యం కలగనుంది. నూతన భవన నిర్మాణం పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై స్లాబ్ పనులను లాంఛనంగా ప్రారంభించారు. 25 ఏళ్ల నిరీక్షణకు మోక్షం. గతంలో ఆంధ్రప్రదేశ్ చీఫ్ విప్‌గా పనిచేసిన రావుల చంద్రశేఖర్ రెడ్డి హయాంలో పెబ్బేరు పాత్రికేయులకు భవనాన్ని కేటాయించగా, గత 25 ఏళ్లుగా అక్కడే కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. అయితే ప్రస్తుతం ఆ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన భవనం నిర్మించుకోవాల్సిన అవసరం ఏర్పడింది వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారం..పాత్రికేయుల ఇబ్బందులను గుర్తించిన స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి, గత పాలకవర్గం కేటాయించిన స్థలంలోనే నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ మేరకు స్లాబ్ పనులను ప్రారంభించినట్లు మున్సిపల్ చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ..“ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియాకు మెరుగైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే మేఘారెడ్డి నిధులు మంజూరు చేశారని పెబ్బేరు ప్రెస్ క్లబ్ కు అన్ని రకాల సహకారం అందిస్తామన్నారు.“ ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలవర్ధన్, కౌన్సిలర్లు హరి శంకర్ నాయుడు, తాటికొండ కృష్ణ, శివ సాయి, మన్యం, కాంగ్రెస్ నాయకులు షకీల్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్, కాంట్రాక్టర్ మోతే రాములు మరియు ప్రెస్ క్లబ్ సభ్యులు, పాత్రికేయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భయపడొద్దు మౌనం పాటించొద్దు : షీ కి చెప్పండి సేఫ్‌గా ఉండండి

## జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు



గద్వాల ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర): మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వలన గానీ, ఇతర రకాల వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే ఎలాంటి భయం లేకుండా పోలీసులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు. మహిళల రక్షణ కోసం జిల్లాలో షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని ఒక ప్రకటనలో వెల్లడించారు. విద్యార్థినులు, మహిళలు ఎక్కడైనా అన్యాయానికి గురైనప్పుడు మౌనంగా ఉండకూడదని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కళాశాలలు, పాఠశాలల్లో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, కార్యాలయాల్లో వేధింపులు, బాలికలపై లైంగిక దాడులు వంటి ఘటనలు చోటు చేసుకున్న వెంటనే షీటీమ్స్‌ను ఆశ్రయించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ద్వారా మహిళల భద్రతపై 19 అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. సోషల్ మీడియా వినియోగంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలని, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి మాధ్యమాల్లో ఫొటోలు, వీడియోలు పంచుకునేటప్పుడు వ్యక్తిగత భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా ఫిర్యాదు చేయలేని వారు 8712670312 ఫోన్ నంబర్‌కు లేదా డయల్ 100కు కాల్ చేసి సమాచారం అందించవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఒంటరిగా ప్రయాణించే మహిళలు టి–సేఫ్ యాప్‌ను వినియోగించుకోవాలని, అది భద్రతకు ఉపయోగపడుతుందని సూచించారు. మహిళలపై వేధింపులకు పాల్పడితే తప్పించుకోలేరు, కఠిన చర్యలు ఖాయం అని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# సందిగ్ధంలో ధర్మపురి సంజయ్ కాంగ్రెస్ లో ఉండడమా మరో పార్టీలో చేరడమా !

## మొదలైన కాంగ్రెస్ పార్టీ పెద్దల బుజ్జగింపుల పర్వం



నిజామాబాద్ ఏప్రిల్07( విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దివంగత ధర్మపురి శ్రీనివాస్ తనయుడు సంజయ్ ప్రస్తుతం సందిగ్ధత పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. సొంత పార్టీలో ఎదురవుతున్న చేదు అనుభవాల దృష్ట్యా కొన్ని రోజులుగా సంజయ్ చుట్టూ రాజకీయాలు తిరుగుతున్నాయి. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తనకు పార్టీలో కీలక పదవి వస్తుందని ఆశించి భంగపడ్డారు. దీంతో ధర్మపురి సంజయ్ అనుచర వర్గం దీక్షలు చేపట్టిన విషయం తెలిసిందే. అంతకుముందు సంజయ్ ప్రధాన అనుచరులు హైదరాబాద్ లోని గాంధీ భవన్ కి వెళ్లి వినతి పత్రం అందజేశారు. తమనేత మున్నూరు కాపు సంఘానికి ప్రాతినిధ్యం వహిస్తున్న డి శ్రీనివాస్ తనయుడు ధర్మపురి సంజయ్ కి కీలక పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత నగరపాలక సంస్థ ఎన్నికల్లో సంజయ్ కీలకపాత్ర పోషించి కాంగ్రెస్ పార్టీకి కార్పొరేషన్ ను దక్కించుకునేందుకు సంజయ్ కృషి ఫలించింది అన్న ప్రచారం జోరుగా సాగుతుంది. కార్పొరేషన్ ఎన్నికలకు ముందు ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ శిక్షణ శిబిరంలో పాల్గొన్న సంజయ్ ని పార్టీ హై కమాండ్ హుటాహుటిన నిజామాబాద్ కు రప్పించారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయనకు ఇక్కడ బాధ్యతలు అప్పగించారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి కార్పొరేషన్ ఎన్నికల్లో వ్యూహా త్మకంగా పావులు కలిపారు. అంతేకాకుండా కార్పొరేషన్ మేయర్ పదవిని దక్కించుకునేందుకు ఎంఐఎం తో పొత్తు కుదురుచడంలోనూ సంజయ్ వ్యూహం ఫలించినట్లు అయిందని ప్రచారం జరిగింది. ఇంత జరిగిన పార్టీలో కీలక పదవి లేదా నామినేటెడ్ పదవి దక్కుతుందన్న ధీమా సంజయ్ అనుచరుల్లో వ్యక్తం అయింది. అయితే కీలక పదవి రాకపోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్న ధర్మపురి సంజయ్ కాంగ్రెస్ పార్టీని వీడుతున్నారన్న ప్రచారం ఊపందుకుంది. ముఖ్య అనుచరులతో సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటారన్న అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. సంజయ్ లో నెలకొన్న అసంతృప్తిని మరింత జఠిలం చేసేందుకు అనుచరులందరూ నిజామాబాద్ నగరంలోని గాంధీచౌక్ లో ఒకరోజు దీక్ష చేపట్టారు. దీంతో ఆందోళనకు గురైన హై కమాండ్ సంజయ్ ని బుజ్జగించేందుకు రంగంలోకి దిగారు. నిజామాబాద్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ సంజయ్ అనుచరులు చేపట్టిన దీక్షా శిబిరానికి చేరుకొని వారిని ఆందోళన విరమింప చేశారు. త్వరలోనే పార్టీ హై కమాండ్ సంజయ్ కి కీలక పదవి ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని అనుచరులకు నచ్చ చెప్పారు. పార్టీ పెద్దల నిర్ణయంతో దీక్ష విరమించారు. ఇంతవరకు సజావుగానే ఉన్నప్పటికీ సంజయ్ కి కీలక పదవి వస్తుందా లేదా అన్నది ప్రస్తుతం మెజార్టీ సభ్యుల ను వెంటాడుతున్న సందేహాలు. నిజామాబాద్ జిల్లా కు చెందిన కాంగ్రెస్ పార్టీ కీలక నేత సంజయ్ కి పదవి రాకుండా అడ్డుకుంటున్నారన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ ఆర్టీసీ చైర్మన్ పదవి సంజయ్ కి వస్తుందన్న ప్రచారం అప్పట్లో జోరుగా వినిపించింది. ఆ పదవి రాకుండా అడ్డుకుంటుంది ఆయనేనన్న ప్రచారం పార్టీలో వినిపించింది. నిజామాబాద్ కు చెందిన నేత కనికరిస్తే తప్ప సంజయ్ కి కీలక పదవి వచ్చే అవకాశాలు లేవన్న అభిప్రాయాలను పార్టీ నేతలు వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా సంజయ్ పార్టీకి రాజీనామా చేస్తానన్న ప్రచారంతో ఈ నెలలో ఏర్పడనున్న కవిత కొత్త పార్టీ లో కి సంజయ్ ని చేర్పించుకునేందుకు తెర వెనుక జాగృతి నేతలు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. జాగృతి పార్టీతోపాటు మరి కొన్ని పార్టీలు సైతం సంజయ్ చేరికకు ప్రయత్నాలు సాగిస్తున్నాయి. ప్రస్తుతం సంజయ్ పరిస్థితి ముందు నువ్వు వెనుక గొయ్యి అన్న చందంగా మారింది. సంత పార్టీని వీడితే రాజకీయంగా నష్టమా లాభమా అనే దానిపై సమీకరణలను బేరీజు వేసుకుంటున్నారు. అయితే ఇప్పట్లో కాంగ్రెస్ పార్టీ వీడే ఆలోచన లేదని సంజయ్ ముఖ్య అనుచర వర్గం అభిప్రాయపడుతుంది. ఏది ఏమైనా ప్రస్తుతం సంజయ్ రాజకీయ భవిష్యత్తు ఆయన సొంత నిర్ణయం పైనే ఆధారపడి ఉంది.

# ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే అనుకున్న లక్ష్యాలు సాధిస్తాం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




గద్వాల ఏప్రిల్ 7( విజన్ ఆంధ్ర): ప్రతి మనిషి జీవితంలో ఆరోగ్యంగా ఉండడం ప్రధానమని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే ఎవరైనా సరే తాము అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం వరల్డ్ హెల్త్ డే సందర్భంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గద్వాల పాత డీఎంహెచ్వో కార్యాలయం వద్ద గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ హెల్త్ డే ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కళాశాలల విద్యార్థులతోపాటు ముఖ్య అతిథులు, వైద్య సిబ్బంది ర్యాలీలో పాల్గొనగా పాత బస్టాండ్ మీదుగా కృష్ణవేణి చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టుగెదర్ ఫర్ హెల్త్ స్టాండ్ విత్ సైన్స్ నినాదంతో ఈ ఏడాది వరల్డ్ హెల్త్ డే ను నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాలలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ధ్యేయంగా వైద్యాధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని పేర్కొన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి మనిషి తమ జీవితంలో వ్యాయామాన్ని, యోగ, ధ్యానంను ఒక భాగంగా చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ మనిషికి ఎంత సంపద ఉన్నా ఆరోగ్యం లేకపోతే వృథానే అని అభిప్రాయపడ్డారు. అందుకే మన పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదాన్ని చెప్పడం జరిగిందన్నారు. ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున ప్రజలను భాగస్వాములను చేసి అవగాహన కలిగించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, డిడబ్ల్యుఓ సునంద, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, పలువురు కౌన్సిలర్లు, లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు, వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలు, ఇతర వైద్య సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల మహాధర్నా



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07 (విజన్ ఆంధ్ర ) :విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం టీవీఏఈ జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ నక్కలగుట్టలోని ఎన్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయం వద్ద మహాధర్నా నిర్వహించారు. రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మహా ధర్నాకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేంద్రాల నుంచి అన్మేనేడ్, ఆర్టిజన్, పీస్ వర్క్, కార్మికులు భారీగా తరలివచ్చారు. ఈ మహాధర్నాకు జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుంకు సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 327 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇనుగాల శ్రీధర్, టీఆర్వీకేఎస్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు మాడ దేవేందర్ రెడ్డి, ఈశ్వర్ లాల్, బీఎంఎస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శశికుమార్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్టిసన్, అన్మన్డ్, పీస్ వర్క్ కార్మికులకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. తక్షణమే యాజమాన్యం జేఏసీ నాయకులను చర్చలకు ఆహ్వానించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈనెల 8 నుండి సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 327 యూనియన్ ఎన్పీడీసీఎల్ కంపెనీ ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి, టీఆర్వీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేంద్రపాల్, ఎన్పీడీసీఎల్ సెక్రటరీ బండారి ప్రభాకర్, కోటి, సదయ్య, ఓదెలు, బీఎంఎస్ నాయకుడు రమణారెడ్డి,బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు రంగు సత్యనారాయణ, చంద్రమౌళి, 1104 యూనియన్ నాయకులు హరిహరచారి, సురేష్, జేఏసీ ట్రాన్స్కో రాష్ట్ర కన్వీనర్ కదికొండ వెంకటేష్, హనుమకొండ జిల్లా చైర్మన్ రాంబాబు, అన్మన్డ్ కార్మిక నాయకులు బిక్షపతి, ఎన్.రాంబాబు, పూర్ణచారి, వరుణ్, ప్రవీణ్, ట్రాన్స్కో చైర్మన్ శ్రీనాథ్, ఉమ్మడి జిల్లా ట్రాన్స్కో చైర్మన్ ఐలయ్య, కన్వీనర్ కొర్ర రాజన్న, కోకన్వీనర్లు సృజన, రాజేష్, ఎన్పీడీసీఎల్ నాయకులు శ్రీధర్, సాగర్, సతీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నగర్ 51 తర్ప నూతన కార్యకవర్గం ఎన్నిక



నిజామాబాద్ ఏప్రిల్ 07:( విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ లో గల 51 తర్ప నూతన కార్యవర్గాన్ని సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన వారిలో అధ్యక్షులుగా మచ్చా రవీందర్, ప్రధానకార్యదర్శిగా గుండా ప్రవీణ్, కోశాధికారిగా శివప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు బింగి మోహన్, ఇరుకుల చంద్రశేఖర్ ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కే.మహేష్ బాధ్యతలు స్వీకారం

## నాగార్జున గౌడ్ సిసిఎస్‌కు బదిలీ

జడ్చర్ల, ఏప్రిల్ 7, (విజన్ ఆంధ్ర):మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల కేంద్రం లో మంగళవారం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా కే.మహేష్ బాధ్యతలు స్వీకరించడం జరిగినది. బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ డి.జానకి, ని మర్యాదపూర్వకముగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా తన సేవా వివరాలను జిల్లా ఎస్పీ కి తెలియజేయడం జరిగినది. ఇంతకుముందు జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన నాగార్జున గౌడ్ ని మహబూబ్‌నగర్ సిసిఎస్‌కు బదిలీపై పంపించడం జరిగినది. కే.మహేష్ 2012 బ్యాచ్‌కు చెందినవారు. సూర్యాపేట, నల్గొండ ప్రాంతాల్లో సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించి, 2023లో ఇన్స్పెక్టర్గా పదోన్నతి పొందారు. సూర్యాపేట ఎస్బిఐ కొల్లాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించి విశేష అనుభవాన్ని సంపాదించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, జడ్చర్ల రూరల్ పరిధిలో శాంతి భద్రతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించాలని సూచించారు.

# ఏప్రిల్ 08,09 లలో జర్నలిస్టులకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహణ

## వైఎస్ఆర్ కడప జిల్లా పాత్రికేయులు సద్వినియోగం చేసుకోండి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప, ఏప్రిల్ 07( విజన్ ఆంధ్ర:) రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో జిల్లాలోని పాత్రికేయులకు ఈ నెల 08,09 తేదీలలో కడప సర్వజన ఆసుపత్రి రిమ్స్ వారి సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్ట్ ల ఆరోగ్య భద్రతకు పెద్ద పేట వేస్తున్నదని, ఇందులో భాగంగా సర్వజన ఆసుపత్రి ( రిమ్స్) నందు జర్నలిస్ట్ లు, తమ కుటుంబ సభ్యులకు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మెడికల్ క్యాంప్ ఉ.9.00 గం.లకు ప్రారంభం అవుతుందని, వైద్య పరీక్షలకు హాజరగు వారు వాట్స్ అప్ నందు షేర్ చేసిన రిజిస్ట్రేషన్ ఫారం లింక్ నందు పాత్రికేయులు తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో అక్రెడిటేషన్ కలిగిన జర్నలిస్ట్ లు ఈ సౌకర్యంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రక్త పరీక్షలు, పిడ్ ప్రొఫైల్ పరీక్షల కోసం, ఖాళీ కడుపుతో రావాలని, అలాగే గతంలో చేయించుకున్న వైద్య పరీక్షల రిపోర్ట్ ఏవైనా ఉంటే వాటిని తీసుకురావాలని సూచించారు.

తేదీలు: ఏప్రిల్ 08,09 (రెండు రోజులు) సమయం: ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2వరకువెన్యూ: కడప రిమ్స్,క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్,న్యూక్లియర్ మెడిసిన్ విభాగంఉచిత మెగా హెల్త్ క్యాంప్ నందు నిర్వహించు పరీక్షలసంపూర్ణ రక్త పరీక్ష సంపూర్ణ మూత్ర పరీక్షకాలేయ పనితీరు పరీక్ష,లిపిడ్ ప్రొఫైల్,ప్రాథమిక మూత్రపిండ పరీక్ష,థైరాయిడ్ ప్రొఫైల్ I,,థైరాయిడ్ ప్రొఫైల్ II,ఐరన్ ప్రొఫైల్HbA1c, కాల్షియం, విటమిన్-ఇ,ఫెర్రిటిన్,ఫోలిక్ ఆమ్లం,విటమిన్ దీ12,మూత్రంలో ఆల్బుమిన్/ క్రియేటినిన్ నిష్పత్తి,హెమోగ్రామ్,25 హైడ్రాక్సీ విటమిన్ ఇ మొత్తం (ఇ2 & ఇ3),టెస్టోస్టెరాన్,ECG

# షాద్నగర్ ఎమ్మెల్యేతో నూతన గంటి పురుషోత్తం

## పలు అంశాలపై చర్చ



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర): తెలంగాణ పూసల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు నూతన గంటి పురుషోత్తం మంగళవారం షాద్నగర్ శాసనసభ్యులు శంకరన్నతో సమావేశమై పూసల కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయనకు వివరించారు.పూసల కులాన్ని ఎంబీసీ డిఎన్టిలో చేర్చడానికి ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పురుషోత్తం కోరారు. బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా ఉన్న షాద్నగర్ ఎమ్మెల్యే శంకరన్న తప్పకుండా పూసల కులానికి అన్ని విధాలుగా సహకారం అందజేస్తానని పురుషోత్తం తెలిపారు.

# మఠం పవన్ రాజకీయ కక్ష సాధింపు చర్యలు మానుకో

## ఆర్ ఆర్ రియల్ ఎస్టేట్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్





నిజామాబాద్ ఏప్రిల్ 07: (విజన్ ఆంధ్ర)ఎనిమిదవ డివిజన్ కార్పొరేటర్ మఠం పవన్ రాజకీయ కక్ష సాధింపుతో ఆర్ఆర్ రియల్ ఎస్టేట్ బిల్డర్స్ అసోసియేషన్ పై పుకార్లు పుట్టిస్తూ జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లకి ఫిర్యాదు చేయడం అత్యంత హేయమైన చర్య అని ఆర్ ఆర్ రియల్ ఎస్టేట్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ ఆవేదన వ్యక్తం చేశాడు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.... మున్సిపల్ ఎన్నికలలో గెలుపొందిన నిజామాబాద్ సౌత్ డివిజన్ల కార్పొరేటర్లకు సన్మానం చేయాలని సదుద్దేశంతో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ భవనము మరమ్మత్తులు జరుగుతుండడం వలన స్థానికంగా ఉన్న వాటర్ ప్లాంట్ లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఇట్టి వాటర్ ప్లాంట్ డాక్టర్ గ్రూప్ వారు 15 సంవత్సరములు అద్దెకు తీసుకున్నారని ఇంకా ఏడు సంవత్సరాల కాల పరిమితి మిగిలి ఉండగా తాము అనుమతితో ఇట్టి సన్మాన కార్యక్రమం నిర్వహించామని, సన్మాన కార్యక్రమంలో మఠం పవన్ ని కూడా సన్మానించామని కానీ తాను రాజకీయ బురద చల్లడం కోసం వాటర్ ప్లాంట్ ను కబ్జా చేసేందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్పొరేటర్ గా ఎన్నికై రెండు నెలల పదవీకాలం నడుస్తున్న పవన్ ధనార్జనే ధ్యేయంగా అనేక అక్రమాలు చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని, విజయ్ అనే మధ్యవర్తిని పంపి నూతనంగా భవనాలు నిర్మిస్తున్న పేద మధ్యతరగతి వారిని ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా అసోసియేషన్ లో ఉన్న ఒక సభ్యుడిని బెదిరింపులకు పాల్పడడంతో ఐదవ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని, పవన్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మటన్ పవన్ మా యొక్క అసోసియేషన్ సభ్యులందరికీ బహిరంగంగానే క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో మాకు న్యాయం జరిగే వరకూ పోరాడతామని వారు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరసింగరావు, కోశాధికారి రమణ గౌడ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అబ్కారి శాఖలో మామూళ్ల లొల్లి

## -ఉమ్మడి జిల్లా వైన్స్‌ల నుండి భారీ మొత్తంలో వసూల్

## - కిందిస్థాయి సిబ్బందికి పంచకపోవడంతో రాద్ధాంతం

నిజామాబాద్ ఏప్రిల్07(విజన్ ఆంధ్ర): నలుగురు నవ్విపోదురు గాక నాకేంటి అన్న చందంగా తయారైంది ఎక్సైజ్ శాఖ పనితీరు. మామూళ్ల రూపంలో వసూలు చేసిన డబ్బుల కోసం ఓ అధికారి కింది స్థాయి సిబ్బందికి మధ్య విభేదాలు ఆశాఖ పరువును బజారుకీడిస్తున్నాయి. నిజామాబాద్ అబ్కారీ శాఖలో వసూల్ రాజా ఉదశీతం ఆ శాఖలో కలకలం రేపింది. ఉమ్మడి జిల్లాకు సంబంధించిన ఎక్సైజ్ శాఖలో ఓ అధికారి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలలోని వైన్స్ ల నుండి మూడు కోట్ల రూపాయల వరకు వసూలు చేసినట్లు తెలుస్తుంది. ప్రతి ఆరు నెలలకు ఒకసారి మద్యం షాపుల నుండి వసూలు చేసిన మామూళ్ల నుండి కిందిస్థాయి సిబ్బందికి ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది. అయితే ఈసారి ఓ అధికారి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని 150 వైన్స్ ల నుండి 20వేల చొప్పున వసూలు చేసినట్లు ఆ శాఖలో ప్రచారం జరుగుతుంది. అలా వసూలు చేసిన దాంట్లో సింహభాగం అధికారి తన వద్ద ఉంచుకొని మిగిలిన దానిని కింది స్థాయి సిబ్బందికి పంచడం ఆనవాయితీగా వస్తుంది. కానీ సదరు అధికారి వసూలు చేసిన మామూళ్ల ను సిబ్బందికి పంచకుండా తప్పించుకుని తిరగడంతో కిందిస్థాయి సిబ్బంది అధికారిపై తీవ్ర స్థాయిలో అగ్రహంతో ఉన్నట్టు తెలుస్తుంది. సదరు అధికారి తనకు అనుకూలంగా ఉన్నవారికి వసూలు చేసిన మామూళ్ల సొమ్ము నుండి కొంతవరకు ముట్ట చెప్పి మిగిలిన వారికి మొండి చేయి చూపించడంతో ఈ పంచాయతీ ఉన్నతాధికారుల వద్దకు చేరినట్లు సమాచారం. సదరు అధికారి కింద మొత్తం 22 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. వారిలో నలుగురు హెడ్ కానిస్టేబుళు ళ, మిగిలిన వాళ్ళు కానిస్టేబుళ్ళు ఉన్నారు. అయితే నెల రోజులు గడుస్తున్న తమకు రావాల్సిన మామూళ్ల వాటా ఇవ్వకపోవడంపై కిందిస్థాయి సిబ్బంది




ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ మామూళ్ల లొల్లి ప్రస్తుతం ఎక్సైజ్ శాఖలో చర్చనీయాంశంగా మారింది. అయితే ఆ అధికారికి కిందిస్థాయి సిబ్బంది రెండు రోజుల గడువు విధించినట్లు సమాచారం. అంతకుముందే ఈ విషయాన్ని యూనియన్ కు ఫిర్యాదు చేసిన యూనియన్ ప్రతినిధులు మాత్రం తమ పై స్థాయి అధికారిని అడిగే సాహసం చేయకపోవడంతో కొందరు కానిస్టేబుళ్ళు యూనియన్ కు రాజీనామా చేయనున్నట్లు ఎక్సైజ్ శాఖలో ప్రచారం సాగుతుంది. సదరు అధికారి గతంలోనూ రామడుగు గ్రామంలో ఓ కల్లు వ్యాపారిని పట్టుకొని అతని నుండి 30 వేల రూపాయలు లంచం తీసుకొని ఆల్ప్రా జోలం తో పాటు ఎలాంటి కేసు నమోదు చేయకుండా వదిలేసినట్లు అప్పట్లో ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై ఆ శాఖ ఉన్నతాధికారికి ఫిర్యాదులు అందిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని, కనీసం విచారణ కూడా జరపలేదన్న విమర్శలు అప్పట్లో వ్యక్తమయ్యాయి. దీంతోపాటు తరచుగా బెల్ట్ షాప్ ల నుండి మామూళ్లు వసూలు చేయడంపై సదరు అధికారికి సమాన హోదా కలిగిన ఓ అధికారి తీవ్రంగా మందలించినట్లు సమాచారం.ఆ అధికారి తన డ్రైవర్ ఫోన్ పే ద్వారా వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా ఉమ్మడి జిల్లా నుండి మూడు కోట్ల వరకు డబ్బులు వసూలు చేసిన విషయం ఎక్సైజ్ శాఖలో తీవ్ర దుమారానికి దారి తీసింది. దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా, మామూళ్ళు షారా మామూలే నని నీరుగారుస్తారా అన్నదానిపై ఆ శాఖలో ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం మామూళ్ల పంచాయతీ ఉన్నతాధికారి పరిధిలో ఉన్నట్లు తెలిసింది.

# ఆర్&ఆర్ పరిహార పంపిణీలో జాప్యం జరగకూడదు

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర)జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో ఆర్&ఆర్ ప్రక్రియలో భాగంగా పరిహార పంపిణీ లేదా పునరావాసం పంపిణీలో ఎలాంటి జాప్యం లేకుండా.. చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత ఇరిగేషన్ ఉన్నతాధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో ఆర్&ఆర్ పెండింగ్ పనులపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జేసీ డా. నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ భావన లతో కలిసి ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి డిప్యూటీ కలెక్టర్లు ఆయా ప్రాజెక్టుల పరిధిలో విస్తరణ, అభివృద్ధి పనుల్లో భాగంగా.. భూ సేకరణ, ఆర్ & ఆర్ కోసం.బడ్జెట్ కేటాయింపు, సంబందిత అవసరాల నిమిత్తం ప్రణాళికలు చేసుకొని కేటాయింపుల వివరాలను కూడా పొందుపరుస్తూ నివేదికలు అందజేయాలన్నారు. అలాగే భూసేకరణ ప్రక్రియలో భాగంగా అన్ని రకాల రెవెన్యూ, పర్యావరణ అనుమతులతో పాటు.కోర్టు కేసు వ్యవహారాలను అధిగమించేందుకు సత్వర చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని రకాల సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో 1.30 లక్షల ఎకరాలకు పైగా భూసేకరణ చేయడం జరిగిందన్నారు. సంబందిత ప్రాజెక్టుల పరిధిలో భూసేకరణ విషయంలో ఏవైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు.ఈ నేపథ్యంలో భూ రికార్డులను పరిశీలించి ఎక్కడా కూడా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆర్ అండ్ ఆర్ కు సంబంధించి ఇప్పటికే అవార్డు పాస్ అయి పేమెంట్స్ పెండింగ్ ఉన్న గ్రామాలు, పరిహారం లభిదారుల వివరాల జాబితాను తయారు చేయాలన్నారు. ప్రత్యేకించి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలాధార కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేస్తూ.అన్ని సాగునీటి ప్రాజెక్టుల్లో జలాధార పనితీరు సత్ఫలి ఫలితాలను ఇచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో.కడప, బద్వేలు, పులివెందుల, జమ్మలమడుగు ఆర్డీవోలు మురళి, చంద్రమోహన్, చిన్నయ్య, శిరీష, టిజిపి-2 ఎస్డీసి నాగజ్యోతి, జిఎన్ఎస్ఎస్, ఇరిగేషన్, పీఆర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ.లు చిన్నకొండారెడ్డి, అబూస్ సమీ, మద్దన్న, ఏడుకొండలు, ఆయా ప్రాజెక్టుల పరిధిలోని తహశీల్దార్లు పాల్గొన్నారు.

# సీఎం సహాయం నిధి చెక్కులను పంపిణీ చేసిన

## ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ధరూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయం నిధి ద్వారా మంజూరైన చెక్కులను గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ధరూర్ మండలం లో 31 మంది లబ్ధిదారులకు 8 లక్ష,56,000 వేలు రూపాయలు చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉచిత మెగా ఆరోగ్య శిబిరం

## పోలీస్ కమిషనర్ వెల్లడి


నిజామాబాద్ ఏప్రిల్07:( విజన్ ఆంధ్ర): ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మనోరమ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరం పోలీస్ పరేడ్ గ్రౌండ్ యందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన అనంతరం పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది 24/7 విధినిర్వహణలు నిర్వహిస్తూ తమ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు ఎల్లప్పుడూ తీసుకోవాలని అందుకోసం డాక్టర్ ల సూచనలు పాటించాలని తెలియ జేయడం జరిగింది. ఆరోగ్యం బాగున్నప్పుడే విధి నిర్వహణకు తమ శరీరం సహకరిస్తుందని కావున ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. సిబ్బంది ఎల్లప్పుడూ మందులు వాడే బదులు ముందస్తు జాగ్రత్తలు పాటించినట్లయితే ఆరోగ్యనీకి ఎలాంటి హాని కలవకుండా ఉంటుందని తెలిపారు. ప్రస్తుత మార్కెట్లో లభ్యమవుతున్నటు వంటి ఫ్రూట్స్ వివిధ రకాల ఫ్రూట్స్ నుండి అన్ని రకాల జాగ్రతలు తీసుకొని వాటిని వాడాలని తెలిపారు. మన శరీరమునకు ఏ ఆహారం తింటే జీర్ణం అవుతుందో అదే ఆహారాన్ని తీసుకోవాలని అంతేకానీ జీర్ణం కానీ ఆహారము తీసుకొని బాధపడకూడదు అని అన్నారు. ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి సిబ్బంది తమ ఆరోగ్యాన్ని సంబంధిత డాక్టర్లకు చూయించుకోవాలని , డాక్టర్ల సూచనలు సలహాలు తప్పనిసరి పాటించాలని కోరారు. ఐఎంఏ వారి



ఆధ్వర్యంలో ఇలాంటి క్యాంపు నిర్వహించడం ఎంతో శోభదాయకమని భవిష్యత్తులో ఇలాంటి క్యాంపులు ఇంకా అనేక నిర్వహించాలని పోలీస్ కమిషనర్ ఆకాంక్షించారు. అనంతరం పోలీస్ కమిషనర్, నగర మేయర్ ఇట్ క్యాంప్ని ప్రారంభించడం జరిగింది తదుపరి క్యాంపుకు వచ్చినటువంటి పోలీస్ సిబ్బందికి ,మున్సిపల్ కార్మికులకు ఉచితముగా వైద్యం అన్ని రకాల పరీక్షలు నిర్వహించి వారికి ఉచిత మందుల పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి మరియు మున్సిపల్ పారి శుద్ధ కార్మికులకు ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వివిధ వైద్య విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి వైద్య సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) జి.బస్వారెడ్డి , నిజామాబాద్ నగర మేయర్ కే.ఉమారాణి ,నిజామాబాద్ ఎ.సి.పి ప్రకాష్ , ఐఎంఏ రాష్ట్ర ప్రెసిడెంట్ కిషన్ పురంధాల, ఐఎంఏ జనరల్ సెక్రెటరీ డా. వి అశోక్, నేషనల్ ఐఎంఏ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఈ. రవీందర్ రెడ్డి, ఐ. ఎమ్. ఏ అధ్యక్షులు డాక్టర్ విశాల్ , మనోరమ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్. నరసింహ కట్ట,( నరాలు, బ్రెయిన్ స్పెషలిస్ట్),తదితరులు పాల్గొనడం జరిగింది.

# పేదల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి అండ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కుత్బుల్లాపూర్‌లో లబ్ధిదారులకు కాంగ్రెస్ ఇంచార్జ్ హన్మంతన్న చేతుల మీదుగా అందజేత c మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంజూరు కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7: (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తూ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తోంది. ఈ క్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని పలువురు లబ్ధిదారులకు ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. ఈ మేరకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద కుటుంబాలు భారీ ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వారు హన్మంత్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించిన ఆయన, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా శస్త్ర చికిత్సల కోసం అవసరమైన నిధులను మంజూరు చేయించారు. ఈ నేపథ్యంలో మంగళవారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు పత్రాలు (చెక్కులు) ఆయన అందజేశారు.లబ్ధిదారులు మంజూరైన సాయం:సూరారం కాలనీకి చెందిన ఎస్. అన్నపూర్ణకు రూ. 45,000, గురుమూర్తి నగర్‌కు చెందిన మహమ్మద్ అజరుద్దిన్‌కు రూ. 50,000, లాల్ బహదూర్ నగర్‌కు చెందిన గెహ్లావుట్ ఘనశ్యామ్‌కు



రూ. 60,000, సుభాష్ నగర్‌కు చెందిన కర్రోలు భారతి కు రూ. 60,000, వెంకటేశ్వర కాలనీకి చెందిన బొంతి కుమారికి రూ. 60,000, క్రిషి కాలనీకి చెందిన ముక్కర్ల హరీష్‌కు రూ. 37,500, షాపూర్ నగర్‌కు చెందిన గార్దస్ జ్యోతికి రూ. 60,000, ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వైద్య చికిత్సలో గొప్ప భరోసా అందిస్తున్నదని తెలిపారు. అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారు ఈ పథకాన్ని వినియోగించుకుని ఆర్థిక భారాన్ని తగ్గించుకోవాలని సూచించారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యక్తుల కోసం కాకుండా పార్టీ కోసం పని చేయాలి

**పార్టీ కండువా వేసుకోవాలంటే అదృష్టం ఉండాలి**

**ఆత్మ నిర్భర్ భారత్ కోసం ప్రధాని మోదీ ఎంతో కృషి చేస్తున్నారు**

**పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ తరగతుల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా...**


నిజామాబాద్ ఏప్రిల్07:( విజన్ ఆంధ్ర) వ్యక్తుల కోసం కాకుండా బిజెపి జెండా కోసం పనిచేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పిలుపునిచ్చారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఇందూరు అర్బన్ ప్రశిక్షణా తరగతులు మంగళవారం విజయలక్ష్మి గార్డెన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీ కండువా వేసుకోవాలంటే అదృష్టం ఉండాలని, ఈ అదృష్టం మనందరికీ కలగడం పూర్వజన్మ సుకృతం అన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రతి ఒక్కరు కష్టపడాలన్నారు. జాతీయ వాదం హిందువుల కోసం పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని కొనియాడారు. ప్రధాని మోదీ 12 ఏళ్లలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ప్రధానంగా ఆత్మనిర్భర్ భారత్ ను ప్రారంభించి“ వోకల్ ఫర్ లోకల్ “ అనే నినాదంతో దేశాభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారని తెలిపారు. దేశాన్ని ఆర్థికంగా.. సాంకేతికంగా.. ఉత్పత్తి రంగంలో స్వయం సమృద్ధిగా మార్చేందుకు తీసుకున్న ముఖ్య కార్యక్రమం అన్నారు. స్వదేశీ ఉత్పత్తులను పెంచుకోవడం స్థానిక పరిశ్రమలను అభివృద్ధి చేయడం స్వయం ఉపాధిని ప్రోత్సహించడం ప్రధాన ఉద్దేశం అని చెప్పారు. విదేశీ దిగుమతులపై ఆధారాన్ని తగ్గించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యం అన్నారు. ఆత్మనిర్భార్ భారత్ ద్వారా దేశ ఆర్థికంగా బలపడుతుందని, ఉద్యోగాలు



పెరుగుతాయన్నారు. ప్రపంచంలో భారత దేశ స్థానం మరింత మెరుగవుతుందని వివరించారు. 2014 ముందు కేవలం 16 ఐఐటీలు ఉంటే ప్రస్తుతం 23 కు పెరిగాయని అలాగే 7ఎ×మ్స్ హాస్పిటల్స్ ఉంటే ప్రస్తుతం 25 కు పెరిగాయని గుర్తు చేశారు. 60 ఏళ్లలో చేసిన అభివృద్ధికి రెట్టింపుగా ప్రధాని మోదీ ఈ 12 సంవత్సరాలలో చేశారన్నారు. “మేక్ ఇన్ ఇండియా“ దిశగా అడుగులు వేస్తూ దేశాభివృద్ధికి బాటలు వేస్తున్నారని తెలిపారు. పార్టీలో ఎన్ని సంవత్సరాల నుంచి పని చేసినా ఎప్పటికప్పుడు ప్రశిక్షణ కార్యక్రమాల్లో పాల్గొనాలని జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి తెలిపారు. శిక్షణలో వివరించే అనేక అంశాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలన్నారు. పార్టీలో ప్రతి సంవత్సరం శిక్షణ తరగతులు ఉంటాయని, మారుతున్న కాలానికి అనుగుణంగా తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా అంశాలపై నిష్ణాతులు, రాష్ట్ర స్థాయి శిక్షణ పొందిన వారు విపులంగా తరగతులు చెప్పడం జరుగుతుందన్నారు. కావున ప్రతి కార్యకర్త ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకుముందు పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, రాష్ట్ర నాయకులు మేడపాటి ప్రకాష్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంకర్ లక్ష్మీనారాయణ, అర్బన్ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డిని కలిసిన మల్కాజిగిరి మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, ఏప్రిల్ 7,(విజన్ ఆంధ్ర): మల్కాజగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి మంగళవారం మల్కాజగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డిని, జోనల్ కమీషనర్ సంచిత్ గంగ్వార్ లను హైడ్రా కమిషనర్ రంగ నాథ్ లను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మల్కాజ్గిరి నియోజకవర్గంలోని అనేక సమస్యల పైన, అభివృద్ధి పనులపైన వారితో చర్చించారు. మల్కాజ్గిరి డివిజన్ లోని విమల దేవి నగర్ లో ప్రభుత్వ పార్క్ లో నిర్మిస్తున్న భవనం పైన హైడ్రా కమీషనర్ కు ఫిర్యాదు చేశారు. అలాగే, మల్కాజ్గిరి ప్రజలు ఎదుర్కొంటున్న వక్ఫ్ బోర్డ్ భూముల సమస్యల పరిష్కారం కోసం వక్ఫ్ బోర్డు చైర్మన్ సయిద్ అజ్మతుల్లా హుస్సేన్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, మాజీ



కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్, అల్వాల్ విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి, మురుగేష్, విమలాదేవి నగర్ వాసులు మోహన్ రెడ్డి,సంకురి ప్రకాష్, కార్తీక్, వేణు గోపాల్ రావు, సుజిత్,శంకర్ తదితరులు పాల్గొన్నారు


# ఇటీవలి మరణించిన డిసిఓ నర్సయ్య కుటుంబానికి జిల్లా అధికారుల ఆర్థిక సహాయం



నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 07,(విజన్ ఆంధ్రా); జిల్లాలో డిసిఓ గా పని చేస్తూ, రోడ్డు ప్రమాదంలో మరణించిన నర్సయ్య కుటుంబానికి జిల్లా అధికారులు మంగళవారం ఆర్థిక సహాయం చేశారు. కలెక్టర్ ఛాంబర్ లో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చేతులమీదుగా చెక్కులు, జిల్లా అధికారుల సంఘం తరుపున నగదు అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ, వారికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. చెక్కులను అందించినవారిలో సిపిఓ జీవరత్నం, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎస్టీఓ సరోజ, డిపిఓ శ్రీనివాస్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శంకర్, ఎస్సీ, మైనారిటీ, బిసి సంక్షేమ శాఖల అధికారులు దయానంద్, మోహన్ సింగ్, శ్రీనివాస్, డిసిఎస్ఓ రాజేందర్, డిఎం ఇండస్ట్రీస్ నరసింహా రెడ్డి, ఇతర అధికారుల ఉన్నారు.

## ఈనెల 19 న యాదాద్రి లక్ష్మీ నరసింహుని మున్నూరు కాపు సత్ర వేదికగా విశ్వ శాంతి మహా యజ్ఞం

### శాసన మండ మాజీ మున్నూరు కాపు నిచ్చన్నదాన సత్ర చైర్మన్ నేతి విద్యా సాగర్






విజన్ ఆంధ్ర(7) హైదరాబాద్ .ఈనెల 19న యాదాద్రి లక్ష్మీ నరసింహని పాదాల చెంత ఉన్న, మున్నూరు కాపు, కాపు సత్రంలో, విశ్వ శాంతిని కోరుతూ శ్రీ సుదర్శన నరసింహ మహా యజ్ఞం, కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించ బోతున్నామని శాసన మండలి మాజీ. మున్నూరు కాపు కాపు నిత్య అన్నదాన సత్ర చైర్మన్ నేతి విద్యాసాగర్ అన్నారు, 108మంది దంపతులచే హోమం, 1008మంది దంపతులచే కళ్యాణ కార్యక్రమాన్ని, అంగరంగ వైభవంగా ఏర్పాటు చేస్తున్నామని, ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన నున్నారని, కళ్యాణం లో పాల్గొనే దంపతులు తమను సంప్రదించి పేరు నమోదు చేసుకోవాలని కోరారు

# చెత్త సేకరణలో అశ్రద్ధ వద్దు

**అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్**
**తడి, పొడి చెత్తను వేరు చేయాల్సిందే**
**మున్సిపల్ సిబ్బందికి కీలక ఆదేశాలు**
**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : మున్సిపాలిటీ సిబ్బంది వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, తడి మరియు పొడి చెత్తను వేర్వేరుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు కొత్తకోట మునిసిపాలిటీ పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా మునిసిపాలిటీ పరిధిలోని నర్సరీలను, వర్మీ కంపోస్ట్ తయారీ సెంటర్‌ను పరిశీలించారు. నర్సరీల సందర్శనలో భాగంగా, రాబోయే జూన్ నెలలో చేపట్టనున్న మొక్కల నాటేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. అలాగే వర్మి కంపోస్ట్ తయారీ సెంటర్ వద్ద వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, తడి మరియు పొడి చెత్తను వేర్వేరుగా వర్గీకరించాలని ఆదేశించారు. మార్కెట్ వ్యర్థాలను సమయానికి కంపోస్టింగ్ చేయాలని కూడా సూచించారు.

# ఏరియా ఆసుపత్రిలో న్యాయవిజ్ఞాన సదస్సు




ములుగు ఏప్రిల్ 07;విజన్ ఆంధ్ర ప్రతినిధి ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించగా ముఖ్య అతిధిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ,అనారోగ్య బారిన పడకుండా ప్రతిరోజు కనీసం ఒక గంట పాటు వ్యాయామం చేయాలనీ,ఆరోగ్య కరమైన అలవాట్లను ప్రోత్సహించాలని అన్నారు. అలాగే పొగాకు, గుట్కాలు,సిగరెట్లు మరియు మద్యం తీసుకోవడం వలన అనారోగ్యం పాలు అవుతారని, అందరు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. ఉచిత న్యాయ సహాయం గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, సివిల్ సర్జన్ కె. నరేష్, ఎం. దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ వైద్యంపై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్



పాల్వంచ ప్రతినిధి ఏప్రిల్ 7. (విజన్ ఆంధ్ర)ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పాల్వంచ వైద్య ఆరోగ్య శాఖ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న జిల్లాలో ప్రజలకు నాణ్యమైన మరియు అందుబాటులో ఉన్న వైద్య సేవలను అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడం అత్యంత కీలకమని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఈ నమ్మకాన్ని నిలబెట్టడం ప్రతి అధికారి, సిబ్బందిపై ఉన్న బాధ్యతగా తెలిపారు.ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 6 నుండి 11వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఇతర జిల్లాలతో పోలిస్తే ఈ జిల్లాలో ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు ఉన్న నమ్మకం విశేషమని తెలిపారు .క్షేత్రస్థాయిలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు రాష్ట్ర స్థాయి అవార్డులను స్వీకరించేందుకు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతికి వెళ్లినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయితో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో కూడా అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి తుకారాం రాథోడ్ మాట్లాడుతూ, జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు మరియు ఆరోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 43 మంది ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు దారా ప్రసాద్,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ప్రసాద్ నాయక్, డాక్టర్ స్పందన, డాక్టర్ తేజస్వి, వైద్య శాఖ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇచ్చోడ లో జూన్ నెలలో ఏ. ఐ.,సైబర్ సెక్యూరిటీ అంశాలలో శిక్షణ ఒప్పందం




ఇచ్చోడ ,ఏప్రిల్ 07, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో గల స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత్ కేర్ స్వచ్ఛంద సంస్థ తో తేదీ ఏప్రిల్ 7 2026 నాడు రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు సైబర్ సెక్యూరిటీ అంశాలలో 80 గంటల శిక్షణ ఇవ్వడానికి అవగాహన కార్యక్రమం ఒప్పందం కుదుర్చుకున్నారు అని ఈ మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అచ్చి శ్రీనివాస్ మరియు భారత్ కేర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి మహమ్మద్ ఖురేషి మధ్య అంగీకారం జరిగింది. ఈ శిక్షణ ఈ సంవత్సరం జూన్ నెల నుండి ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ విధానాల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుందని మరియు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు భారత్ కేర్ సంస్థ ద్వారా సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరుగుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ తెలియజేశారు. ఈ శిక్షణ పూర్తిగా ఉచితంగా ఇవ్వబడుతుందని మరియు ఇప్పుడు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మరు మరియు సైబర్ సెక్యూరిటీ చాలా ప్రాధాన్యత సంతరించుకున్నాయని తెలియజేశారు. ఇంజనీర్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ఇచ్చే శిక్షణను ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఇవ్వడానికి ముందుకు వచ్చినటువంటి భారతీయ సంస్థను ప్రిన్సిపాల్ అభినందించారు. ఇచ్చోడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఇదొక సువర్ణ అవకాశం అని దీనిని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని శిక్షణ కార్యక్రమాలు తమ విద్యార్థులకు నిర్వహిస్తామని అలాగే ప్రస్తుతం ఇంటర్ రెండవ సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇచ్చోడలో ప్రవేశాలు పొందడం ద్వారా ఇలాంటి ఆధునిక టెక్నాలజీకి సంబంధించినటువంటి శిక్షణ కార్యక్రమాలు వారికి అందజేస్తామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అచ్చి శ్రీనివాస్ తెలిపారు.

# గనులు, క్వారీల నిర్వహణపై దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర): జిల్లాలో గనులు, క్వారీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి.. నిబంధనలను అతిక్రమించే వాటిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మైనింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో. జిల్లాలో మైనింగ్ క్వారీల నిర్వహణ, ప్రధాన ఖనిజ బ్లాకుల కార్యాచరణ, భూ షెడ్యూల్/వర్గీకరణ/కడాస్ట్రల్ ప్రత్యేకతలతో పాటు రెవెన్యూ చీూజల సమస్యలు తదితర అంశాలపై.జేసీ డా.నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ భావన లతో కలిసి సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా స్థాయి స్క్రీనింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలో విరివిగా ఉన్న ఖనిజ నిక్షేపాలను ఆర్థిక వనరుగా సద్వినియోగం చేసుకోవడంలో ప్రత్యేక దృష్టి సారించాల్సిన బాధ్యత మైనింగ్ అధికారులపై ఉందన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎన్ని గనులు నిర్వహణలో ఉన్నాయి..? నిర్వహణలో ఉన్న అన్ని క్వారీలకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా? నిబంధనలకు లోబడి నిర్వహణలో ఉన్నాయా? అన్ని రకాల భద్రతా ప్రమాణాలను పటిస్తున్నారా.? సామాజిక బాధ్యత, వార్షిక రాబడి, ఆదాయం తదితర అంశాలపై సమీక్షించి పలు ఆదేశాలు జారీ చేశారు. మైన్స్, క్వారీలకు సంబంధించి.పెండింగ్ లో ఉన్న వాటికి టెండర్ నోటిఫికేషన్ ఇవ్వాలని, రెవెన్యూ, పర్యావరణ, అటవీ సంబంధిత పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కారంకు చర్యలు చేపట్టాలన్నారు అడిటింగ్ రిపోర్ట్ కూడా విధిగా అందజేయాలన్నారు.స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో అందులో భాగంగా జిల్లాలోని గనుల నిర్వహణ పనితీరుపై సమీక్షించి కొత్తగా గుర్తించిన 6 ఇసుక రీచులకు నోటిఫికేషన్ జారీచేసేందుకు జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారు. దీంతో జిల్లాలోని 6 కొత్త ఇసుక రీచుల నిర్వహణకు టెండర్లను ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కడప, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు మురళి, చంద్ర మోహన్, చిన్నయ్య, “కుడా“ సెక్రెటరీ శిరీష, మైన్స్ డిడి సుబ్రమణ్యం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ సుధ, మైన్స్, పర్యావరణ, అటవీ, విజిలెన్స్, రెవెన్యూ సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# స్టాక్ మార్కెట్ పేరుతో భారీ మోసం ఇద్దరు నిందితులు అరెస్ట్, రిమాండ్

## అధిక లాభాలు ఇస్తామని నమ్మబలికి అమాయక ప్రజల నుంచి ఒక కోటి 19 లక్షలు మోసం

**మొబైల్ ఫోన్లు, బ్యాంక్ పాస్‌బుక్లు,**
**ఆస్తి స్థల పత్రాలు స్వాధీనం**
**దాదాపుగా 25 మందిని మోసం చేసిన నేరగాళ్లు.**
**ఉట్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**
**( నిందితుల వివరాలు**
**ఏ1) సయ్యద్ జావీద్ (39) తండ్రి సయ్యద్ జహంగీర్, నవోదయ నగర్ లక్కారం, నివాసం నవోదయ నగర్ లక్కారం గ్రామం, ఉట్నూర్ మండలం.)**
**(ఏ2) కొత్తపెల్లి గంగాధర్ (35) తండ్రి కొత్తపెల్లి మల్లయ్య, ఆర్.యం.పి. డాక్టర్, ఘన్‌పూర్ గ్రామం, ఉట్నూర్.)**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 07,(విజన్ ఆంధ్ర) ఆన్లైన్ స్టాక్ మార్కెట్లో అధిక లాభాలు వస్తాయంటూ అమాయకులను మోసం చేసి దాదాపు ఒక కోటి 19 లక్షల వరకు వసూలు చేసిన ఇద్దరు ఘరానా మోసగాళ్లను ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ పోలీసులు అరెస్ట్ చేయడం జరిగిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వివరాలను వెల్లడించారు.

వివరాలలోకి వెళితే...

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జఠీ.చీశీ.35/ 2026 ఖ/ంవష 316(2), 318(4) =/ష 3(5) దీీూ కింద కేసు నమోదు చేసి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు, ఈ కేసు నందు ఇద్దరు నిందితులు

నిందితులు ఆన్లైన్ స్టాక్ మార్కెట్‌లో అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి ఉట్నూర్ మరియు పరిసర గ్రామాల 25 మంది అమాయక ప్రజలను పెట్టుబడులు పెట్టేలా ప్రలోభపెట్టి, మొత్తం రూ.1,19,04,000/- వసూలు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అధిక లాభాలు వస్తాయంటూ అప్లికేషన్ ద్వారా లాభాలను చూపిస్తూ వారి వద్ద అధిక మొత్తంలో డబ్బులను వసూలు చేసి మోసం చేయడం జరిగిందని తెలిపారు. మోసం చేసి వసూలు చేసిన డబ్బులతో జల్సాలకు పాల్పడుతూ మరియు ఇల్లు, ఓపెన్ ప్లాట్స్ కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.

ఈ మేరకు ఆదివారం ఫిర్యాదుదారుడు ఆనంద్వార్ మనోజ్ కుమార్ (21), షాంపూర్ గ్రామానికి చెందిన విద్యార్థి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల వద్ద నుంచి ఐఫోన్ 16 ప్రో, వివో వి9ఈ, వివో వైటు మొబైల్ ఫోన్లు, బ్యాంక్ పాస్‌బుక్లు, ఓపెన్ ప్లాట్ పత్రాలు మరియు ఇళ్లకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. సోమవారం ఇద్దరూ నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

అధిక లాభాల పేరుతో మోసాలకు గురి కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంకా ఎవరైనా బాధితులు ఉంటే నిర్భయంగా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవలసిన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎస్సై గుంపుల విజయ్, సిబ్బంది నరేష్, తానాజీ, బాబ్జి, ఉష సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జన గణన 2027 హెచ్ఎల్‌బీలను పక్కాగా గుర్తించాలి

**నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**
**జిల్లా కలెక్టర్ ఆదేశం**



వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జన గణన 2027 ప్రక్రియలో భాగంగా హౌస్ లిస్టింగ్ బ్లాక్(హెచ్ ఎల్ బీ) లను గుర్తించడం అత్యంత కీలకమని, కాబట్టి హెచ్ఎల్బిలను జాగ్రత్తగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో త్వరలో ప్రారంభం కానున్న జనగణన ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సంబంధిత చార్జ్ ఆఫీసర్లు, అదనపు ఛార్జ్ ఆఫీసర్లు, స్టాటిస్టికల్ ఆఫీసర్లు, సాంకేతిక సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి జనగణన ప్రక్రియపై పలు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జన గణన 2027 ప్రక్రియలో భాగంగా మే 11వ తేదీ నుంచి హౌస్ హోల్డ్ ఎన్యుమరేషన్ ప్రారంభమవుతుందని తెలిపారు. కాబట్టి, ఇందులో భాగంగా హౌస్ లిస్టింగ్ బ్లాక్(హెచ్ ఎల్ బీ)లను గుర్తించడం అత్యంత కీలకమని, కాబట్టి హెచ్ ఎల్ బి లను జాగ్రత్తగా తయారు చేయాలని ఆదేశించారు. హెచ్ఎల్బీ లను రూపొందించే క్రమంలో ఒక్క ఏరియా కూడా మిస్ కాకూడదని సూచించారు. అన్ని ఏరియాలు కవర్ అయ్యాయా లేదా అని క్రాస్ చెక్ చేసుకోవాలన్నారు. అదేవిధంగా, సెన్సెస్ ప్రక్రియలో పాల్గొనబోయే ఎన్యుమరేటర్లకి ఈనెల 18వ తేదీ నుంచి శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. మూడు రోజులపాటు కొనసాగబోయే ఈ శిక్షణకు ఎన్యుమరేటర్లు అందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 17వ తేదీలోగా ఎన్యుమరేటర్లు అందరికీ శిక్షణకు వచ్చేలా ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. వీరి శిక్షణ కోసం సంబంధిత ఛార్జ్ అధికారులు అన్ని ఏర్పాట్లను చేయాలని సూచించారు.

ఉపాధి హామీ పథకం : లక్ష్యాలను సాధించాలి

ఉపాధి హామీ పథకంలో భాగంగా పనిచేస్తున్న కూలీలకి పని ప్రదేశాల్లో కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. కూలీలకి తప్పనిసరిగా త్రాగడానికి నీరు, నిలువ నీడ సౌకర్యాలను కల్పించాలని సూచించారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకానికి సంబంధించి లేబర్ పని దినాలతో పాటు, ఇతర లక్ష్యాలను కూడా సకాలంలో సాధించాలని ఎంపిడిఓ లను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, జెడ్పి సీఈఓ యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిఆర్డిఓ ఉమాదేవి, సిపిఓ హరికృష్ణ, మాస్టర్ ట్రైనర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

## అఖిల భారత కిసాన ఫెడరేషన్ రైతు సమాఖ్య

ములుగు ఏప్రిల్ 07 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మంగళవారం ఏఐకేఎఫ్ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రామాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీ ఎస్ కు వినతి పత్రం ఇచ్చారు.అనంతరం అఖిలభారత కిషన్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించినప్పటికీ ములుగు జిల్లాలో ఏ ఒక్క కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా దళారులకు వరముగా మారి క్వింటాకు 1800 రూపాయల చొప్పున కొనుగోలు చేస్తున్నారని ప్రభుత్వం వెంటనేమార్క్ ఫెడ్ ద్వారా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఎమ్మెస్పీ ధర క్వింటాకు 2400 రూపాయలు చెల్లించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ గ్రామాల్లో దళారీ వ్యాపారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని మద్దతు ధరకు కొనుగోలు చేయని వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు మాదాసు ఆదిరెడ్డి ,రాస రాజన్న, నూనెవత్ చంద్రు నాయక్, వడ్లూరి వెంకన్న పాల్గొన్నారు.



## ప్రజావాణిలో అర్జీలను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలి జిల్లా కలెక్టరు మను చౌదరి



మల్కాజిగిరి, ఏప్రిల్ 7,(విజన్ ఆంధ్ర): ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు ఎటువంటి జాప్యం చేయకుండా సత్వరమే అర్జీలను పరిశీ లించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మనుచౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని,జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ చంద్రావతి తో కలిసి కలెక్టర్ (177) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టా ల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని ఆయన అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంటనే నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వృద్ధురాలిని కాపాడిన క్షేత్రస్థాయి అధికారి సాయి

నారాయణపేట ఏప్రిల్ 7 ( విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా కేంద్రం లో గురిముల్లా సత్యమ్మ భర్త గోపాల్ రెడ్డి అనే వృద్ధు రాలు రోడ్డుపై ఒంటరిగా తిరుగుతున్నట్లు గమనించిన స్థానిక ట్రాఫిక్ పోలీస్ ఎస్సై ఆమెను సురక్షితంగా మంగళ వారం ఆర్డీఓ కార్యాలయానికి తీసుకువెళ్లారు.ఆర్డీఓ వృద్ధు రాలి వివరాలు తెలుసుకొని వెంటనే క్షేత్రస్థాయి అధికారి సాయికి సమాచారం అందిం చారు. అనంతరం ఆర్డీఓ ఆదేశాల మేరకు వృద్ధురా ని వయోవృద్ధుల ఆశ్ర మంలో తాత్కాలికంగా చేర్పించారు.వృద్ధురాలికి కుమారుడు ఉన్నట్లు తెలిసి నందున, ఆయనను పిలిపిం చి తల్లిదండ్రుల సంరక్షణ చట్టం ప్రకారం తల్లిదండ్రుల ను చూసుకోవాలని సూచి స్తూ, అవసరమైతే చట్టపర మైన చర్యలు తీసుకుంటా మని ఆర్డీఓ హెచ్చరించారు.ఈ సందర్భంగా క్షేత్రస్థాయి అధికారి సాయి మాట్లాడు తూ అనాధగా లేదా సహా యం అవసరమైన వృద్ధులు ఎక్కడ కనిపించినా వెంటనే మాకు సమాచారం అందిస్తే తగిన సహాయం అందిస్తా ము” అని తెలిపారు.

## ఈ.వి.యం. గోదాం నెలవారి తనిఖీ నిర్వహించిన

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు ఏప్రిల్ 07;విజన్ ఆంధ్ర ప్రతినిధి.మంగళవారం: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాము వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నెలవారి తనిఖీ నిర్వహించారు. సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం సీల్ ను తనిఖీ చేశారు. గోదాంలో అమర్చిన సీసీ కెమెరాల పనితీరును, అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తుగా ఏర్పాటు చేసిన ఫైర్ ఫైర్ ఎక్స్‌టింగిషర్ ను ఇతర అగ్నిమాపక పరికరాలను తనిఖీ చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి తగిన సూచనలు జారీ చేశారు. గోదాం వద్ద ఉన్న పోలీస్ బందోబస్తును మరియు రిజిస్టర్లను కలెక్టర తనిఖీ చేశారు. భద్రత విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు.

# శాస్త్ర విజ్ఞానంతో మెరుగైన వైద్య సేవలు అందించాలి


### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు ఏప్రిల్ 07 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరోగ్య అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జెండా ఊపి ప్రారంభించారు.ఈ ర్యాలీ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుంచి డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ వరకు ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన ఫ్లకార్డ్ నినాదాలతో కొనసాగింది.విజ్ఞాన శాస్త్రంతో కలిసి ఆరోగ్యం కోసం ఐక్యంగా ఉందాం అనే ఈ సంవత్సరం థీమ్ తో ఐక్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేసే అందరిని ఆరోగ్యవంతులుగా తయారు చేయాలని తపనతో పని చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఆరోగ్యకరమైన జీవనశైలి, వ్యాయామం పోషకాహారము మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, చేతులు శుభ్రంగా ఉంచుకోవడం దురవాలాట్లకు దూరంగా ఉండడం మొదలగు ఆరోగ్య సూత్రాలను పాటించాలని ప్రజలను కోరారు. అపోహలు, మూఢ నమ్మకాలకు దూరంగా ఉంటూ, శాస్త్రపరమైన




అవగాహనతో ముందుకు సాగితేనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. ఆరోగ్య సిబ్బందితోపాటు ప్రజాప్రతినిధులు యువజన సంఘం నాయకులు మహిళా సంఘ ప్రతినిధులు వారి వారి బాధ్యతగా ప్రజలకు అవగాహన కల్పించి ఆరోగ్యం పట్ల ప్రజలు శ్రద్ధ వహించేటట్లు చూడాలని విజ్ఞాన శాస్త్రం రోజురోజుకి పెరిగిపోతుందని దానికనుగుణంగా ములుగు జిల్లాలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మెడికల్ కాలేజ్ లాంటి సంస్థలలో ప్రావీణ్యులైన డాక్టర్లు పనిచేస్తున్నారని వారి సేవలను వారి సూచనలను ప్రజలు పాటించి ఆరోగ్యవంతులుగా తయారవుతారని విశ్వసించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీలో పోషకాహార ప్రాముఖ్యతను దురవాలవాట్ల కలిగే అనారోగ్యాన్ని ఆరోగ్య సూత్రాలు పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను ఆరోగ్య సిబ్బంది మెడికల్ కాలేజ్ విద్యార్థులు నర్సింగ్ కాలేజ్ విద్యార్థినీలు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు నినాదాలతో గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ ములుగు నుండి డీ ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ ములుగు వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ జగదీశ్వర్ ములుగు మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ అసోసియేటెడ్ ప్రొఫెసర్స్ జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ నాగ అనేష్, మున్సిపాలిటీ కమిషనర్ రమేష్, మాస్ మీడియా అధికారి సంపత్ ప్రోగ్రాం మానిటరింగ్ సూపర్వైజర్స్ వెంకట్ రెడ్డి సురేష్ బాబు , ఫార్మసీ డిస్టిక్ స్టోర్ ఇన్చార్జ్ వినోదర్ హెచ్ ఇ తిరుపతయ్య , ప్రజా ప్రతినిధులు, మెడికల్ కాలేజ్ ట్యూటర్స్, టి. ఎస్.ఎస్. కళాకారుల బృందం, పోలీస్ అధికారులు ములుగు మెడికల్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు నర్సింగ్ కాలేజ్ విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి కుమార్తె అదృశ్యం



మల్కాజిగిరి, ఏప్రిల్ 7, (విజన్ ఆంధ్ర): భర్తతో గొడవ పడి, ఇంట్లో ఎవరికీ చెప్పకుండా తన కుమార్తెను తీసుకుని బయటకు వెళ్లిన ఓ గృహిణి అదృశ్యమైన సంఘటన నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. దేవీనగర్ కు చెందిన జి.రేణిత (26),పంజన్ భార్యభర్తలు.వీరికి మెర్లిన (4 ) ఒక కుమార్తె ఉంది. ఈ నెల 3 వ తేది భార్యభర్తల నడుమ గొడవ జరిగింది.దీంతో మనస్థాపానికి గురైన రేణిత, తన కుమార్తెను తీసుకుని, ఎవరికీ చెప్ప కుండా ఇంటి నుండి వెళ్లిపోయి, తిరిగి రాలేదు. భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు నేరేడ్మెట్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 'పట్నం' మునిసిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

**ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించేందుకు కృషి**
**ఇబ్రహీంపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ ముత్యాల శ్యామల భాస్కర్**

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర ) : ఇబ్రహీంపట్నం మునిసిపాలిటీ అభివృద్ధికి నిరంతరం శక్తి,వంచన లేకుండా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన మున్సిపల్ వైస్ చైర్మన్ ముత్యాల శ్యామల భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తమ మొదటి కర్తవ్యమని అన్నారు. మున్సిపాలిటీలో అన్ని వార్డులను చక్కగా తీర్చిదిద్దే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. మున్సిపల్ సమస్యలు తమ వ్యక్తిగత సమస్యలుగా భావించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. మున్సిపల్ ప్రజలను గుండెల్లో పెట్టుకొని చూసుకునే బాధ్యత నాదేనన్నారు. మున్సిపాలిటీలో అన్ని వార్డులలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు తదితర వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. మాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్తశుద్ధితో నిస్వార్థంగా ప్రజలకు సేవలు



అందించేందుకు కృషి చేస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో ముందుకు పోతామని చెప్పారు. గతంలో కౌన్సిలర్ గా ఎన్నో రకాల సేవలను అందించామని గుర్తు చేశారు. మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. అన్ని వార్డులకు సమాంతరంగా నిధులను కేటాయిస్తూ, మున్సిపాలిటీని ప్రగతి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. మున్సిపాలిటీలో ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. మున్సిపల్ అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని వారు కోరారు.

## మృతి చెందిన కౌలు రైతు కుటుంబానికి అండగా రైతు స్వరాజ్య వేదిక



ములుగు ఏప్రిల్ 07;విజన్ ఆంధ్ర ప్రతినిధి ములుగు మండల దేవగిరి పట్న గ్రామానికి చెందిన కౌలు రైతు హర్యానాయక్ 40 ఇటీవల అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోగా రైతు స్వరాజ్య వేదిక, సభ్యులు ఆ కుటుంబాన్ని పరామర్శించి రూరల్ డెవలప్మెంట్ సర్వీసు సొసైటీ వారి సహాయంతో ఆ కుటుంబానికి 50 వేలరూపాయలు ఆర్థిక సహాయం చేసి, బట్టల షాపు పెట్టించి జీవనోపాధి కల్పించారు. ఈ, సందర్భంగా రైతుస్వరాజ్య వేదిక రాష్ట్ర కమిటీ ప్రతినిధి కర్నాటకపు సమ్మయ్య మాట్లాడుతూకౌలు రైతులను గుర్తిస్తూ,కౌలు రైతుల చట్టం 2011 ను అమలు చేస్తూ వారికి బ్యాంకు లోన్లు ఇప్పించాలని 421 జి ఓ ద్వారా 6, లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించి కౌలు రైతు ఆత్మహత్య కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోరైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకులు, బన్నూరి కొండల్ రెడ్డి, ముక్క అయిలన్న, వాలంటీర్ చల్లగురుగుల సంజీవ్ పాల్గొన్నారు.

# కోహెడ పండ్ల మార్కెట్ పై బీఆర్ఎస్ అబద్దపు ప్రచారం మానుకోవాలి

**త్వరలో అంతర్జాతీయస్థాయి పండ్ల మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన**
**రైతులను, వ్యాపారులను మోసం చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే**
**ఎమ్మెల్యే మల్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు**
**బీఆర్ఎస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోం**
**గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి**
**తొర్రూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం**

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర ) : కోహెడ పండ్ల మార్కెట్ స్థలం పైన మాజీ మంత్రి హరీశ్ రావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ నాయకులపై ఈర్ష్య భావజాలంతో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆరోపించారు. మంగళవారం తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని తొర్రూరు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో మార్కెట్



కమిటీ పాలకవర్గం సభ్యులతో కలిసి చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడారు... కోహెడలో పండ్ల మార్కెట్ కి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2011 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 178:09 ఎకరాలు కేటాయించిందన్నారు. గడిచిన 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి పురోగతి సాధించలేదని ఆరోపించారు. కొత్తపేటలో ఉన్న పండ్ల మార్కెట్ ను కరోనా వైరస్ పేరుతో కమీషన్లకు కక్కుర్తి పడి రాత్రికి రాత్రి 2020 సంవత్సరంలో ఎలాంటి జీవో జారీ చేయకుండా రోడ్డు మీదకి పంపించారని అన్నారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యేలు కోహెడ కి సుమారు 5 కోట్లు కేటాయించి తాత్కాలిక టెంట్లతో ఏర్పాటు చేస్తే ఒక్క గాలివాన కు కొట్టుకుపోయిందన్నారు. ఆ తర్వాత 2021 సంవత్సరంలో సుమారు 4 కోట్లు ఖర్చు పెట్టి కేటీఆర్ బినామీల మీద ఉన్న బాటసింగారం హెచ్ఎండీఏ లాజిస్టిక్ పార్కు కు తరలించారని తెలిపారు. వాళ్ళు అధికారంలో ఉన్నప్పుడు మార్కెట్ నిర్మాణం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఇప్పుడు ఉన్న 178:09 ఎకరాల మార్కెట్ స్థలాన్ని మార్కెట్ ఎగుమతులు దిగుమతుల కోసం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లకు అనుమతి కోసం టీజీఐఐసీకి ఇవ్వడం జరిగిందన్నారు. దీనిలో వేరే ఉద్దేశం లేదని చెప్పారు. ఇప్పటికే ఉన్న భూమికి అదనంగా సర్వే నంబర్ 169/1 లో సుమారు 239 ఎకరాలు కొహెడ మార్కెట్ కి ఇస్తూ రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే విధంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అంతర్జాతీయశీగా ఎగుమతులు దిగుమతులు చేసేందుకు ఈ రెండు స్థలాలు ఉపయోగపడతాయని అన్నారు. హరీష్ రావు ఇతర సంస్థలకు భూములు ఇస్తున్నారన్న ఆరోపణలు పచ్చి అబద్ధాలు అన్నారు. పని లేని విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. త్వరలోనే కోహెడలో అంతర్జాతీయ స్థాయి పండ్ల మార్కెట్ కి శంకుస్థాపన చేస్తామని, రైతుల ఉద్యానవన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని చెప్పారు. ఒక స్థలం హోల్ సెల్ వ్యాపారం కోసమని, మరొకటి జాతీయ అంతర్జాతీయ మార్కెట్ ఎగుమతుల దిగుమతుల కోసమని చెప్పారు. రైతు సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఇబ్రహీంపట్నం నాయకులు కోహెడ పండ్ల మార్కెట్ గురుంచి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. రైతుల భూములు ఉంటే తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బీఆర్ఎస్ నాయకులతో సమావేశం పెట్టడం కాదని, దమ్ముంటే మార్కెట్ వ్యాపారులు రైతులతో మాట్లాడాలని సవాల్ చేశారు. మరో పదేండ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉంటుందన్నారు. సమావేశంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాస్కర చారి, సభ్యులు బండి మధుసూదన్ రావు, పన్యాల జైపాల్ రెడ్డి, మేకం లక్ష్మి, గణేష్ నాయక్, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నవరాజ్, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీం, పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

## మల్కాజ్ గిరి ఎంపీని కలిసిన కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 07: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోదరుడు రాజేశ్వరరావు ద్వితీయ కుమారుడు వినయ్, శృతి వివాహ వేడుక నేపథ్యంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరగా, ఎంపీ ఆహ్వానాన్ని స్వీకరించి కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, అనుచరులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అత్యాచారం కేసులో పోలీసుల పురోగతి

### ప్రియుడే అత్యాచారానికి ఒడిగట్టినట్లు గుర్తింపు

పల్నాడు,ఏప్రిల్7: మాచర్లలో మహిళపై జరిగిన అత్యాచారం కేసులో పోలీసులు పురోగతి సాధించారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా, ప్రియుడే అత్యాచారానికి పాల్పడినట్టు పోలీసులు నిర్ధారించారు. నిందితుడికి ఎవరు సహకరించారనే అంశాన్ని పరిశీలిస్తూ, పోలీసులు మరిన్ని దర్యాప్తు చర్యలు చేపట్టారు.కాగా, మాచర్లలో ఒంటరిగా ఉంటున్న ప్రభుత్వ ఉద్యోగినిపై దుండగుడు అత్యంత కిరాతకంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటన గత గురువారం చోటుచేసుకుంది. మంచి నీళ్లు కావాలంటూ దుండగుడు బాధితురాలి ఇంట్లోకి ప్రవేశించి, ఆ తర్వాత కత్తితో బెదిరించి ఆమెపై దాడికి దిగాడు. బాధితురాలి కాళ్లుచేతులు కట్టేసి, నోట్లో గుడ్డలు కుక్కి ఆమెపై అత్యాచారం చేశాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పరారయ్యాడు. ప్రస్తుతం.. బాధితురాలు గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. వైద్యులు ఆమె పరిస్థితి స్థిరంగా ఉందని తెలిపారు. ఆమె ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీ ద్వారా

## అభివృద్ధి పనులపై కూకట్ పల్లి కమిషనర్‌ను కలిసిన బండి రమేష్

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 07: టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మంగళవారం సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనను మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని అభివృద్ధి పనులపై వివరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. నిరుపేదలు నివసిస్తున్న బస్తీలతోపాటు మధ్యతరగతి ప్రజలు నివసించే కాలనీల్లో కూడా రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు, తాగునీటి సౌకర్యాలు అనేక ప్రాంతాల్లో సరిగా లేవని తెలిపారు. ప్రజలు రోజువారీగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సంబంధిత విభాగాలను అప్రమత్తం చేసి తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఇక బస్తీలలో ఉన్న ఖాళీ స్థలాలను వినియోగించి కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపట్టి వాటిని స్థానిక ప్రజలకు, ముఖ్యంగా మహిళా సంఘాలకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇది సామాజిక కార్యక్రమాలకు, సమావేశాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.గతంలో



ప్రారంభమై ఇంకా కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే ఇప్పటివరకు ప్రారంభం కాని పనులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సృజనను రమేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాలి బాలాజీ, లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గణితశాస్త్రంలో పీహెచ్‌డీ డిగ్రీ సాధించిన మహాలక్ష్మి కచ్చళ్ళ



మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర): గణిత శాస్త్రంలో విశిష్ట ప్రతిభ కనబరిచిన మహాలక్ష్మి కచ్చళ్ళ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పి,హె, చ్,డీ, డిగ్రీను విజయవంతంగా సాధించారు. విశ్వవిద్యాలయం నిర్దేశించిన అన్ని అకాడమిక్ అర్హతలను పూర్తి చేసిన అనంతరం, ఆమెకు ఈ డాక్టరేట్ ప్రదానం చేయబడింది. మహాలక్ష్మి కచ్చళ్ళ సమర్పించిన పరిశోధన గ్రంథం "మాగ్నెటోహైడ్రోడైనమిక్ నాన్– న్యూటోనియన్ హైబ్రిడ్ నానోఫ్లూయిడ్స్‌లో హీట్ అండ్ మాస్ ట్రాన్స్‌ఫర్ (థర్మోఫోరెసిస్ మరియు బ్రౌనియన్ ప్రభావాలతో)" అనే అంశంపై ఉంది. ఈ పరిశోధనకు డా. పి. శ్రీ రామచంద్ర మూర్తి మార్గదర్శకత్వం వహించారు. ఆమె తన థీసిస్‌ను 2025 నవంబర్ 3న సమర్పించారు. గణితశాస్త్రం మరియు గణాంకాల విభాగానికి చెందిన ఈ పరిశోధన గీతం యూనివర్సిటీ లోని సైన్స్ పాఠశాలలో పూర్తయింది. స్కాలర్ వివరాల ప్రకారం,మహాలక్ష్మి కచ్చళ్ళ (రిజిస్ట్రేషన్ నం: 12206210 4024) 2020–2021 బ్యాచ్‌కు చెందినవారు. ప్రస్తుతం ఆమె పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేసి "అవార్డెడ్" స్థితిని పొందారు.ఈ సందర్భంగా ఆమెకు అధ్యాపకులు, సహచరులు మరియు కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సమర్థవంతంగా కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలి

**ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా నిర్వహించాలి**
**జిల్లాలో వేసవిలో త్రాగునీరు ఎద్దడి లేకుండా చూడాలి**
**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట ఏప్రిల్ 07:(విజన్ ఆంధ్ర)జిల్లాలో వేసవిలో త్రాగు నీరు ఎద్దడి లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం వి సి కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూ ఎస్ అధికారులతో వివిధ శాఖల పనితీరు, చేపట్టవలసిన పనుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ కు అధికారులు రబీ 2025 –26 సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలులో భాగంగా ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 280 పీపీసీ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు, వీటిలో దాదాపు అన్ని సెంటర్లు ప్రారంభించి, ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిపిసి సెంటర్ ఇన్‌చార్జిలకు సూచిస్తూ, ధాన్యం కొనుగోలుకు అవసరమైన అన్ని రకాల సామగ్రిని టీపీ సెంటర్లలో సిద్ధంగా ఉంచుకోవాలని, కొనుగోలు ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమర్థవంతంగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాల న్నారు. జిల్లాలోని అన్ని సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి,రైతులకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ కోరారు. ఉపాధి హామీ పథకం పనుల గురించి మాట్లాడుతూ గ్రామపంచాయితీలలో సరాసరి 100 మంది కూలీలతో పనిచేయించాలని ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీల అందరికీ ఫేస్ రికగ్నిషన్ ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరు తీసుకోవాలని. నర్సరీలల్లో 100 శాతం జరమినేషన్ వుండేలా చూడాలని. నర్సరీలకు షేడ్ నెట్ లు ఏర్పాటు చేయాలని, అన్నీ రకాల రిజిస్టర్లు నిర్వహించాలని ఉపాధి హామీనందు అన్నీ పనులు యుక్తదార పోర్టల్ నందు ఐడెంటిఫై చేయవలెనని, ముఖ్యంగా నీటి సంరక్షణ పనులు గుర్తించాలి అని ఆదేశించారు. జిల్లాలో తాగునీటి ఎద్దడి రాకుండా పట్టించమైన చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా సమస్యలు, ఇబ్బందులు కలిగితే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అన్నారు అలాగే ఎఫ్ఐఆర్ మ్యాపింగ్ వేగవంతం చేయాలని,బి ఎల్ ఓ వెరిఫై చేసి మ్యాపింగ్ ప్రోగ్రాం చేయాలని, బూత్ లెవెల్ ఏజెన్సీలను నియమించాలని, ఫారం పెండెన్సీ పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిఎస్ఓ మోహన్ బాబు, సిపిఓ కిషన్, డిపిఓ యాదగిరి ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలి: రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ సీత దయాకర్

మల్కాజిగిరి, ఏప్రిల్ 7, (విజన్ ఆంధ్ర): బాలల హక్కుల రక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ ఛైర్మన్ సీత దయాకర్ అన్నారు.
మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ మనుచౌదరితో కలిసి, ఛైర్మన్ సీతదయాకర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశా నికి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు చందన, సరిత హాజరైనారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ..జవహార్ నగర్ లోని 0-18 వయస్సు గల పిల్లలకు మెరుగైన భవిష్యత్తు అందించేందుకు సంబంధిత శాఖల అధికారు లు సామాజిక బాధ్యతగా గుర్తెరిగి సమన్వయంతో పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. జవహార్ నగర్ లోని పిల్లలను కాపాడడమే కాకుండా వారికి అవసరమైన మౌళిక సదుపాయాలైన విద్యా,వైద్యం అందించడమే కాకుండా, వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేయాలన్నారు. దీని కోసం జిల్లా యంత్రాంగం మొత్తం కలిసి కట్టుగా పని చేయాలని సూచించారు. అక్కడ ఉన్న సమస్యలను ప్రాధాన్యతగా తీసుకోని ఒక ప్రణాళిక ప్రకారం ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్దామన్నారు. బాలల హక్కుల రక్షణకు అన్ని శాఖలు సమన్వయం తో ముందుకు వెళితే, ఆ పిల్లలకు మంచి భవిష్యత్తు ను అందించగలుగుతామన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ అన్ని శాఖలు తమ తమ విధులను అంకితభావంతో పని చేయడమే కాకుండా, ఆ పిల్లలు మన పిల్లలే అనే ఆలోచనతో చేస్తే తప్పకుండా ఈ సమస్యను పరిష్కరించ గలమన్నారు. అక్కడ ఉంటున్న




పిల్లల వివరాలను సేకరించి అందులో స్కూలుకు వెళ్లని పిల్లల వివరాలను స్కూలు మానేసిన పిల్లల వివరాలను తనకు అందించాలని సూచించారు. అదే విధంగా అక్కడ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆరోగ్యం పట్ల వారికి అవగాహన కల్పించాల న్నారు. అక్కడి పిల్లలకు కనీసం ఆధార్, బర్త్, కాస్ట్ సర్టిఫికేట్ లు లేని వారు చాలా మంది ఉన్నారని, వారికోసం అక్కడే ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి, వాటిని అందించాలని కీసర ఆర్డీఓకు సూచించారు. బాల కార్మికు లు, బాల్య వివాహాలు, చైల్డ్ సెక్సువల్ అబ్యూస్, డ్రాపౌట్ వంటి అనేక సమస్యలు అక్కడ ఉన్నాయని జిల్లా యంత్రాంగం సంబంధిత శాఖలు ప్రత్యేక శ్రద్ధతో ఈ సమస్యలను పరిష్కరించా లన్నారు. అందుకుగాను ఏ విధంగా ముందుకు వెళితే సమస్యలను పరిష్కరించ గలమో, అధికారులు వారి వారి అభిప్రాయాలను, సలహాలను తెలియజేయాలన్నారు. చైల్డ్ లేబర్ చాలా మంది ఉన్నారని లేబర్ డిపార్ట్ మెంట్ వారిని గుర్తించి వివరాలు అందించా లని ఆదేశించారు. ఆపరేషన్ ముస్కాన్ తరహాలో ఇప్పు డు కూడా ఒక స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి చైల్డ్ లేబర్ ను గుర్తించాలన్నారు. అవసరమై తే సంబంధిత అధికారులకు, ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యలను తీసుకువెళ్లి, వారి సహాయ సహకారాన్ని తీసుకొని సమస్యను పరిష్క రిద్దామన్నారు. జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ.. ప్రత్యేక కార్యచరణ రూపొం దించుకొని ప్రణాళికబద్ధంగా ప్రాధాన్యతను బట్టి ఆయా ప్రాంతాలలోని పిల్లలకు కావలసిన సదుపాయాలను అందిస్తూ ఆ వాతావరణం నుండి బయటకు తీసుకురావడానికి కావలసిన చర్యలను అన్ని శాఖలు, ఎన్జీఓల సమన్వయ సహకారంతో నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రతి సమస్య కు వేర్వేరు కారణాలు ఉంటాయి, కాబట్టి వాటి పరిష్కారాలు కూడా వేర్వేరుగా ఉంటాయన్నారు. ఈ నెలలో అంగన్వాడీల ద్వారా ఫ్యామిలీ సర్వే జరుగుతుంది కాబట్టి, ఆ డేటాను కూడా మనం క్రాస్ వెరిఫై చేసుకోవడానికి ఉపయోగపడడమే కాకుండా వారి సామాజిక-ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి దోహదపడుతుందన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహణలో భాగంగా విద్యా, వైద్య, లేబర్, మహిళ శిశు సంక్షేమ, బిసి, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖలు, పోలీసు, ఎక్సైజ్, పరిశ్రమలు,రెవెన్యూ, డిఆర్డిఓ, డ్రగ్ కంట్రోల్ తదితర శాఖల కార్యాచరణ ప్రణాళికలను అడిగి తెలుసుకొని, కావలసిన సలహాలను సూచనలను అందించారు. ఈ కార్యక్ర మంలో సంబంధిత శాఖల అధికారులు, ఎన్జీఓలు తదితరులు పాల్గొన్నారు.

## 70 కుటుంబాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలి



సూర్యాపేట ఏప్రిల్ 07 (విజన్ ఆంధ్ర) సూరాపేట మండల పరిధిలోని లక్ష్మి తండాలో వాటర్ ట్యాంకు వద్ద ఉన్న 70 కుటుంబాలకు రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారులు స్పందించి వెంటనే రోడ్డు సౌకర్యం కల్పించాలని లక్ష్మితండ గ్రామ బీఆర్ఎస్ సర్పంచ్ లునావత్ విష్ణు కోరారు. ఈ మేరకు మంగలవారం గ్రామస్తులతో కలసి ఆర్డీఓకు వినతిపత్రం అందజేసి అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తండాలోని వాటర్ ట్యాంకు వద్ద నివాసం ఉంటున్న 70కుటుంబాలు ఎన్నో యేళ్ళుగా వాడుకలో ఉన్న డొంక రోడ్డును కొందరు పెద్దలు కబ్జా చేశారని ప్రస్తుతం రోడ్డు సౌకర్యం లేక పోవడంతో ఆ ప్రాంత ప్రజలకు, పిల్లలు చదువుకునేందుకు బడికి వెళ్ళడానికి, ఆసుపత్రికి వెళ్ళాలన్నీ వర్షాకాలంలో చాలా ఇబ్బంది ఉంటుందన్నారు. ఈ విషయమై ఇరువురు పెద్దల మధ్య ఒప్పందం జరిగి డొంక రోడ్డును వాడుకోవడం జరుగుతుందని ప్రస్తుతం గ్రామానికి చెందిన ఎల్. దేవాంజ, ఎల్.రవికుమార్, ఎల్.మణికుమార్, ఎల్. ధన్ సింగ్ లు ఆ ఒప్పందం పట్టించుకోకుండా ప్రజలు డొంక రోడ్డును వాడకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారకు. ఇదేమిటని ప్రశ్నిస్తే బెదిరింపులకు గురి చేస్తున్నారని ప్రజల రాక పోకలను అడ్డుకోవడాన్ని నేరంగా పరిగణించి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన్నారు. వాటర్ ట్యాంకు వద్ద ఉన్న 70కుటుంబాలకు వెంటనే రోడ్డు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగకుండా కఠినంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సోమ్లా, సైది, గీత, ద్వాలి, శంకర్, హరి, సత్యవతి, బుల్లి, భారతి, రామ్సింగ్, బాజి, పద్మ, నీల, సాయిలు పాల్గొన్నారు.

## మృతి చెందిన ఉపాధ్యాయుని కుటుంబానికి లక్ష ఆర్థిక సహాయం అందించిన పి ఆర్ టి యు




నారాయణపేట ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర) నారాయణ పేట పట్టణం లో పనిచేస్తూ ఫయాజ్ ద్దీన్ పి ఆర్ టి యు సభ్యులుగా ఉంది అనారోగ్య కారణాల వల్ల ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు కౌసర్ బేగం, ఫసి యొద్దీన్ లకు మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. గోవిందా రాజ్, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు వై. జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా ఆ సంఘం సంక్షేమ నిధి నుండి వచ్చిన లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాటుపడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కా రం కోసం నిరంతరం కృషి చేస్తూ కష్టకాలంలో ఉపా ధ్యాయల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించటం అభినంద నీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయ ణ పేట మండల విద్యాధికారి బాలాజీ,ఎం డి ఎం ఇంచార్జి యాదయ్య శెట్టి, పట్టణ అధ్యక్షురాలు వాణిశ్రీ, ప్రధాన కార్యదర్శి జహీరొద్దీన్, మండలం అధ్యక్షులు ఎం. రఘువీర్, దామర్ గిద్ద అధ్యక్షులు సత్య నారాయణ రెడ్డి ,ప్రభు త్వ బాలికల ఉన్నత పాఠశాల ఎచ్ ఎం హనీఫ్ సంఘం నాయకులు నరేష్,శ్రీనివాస్, అరవింద్, బాలాజీ, వెంకట్రాములు, నాజనీన్, సునీత అధిక సంఖ్య లో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## గోమాత ప్రాణాలకు కాపాడిన రానా



కల్లూరు,ఏప్రిల్ 06 (విజన్ ఆంధ్ర):మానవత్వం ఇంకా సజీవంగా ఉందనే నిదర్శనంగా నిలిచే ఘటన మండల పరిధిలోని రఘునాథ బంజర గ్రామ సమీపంలో చోటుచేసుకుంది.సాగర్ కాలవలో ప్రమాదవశాత్తు పడిపోయి ప్రాణాపాయంలో కొట్టుమిట్టాడుతున్న గోమాతను ప్రాణాలకు తెగించి కాపాడిన సర్పంచ్ భర్త రానా ధైర్యసాహసం స్థానికులను కట్టిపడేసింది.కాలవలో చిక్కుకుని బయటపడలేక అలమటిస్తున్న గోమాతను గమనించిన రఘునాథ గూడెం గ్రామ సర్పంచ్ కుక్కా సుధారాణి భర్త రానా క్షణం ఆలస్యం చేయకుండా స్పందించాడు.పరిస్థితి తీవ్రతను అంచనా వేసిన ఆయన వెంటనే కాలవలోకి దూకి గోమాతను రక్షించే ప్రయత్నం ప్రారంభించాడు.సుమారు రెండు కిలోమీటర్ల మేర కాలవలో ఈదుకుంటూ వెంబడించాల్సి వచ్చింది. ఇరువైపులా సైడ్ వాల్స్ ఉండటంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారినా,తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రానా పోరాటం కొనసాగించాడు.స్థానికుల సహకారంతో తాళ్లను ఉపయోగించి గోమాతను సురక్షితంగా ఒడ్డుకు లాగారు..ప్రాణాపాయంలో ఉన్న మూగజీవాన్ని కాపాడిన రానా ధైర్యసాహసానికి, అభ్యున్నతికి కృషి చేయడమే కాకుండా, గోమాత ప్రాణాలు రక్షించినందుకు స్థానికులు, అభినందించారు.

## ఉదండాపూర్ గ్రామ ప్రజలకు శుభవార్త, భూ నిర్వాసితుల ఖాతాల్లోకి రూ.150 కోట్లు విడుదల

**ఉదండాపూర్ నివాసితుల ఖాతాల్లోకి ఈరోజు స్ట్రక్చర్ అమౌంట్ జమ**
**జిల్లా కలెక్టర్ సంతకంతో నిధుల విడుదల ప్రక్రియ పూర్తి**
**ఏప్రిల్ నెలాఖరుకు మిగతా నిధులు విడుదలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ**
**పాస్ కాని అవార్డ్స్ కూడా త్వరలో క్లియర్ చేయనున్న ప్రభుత్వం**
**కొత్త ప్యాకేజ్ ప్రకారం ఒక్కో కుటుంబానికి రూ.18 లక్షలు**
**ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి**

జడ్చర్ల, ఏప్రిల్ 7,విజన్ ఆంధ్రజడ్చర్ల నియోజకవర్గం పరిధిలోని ఉదండాపూర్ గ్రామ ప్రజలకు శుభవార్త అందింది. ఆర్&ఆర్ ప్యాకేజ్కు సంబంధించి రూ.150 కోట్ల స్ట్రక్చర్ అమౌంట్ విడుదల చేయనున్నట్లు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ తో మాట్లాడినట్లు



తెలిపారు. సంబంధిత ఫైల్పై కలెక్టర్ సంతకం పూర్తయిందని, లబ్ధిదారుల ఖాతాల్లో స్ట్రక్చర్ మంగళవారం అమౌంట్ జమ అవుతుందని స్పష్టం చేశారు. అదేవిధంగా, మిగతా అమౌంట్ను కూడా ఈ నెలాఖరు లోపు విడుదల చేస్తామని ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోన్ ద్వారా హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇంకా, ఇప్పటివరకు అవార్డ్స్ పాస్ కానివి కూడా త్వరితగతిన పాస్ అయ్యేలా చర్యలు తీసుకుంటామని, మొత్తం అమౌంట్ను విడుదల చేసి =&= ప్యాకేజ్ను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి లబ్ధిదారునికి కొత్త ప్యాకేజ్ ప్రకారం రూ.18 లక్షల వరకు వారి ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. ఈ నిర్ణయంతో ఉదయపూర్ ప్రజలకు భారీ ఊరట లభిస్తుందని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలిపారు.

## భారతీయ జనతా పార్టీలో చేరికలు



శేరిలింగంపల్లి .ఏప్రిల్ 7 :(విజన్ ఆంధ్ర)సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తూ రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీ గెలుపుకోసం కృషి చేస్తూ, అధికారంలోకి తీసుకురావడం కోసం కీలక పాత్ర పోషించాలి...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ఈరోజు మసీద్ బండ ,బీజేపీ కార్యాలయంలో మదీనా గూడ డివిజన్ నుండి విష్ణు దత్ ఆధ్వర్యంలో 60 మంది యువకులు భారతీయ జనతా పార్టీలో చేరగా వారిని కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి , శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు భారతీయ జనతా పార్టీ లో చేరిన వారికి అభినందనలు తెలియజేశారు, పార్టీ ఆదేశాల మేరకు సిద్ధాంతాలకు కట్టుబడి, నిబద్ధతతో పనిచేసి బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు, రాబోయే రోజుల్లో ఈ ఎన్నికలు జరిగిన పార్టీ గెలుపుకోసం కృషి చేస్తూ, అధికారంలోకి తీసుకురావడానికి పనిచేయాలని సూచించారు, అలవికాని అమలకు నోచుకోని , హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందనీ, 12 నెలలలోనే కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసుగు చెంది ఉన్నారని, తీవ్ర వ్యతిరేకత వచ్చిందని ,ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని ,మనం రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలకు వివరిస్తూ, భారతీయ జనతా పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తే అధికారంలోకి రావడం తథ్యం అన్నారు, ఎలాంటి సమస్యలు వచ్చిన వాటిని ఎత్తిచూపుతూ పరిష్కారానికి కృషి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో ప్రసాద్, నరేష్, ప్రవీణ్, సాయి,వేణు, సిద్దు, వంశీ, భారతీయ జనతా పార్టీ నాయకులు నాగులు గౌడ్ జితేందర్ మహేష్ యాదవ్ సత్యనారాయణ రాజు, రమణయ్య పాల్గొన్నారు.

## ఐకెపి సెంటర్లను తీసుకువచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం



సూర్యాపేట ఏప్రిల్ 07:(విజన్ ఆంధ్ర)రైతులు దళారి చేతిలో మోసపోవద్దని ఐకెపి సెంటర్లను తీసుకువచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా పట్టణంలోని ఏఎల్ఎఫ్ మెప్మా ఆధ్వర్యంలో రాయినిగూడెం 1,2, పిల్లలమర్రి 1,2, కుడకుడ ఐకెపి, కాసింపేట, బీబీ గూడెం, దాసాయి గూడెం, దుబ్బ తండా,ఐకెపి కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. రైతులు గిట్టుబాటు ధర పొందాలి అంటే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని తెలిపారు. దళారులకు తక్కువ ధరకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాల్లో తేమ కొలిచే యంత్రాలు, తూర్పారబట్టే యంత్రాలు, టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు వంటి అవసరమైన సౌకర్యాలు సిద్ధంగా ఉంచినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఎల్గూరి ఇందిర వీరయ్య, కోడి నాగరాజు, వెంకటి శేఖర్ రెడ్డి, భూక్య జ్యోతి లింగ నాయక్, కుంభం రాజేందర్, కాంగ్రెస్ నాయకులు కోడి శివ, పందిరి మల్లేష్ గౌడ్,కరీం, ఎలగబోయిన మధు, చిలుక ఆనందు, చందా సైదులు సయ్యద్ సాదక్, సురేష్, వెంకట్ లాల్, సైదులు, కృష్ణయ్య, కొండ వెంకన్న,మెప్మా జిల్లా కోఆర్డినేటర్ రమేష్ నాయక్, ఏడిఎంసి వసంత్ కుమార్, రేణుక, టిఎంసి శ్వేత, సి ఓ లు సువర్ణ, ఉమారాణి, పిల్లలమర్రి ఐకెపి నిర్వాహకులు కాంసెట్టి సోమమ్మ, బట్టు లక్ష్మి, హేమలత, ఆర్ పి కోట్ల మంజుల, ఐకెపి నిర్వాహకులు రాయిని గూడెం 1 ఎల్గూరి వినోద జ్యోతి, సునిత, ఆర్పి నామ శిరీష, ఐకెపి నిర్వాహకులు రాయినిగూడెం2 , డి గౌతమి, టి కోటమ్మ, నాగమ్మ, అలివేలు, జె నాగమ్మ, ఆర్ ధనలక్ష్మి, కె మంగమ్మ, ఎస్ కె పణిమ, ఎం రమణ, పి పద్మ, ఐకెపి కమిటీ నిర్వాహకులు బిబి గూడెం స్వప్న, నాగమణి కోటమ్మ, కాసింపేట కమిటీ నిర్వాహకులు జానమ్మ, ఎండి నసీఫా సునీత వెంకమ్మ, ఆర్పి సౌదోజు వసంత, ఎస్.కె తమాబా, దాసాయిగూడెం కమిటీ నిర్వాహకులు పి శిరీష, జీ నిర్మల, శాంతమ్మ, ఆర్పి సైదమ్మ, జై పద్మ,అనిత ఆర్పి సునీత, గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకుపల్లి ఎల్లయ్య, ఎస్.కె షాకేర, కె నాగమణి, ఆర్ లక్ష్మమ్మ, బానోతు భద్రమ్మ, బానోతు శాంతి, భూక్య బుజ్జి, ఆర్పి ఎల్లోరా, ఎం లక్ష్మి, ఆర్పీలు సంధ్యారాణి, కవిత, కోట్ల మంజుల, రైతులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మృతి విచారకరం

### మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

ఊట్కూర్, ఏప్రిల్ 7 ( విజన్ ఆంధ్ర) బీఆర్ ఎస్ సీనియర్ నాయకుడు బిజ్వార్ ఉపాధ్యక్షుడు గుయ్యల వెంకటరెడ్డి మృతికి పార్టీకి తీరనిలోటని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. మంగళవారం ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామ వి ఆర్ ఎస్ ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి మృతి చెందడంతో ఆయన పార్తివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకట్ రెడ్డి పార్టీ చేపడుతున్న వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారని విచారం వ్యక్తం చేశారు. మృతి చెందిన వెంకట్ రెడ్డి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటానని హామీఇచ్చారు. సీనియర్ నాయకుడు వెంకట్ రెడ్డి ఆశయ సాధనకు పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి అరవింద్ కుమార్, నాయకులు వెంకటేష్ గౌడ్ శివారెడ్డి జుట్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా మిల్లర్లు సి ఎం ఆర్ బియ్యం ఇవ్వాలి

### అదనపు కలెక్టర్ శ్రీను




నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర) రైస్ మిల్లర్లు నిర్ణీత గడువు లోపు సిఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి సమర్పించా లని అదనపు కలెక్టర్ (రెవె న్యూ) శ్రీను ఆదేశించారు. మంగళవారం వీసీ హాల్ లో అదనపు కలెక్టర్ డిఎం సిఎస్సి, రైస్ మిల్లర్లందరితో, డిటి సిఎస్సితో సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ 20 25-26 కోసం సిఎంఆర్ డెలివరీలపై సమీక్ష నిర్వహించా రు. సమావేశంలో రబీ 20 25-26 కోసం వరిని కేటా యించడానికి బ్యాంక్ గ్యారెం టీలు, ఒప్పందాలను సమర్పించాలని అలాగే మిగిలిపో యిన గోనె సంచులను వెంట నే తిరిగి ఇవ్వాలని ఆదేశాలు జారీ అయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎం సివిల్ సప్లై సైదులు, సివిల్ సప్లై అధికారి బాల్ రాజ్, రైస్ మిల్లర్లు, తదిత రులు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు... కలెక్టర్ బడుగు చంద్రశేఖర్

### ధాన్యం సేకరణపై సమస్యలుంటే జిల్లా కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 9963407064కు తెలియచేయండి

శాలిగౌరారం, ఏప్రిల్ 7,(విజన్ ఆంధ్ర)ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ హెచ్చరించారు.మంగళవారం రోజు నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీతో కలిసి ప్రారంభించారు. బైరవుని బండలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభించారు.అనంతరం జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ....జిల్లాలో ఈ రబీ సీజన్ లో 408 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ సవ్యంగా జరిగేందుకుగాను తనతోపాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, సంబంధిత తహసిల్దార్లు, పౌరసరఫరాల అధికారులు నిరంతరం ధాన్యం సేకరణను పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు.దాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు లేదా ధాన్యం దిగుమతి చేసుకునే మిల్లర్లు రైతులను ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ధాన్యం సేకరణ పై సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, వదంతులను నమ్మవద్దని ఆయన కోరారు. రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు ధాన్యంలో తేమ, తాలు,తరుగు ఉండకుండా ధాన్యాన్ని తూర్పారబట్టి తీసుకురావాలని కోరారు.అన్ని కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేశామని, టార్పాలిన్లు ,తూర్పారబట్టే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు ఉన్నాయని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మిల్లర్లు,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు ఇబ్బందులు కల్పించినట్లయితే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9963407064 కు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, శాలిగౌరారం సర్పంచ్ గుజిలాల్ శేఖర్ బాబు, ప్యాక్స్ సీఈవో నిమ్మల ఆంజనేయులు,మండల నాయకులు కందాల సమరం రెడ్డి, ధనుంజయ్, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పదోన్నతి బాధ్యత పెంచు తుంది: జిల్లా ఎస్పీ వినీత్

నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర) ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలు అందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవం, మర్యాదలు మరింత పెరుగుతాయని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పేర్కొన్నారు. పోలీసు సేవలు కేవలం విధి నిర్వర్తనకే పరిమితం కాకుం డా ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించే విధంగా ఉండా లని ఆయన అన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్య క్రమంలో, డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డు బ్యూరో లో మహిళా కానిస్టేబుల్గా విధులు నిర్వ హిస్తున్న శ్రీదేవి ఇటీవల హెడ్ కానిస్టేబుల్గా పదోన్నతి పొందిన సందర్భంగా, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆమెను అభినందించారు. ఈ సంద ర్భంగా ఎస్పీ తన చేతుల మీదుగా శ్రీదేవికి హెడ్ కానిస్టే బుల్ హోదాకు సంబంధిం చిన పట్టీలు అలంకరించి శుభాకాంక్షలు తెలియజేశా రు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతి అనేది కేవలం ఉద్యోగంలో ఉన్నత స్థానానికి ఎదగడమే కాకుండా, బాధ్యతలు మరిం త పెరగడానికి సూచిక అని తెలిపారు. పదోన్నతి పొందిన ప్రతి పోలీస్ సిబ్బంది తమ బాధ్యతలను సమర్ధవంతం గా నిర్వహిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు.పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి బాధితు డిని సానుభూతితో వినడం, వారికి తక్షణ సహాయం అందించడం, న్యాయం జరిగే లా కృషి చేయడం పోలీస్ సిబ్బంది ప్రధాన కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళలు, పిల్ల లు, నిరుపేదలు వంటి బల హీన వర్గాలకు పోలీసులు అండగా నిలవాలని సూచిం చారు.అలాగే, శాఖలో క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభా వం వంటి విలువలను పాటి స్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబె ట్టుకోవాలని ఎస్పీ పేర్కొన్నా రు. విధి నిర్వహణలో ఉత్త మ పనితీరు కనబరిస్తే మరి న్ని అవకాశాలు, గుర్తింపు లభిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీ ఆర్ బి డిఎస్పీ మహేష్, డిసిఆర్ బి ఎస్సై సునీత, కార్యాల య సిబ్బంది పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళన గోడ ప్రతి ఆవిష్కరణ.....



కరీంనగర్(విజన్ ఆంధ్ర) మార్చ్ 07..తిమ్మాపూర్ మండలం పర్లపల్లి ఉప మండలం నల్లగొండ శ్రీ సీతారామ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ప్రాంగణంలో ఈనెల 11న జరగబోయే హిందూ సమ్మేళన గోడ ప్రతిని మంగళవారం సాయంత్రం ఆవిష్కరించారు. సామాజిక సమరత తెలంగాణ ప్రాంత సభ్యులు పుల్లూరి రామారావు , శ్రీ సీతారామ లక్ష్మీనరసింహస్వామి హిందూ సమ్మేళన నిర్వహణ సమితి బాధ్యులు హిందూ సమ్మేళన పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. 11న శ్రీ సీతారామ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ప్రాంగణంలో తలపెట్టిన హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. దేశానికి ఆత్మ హిందూ ధర్మం మని , హిందూ సంస్కృతి, హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్యపరచడానికే హిందూ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. , హిందువులు ఎదుర్కొంటున్న అనేకసవాళ్లనుపరిష్కరించుకోవడానికి ఐక్యమత్యంతో ముందు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి హిందువులో ఆత్మవిశ్వాసాన్ని, ఐకమత్యాన్ని నింపడం, దేవాలయ వ్యవస్థ పటిష్టం చేయడం, సమాజంలో సామాజిక సమరతను నిర్మాణం చేయడం, కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడం, స్వదేశీ వస్తువుల వాడకాన్ని ప్రోత్సహించడం, జాతీయ భావాన్ని పెంపొదించడం కోసం హిందూ సమాజం ఐక్యతతో ముందు కొనసాగేలా చేయడమే హిందూ సమ్మేళన ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరత తెలంగాణ ప్రాంత సభ్యులు పుల్లూరి రామారావు, హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు బోనాల మోహన్ ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ , చింతం శ్రీనివాస్ , తిరుపతి రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్ , ఓదెలు లతో పాటు ముఖ్య అతిథులుగా, నల్లగొండ గ్రామ సర్పంచ్ జినుక మారత్, పర్లపల్లి గ్రామ సర్పంచ్ సూరం స్వప్నమహేందర్ రెడ్డి, మట్టపల్లి గ్రామ సర్పంచ్ గాండ్ల శ్రీనివాస్ , మల్లాపూర్ గ్రామ సర్పంచ్ మామిడి మమత సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పోటీ ప్రపంచంలో "కంప్యూటర్ పరిజ్ఞానం" ఎంతో అవసరం...- ఎంపీ "చామల కిరణ్ కుమార్ రెడ్డి"



శాలిగౌరారం, ఏప్రిల్ 7, (విజన్ ఆంధ్ర) : ప్రస్తుత పోటీ ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజు తుంగతుర్తి శాసనసభ్యుడు మందుల సామెల్ , నల్లగొండ జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ లతో కలిసి శాలిగౌరారం మండలంలోని బైరవుని బండ, పెర్కకొండారం గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పెరిక కొండారం గ్రామంలో పార్లమెంటు సభ్యుడు, జిల్లా కలెక్టర్ 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును , 7 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఎస్సి కమ్యూనిటీ హాల్ ను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 4 లక్షల రూపాయల వ్యయంతో ఆధునికరించిన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. అనంతరం జిల్లా పరిషత్తు హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ....ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు పోటీని తట్టుకొని నిలబడేందుకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని సంపాదించాలని, విద్యార్థులకు తలెత్తే సందేహాలను ఉపాధ్యాయుల ద్వారా, గూగుల్ ద్వారా నివృత్తి చేసుకోవాలని, అందుకు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.



**అనంతరం కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ...** అభివృద్ధి, సంక్షేమ పథకాలు జోడెద్ల లాంటివని, వాటి ఫలితాలు నిరుపేదలకు అందినప్పుడే సద్వినియోగం అవుతాయని అన్నారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వివిధ అభివృద్ధి ,సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతున్నదని, వాటన్నిటిని ఉపయోగించుకోవాలని కోరారు. బాలవికాస్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్లు అందించడం అభినందనీయమని అన్నారు.రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రానున్నందున, విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని మరింత పెంపొందించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డిఓ వై అశోక్ రెడ్డి, డిఆర్డిఓ పిడి శేఖర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈఈ గిరిధర్ , తహసిల్దార్ బిట్ల వరప్రసాద్, ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, మండల విద్యాధికారి సైదులు, కందాల సమరం రెడ్డి, పాదూరి శంకర్ రెడ్డి, భూపతి అంజయ్య,సర్పంచ్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో పేదల ఆరోగ్యానికి భరోసా

**- ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

**- 268 మంది లబ్ధిదారులకు రూ.75.40 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



ఖమ్మం, ఏప్రిల్ 7 ( విజన్ ఆంధ్ర ) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల ఆరోగ్యానికి భరోసా లభిస్తోందని, పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదలను ఆదుకునేందుకు తన సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మంగళవారం ఖమ్మం లోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. పలు మండలాలకు చెందిన 268మందికి రూ. 75.40 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి తదితరులతో కలిసి ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ.. ఆరోగ్య భద్రతలో ముందుంటూ పేదలకు అండగా నిలుస్తోశీదని చెప్పారు. ఈ సందర్భంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు పొందిన లబ్ధిదారులంతా.. ఎంపీ రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో.. వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, పలువురు సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి అంతర్జాతీయ భాగస్వామ్యం కీలకం - మేయర్ గుండు సుధారాణి

**- కేఎఫ్‌డబ్ల్యూ ప్రతినిధులతో దృశ్య మాధ్యమ సమీక్షా సమావేశం**

**- యూజీడి ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి**



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07 ( విజన్ ఆంధ్ర ) : గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి అంతర్జాతీయ భాగస్వామ్యం అత్యంత కీలకమని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.జర్మనీ దేశానికి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ సంస్థ ప్రతినిధులతో మంగళవారం గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన దృశ్య మాధ్యమ సమీక్షా సమావేశంలో మేయర్, హన్మకొండ జిల్లా కలెక్టర్/జీడబ్ల్యూఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్‌తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడి) ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను అధికారులు దృశ్యరూప ప్రదర్శన ద్వారా కేఎఫ్‌డబ్ల్యూ ప్రతినిధులకు వివరించారు.మేయర్ మాట్లాడుతూ, వరంగల్ నగరం కాకతీయుల వైభవాన్ని ప్రతిబింబించే చారిత్రక ప్రాధాన్యత కలిగిన నగరమని, తెలంగాణలో హైదరాబాద్ తర్వాత రెండవ అతిపెద్ద నగరంగా వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. నగరాన్ని శుభ్రమైన, సుస్థిర నగరంగా తీర్చిదిద్దేందుకు ఆధునిక మౌలిక వసతుల విస్తరణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టితో వరంగల్ నగర అభివృద్ధికి అపారమైన నిధులు కేటాయిస్తూ, నగరాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్నారని మేయర్ పేర్కొన్నారు. ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు స్టామ్ వాటర్ డ్రైన్ ప్రాజెక్టులకు రూ. 5,725.40 కోట్ల నిధులు మంజూరు చేయడం ఆయన సంకల్పానికి నిదర్శమని తెలిపారు.యూజీడి ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తి అయి, త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయని మేయర్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టు నగర పారిశుధ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.అంతర్జాతీయ స్థాయి సంస్థ అయిన కేఎఫ్‌డబ్ల్యూ సహకారంతో యూజీడి ప్రాజెక్టును సమర్థవంతంగా అమలు చేయగలమని, వారి సాంకేతిక పరిజ్ఞానం మరియు అనుభవం నగరాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు.హన్మకొండ జిల్లా కలెక్టర్/జీడబ్ల్యూఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ, యూజీడి ప్రాజెక్టు విజయవంతమైన అమలుకు శాఖల మధ్య సమన్వయం కీలకమని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. కేఎఫ్‌డబ్ల్యూ బృందం అందించిన సూచనలు ప్రాజెక్టు నాణ్యతను మరింత మెరుగుపరచడంలో సహాయపడతాయని పేర్కొన్నారు.కేఎఫ్‌డబ్ల్యూ ప్రతినిధులు మాట్లాడుతూ, యూజీడి ప్రాజెక్టుపై సమగ్రంగా వివరాలు అందించారని, రాబోయే రోజుల్లో మరిన్ని సాంకేతిక అంశాలను పరిశీలించి అవసరమైన సూచనలు అందిస్తామని తెలిపారు.అనంతరం కేఎఫ్‌డబ్ల్యూ ప్రతినిధుల బృందాన్ని మేయర్ కలెక్టర్ లు శాలువాలు, పూల మొక్కలతో సత్కరించి నగర కీర్తిని చాటే కాకతీయ కళా తోరణాలతో కూడిన ప్రతిమలను బహుకరించారు. ఈ కార్యక్రమం లో కే ఎఫ్ డబ్ల్యూ ప్రతినిధులు పరిమల్, రుచి, నితిన్ తో పాటు ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్ రావు సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి సి హెచ్ ఓ రమేష్ ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి సమ్మయ్య (అడ్మిన్) బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లోత్తొర్రె గ్రామంలో సూచిక బోర్డుల ఏర్పాటు



జన్నారం, ఏప్రిల్ 07 (విజన్ ఆంధ్ర) : లోతొర్రె గ్రామ పరిధిలో సర్పంచ్ బోడ శంకర్ నాయక్ ఆధ్వర్యం లో సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. జన్నారం మండలంలోని లోతొర్రె గ్రామంలో కొత్తవారికి సౌల భ్యం కల్పించేందుకు మంగళవారం రోజున గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ బోడ శంకర్ నాయక్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సూ చిక బోర్డులు ఏర్పాటు ములంగా గ్రామానికి వచ్చే కొత్త వారికి అలాగే ఉన్నతాధికారులు గాని ఆత్యవ సర సేవల కోసం వచ్చే అంబులెన్స్, పోలీసు సిబ్బం దికి కూడా ఇవి ఉపయోగకరంగా ఉంటాయని తె లిపారు.

# న్యాయం చేయమంటే దాడులు చేస్తున్నారు..

**- బాధితుడు నెల్లూరి రామ కృష్ణ ఆవేదన**



ఖమ్మం, ఏప్రిల్ 7 ( విజన్ ఆంధ్ర) : ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో గల రాజేశ్వరపురం గ్రామానికి చెందిన నెల్లూరీ రామకృష్ణ - వాణి దంపతులకు సంబంధించి రాజేశ్వరపురం రెవిన్యూ గ్రామంలో 346 సర్వే నంబర్ నందు 5 ఎకరాల 10 గుంటల వ్యవసాయ భూమి కలదు. ఇఫ్వ: 30/12/2025న ఎడి ఖమ్మం 346, 347, 378, 379 సర్వే నెంబర్లకు సంబంధించి సర్వే నిర్వహించి ఉమ్మడి సరిహద్దు రాయినీ సర్వే ద్వారా పాతించారు. మరుసటి రోజు అనగా 31/12/2025న పై సర్వే నంబర్లలో గల 378, 379 సర్వే నెంబర్లకు చెందిన రైతులు సర్వే చేసి పాతిన ఉమ్మడి సరిహద్దు రాయిని అక్రమంగా తొలగించారు. దీనిపైన నేను అనగా నెల్లూరి వాణి ఈ సమస్యపై నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ నందు అక్రమంగా రాయి పీకిన నలుగురిపై ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపైన పోలీసులు విచారణ చేసి ది. 26/03/2026న ఎఫ్ఐఆర్ కేసు నమోదు చేశారు. అక్రమంగా పీకిన సరిహద్దు రాయిని మళ్లీ ఏర్పాటు చేయించాల్సిందిగా పోలీసు వారిని కోరగా పోలీస్ శాఖకు సంబంధం లేదు రెవిన్యూ వారిని సంప్రదించాలని సూచించారు. 06.04.3026 రోజున నేలకొండపల్లి ఎస్సై సంతోష్ మా సరిహద్దు రాయి సమస్యను పరిష్కరిస్తానని తెలిపి చేను వద్దకు ఇద్దరు పెద్దమనుషులను తీసుకొని రమ్మన్నారు. అక్కడకు వెళ్లిన తర్వాత ఎడి ఖమ్మం నిర్వహించిన సర్వేకు విరుద్ధంగా ప్రభుత్వ స్థలానికి చెందిన డొంక ప్రదేశాన్ని ఆక్రమించుకున్న రైతుకు మేలు జరిగేలా.. నాకు అన్యాయం చేసేలా.. నా వ్యవసాయ భూములోనే గల పొలం స్థలాన్ని దారికి ఇవ్వమని ఇబ్బంది పెట్టారు.ఈ విషయాన్ని మేము వ్యతిరేకించాం.. మా భూమి మేము ఎందుకు ఇస్తాము.. ఇది మా సొంత భూమి అని ఎస్ఐకి చెప్పి ఇంటికి వెళ్ళిపోయాం. ఈరోజు అనగా ది. 7/4/2026న మంగళవారం రోజున ప్రభుత్వ డొంక ప్రదేశాన్ని ఆక్రమించిన యలముడి శేఖర్ (సర్వేనెంబర్ 379), పోలంపల్లి ఉపేందర్ (సర్వేనెంబర్ 378), వీరికి అనుకూలంగా ఉన్న పెద్దమనుషులలో జటావ్లి వెంకన్న మళ్లీ ఈరోజు పంచాయతీకి రావాలని స్థానిక పంచాయతీ కార్యాలయానికి సర్పంచ్ దండా రంగయ్య సమక్షంలో పిలిపించారు. ఈ విషయంపై నేను, నా భార్య ఇద్దరం కలిసి గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు వెళ్లాం. ఎడి ఖమ్మం సర్వే ప్రకారం కుదరదు, అది తప్పు అని వారే సొంతంగా నిర్ణయిస్తూ మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేసేలా నీ వ్యవసాయ భూమికి ఎలా వెళ్తావు నీ సంగతి చూస్తా నీ అంత చూస్తా అంటూ బెదిరింపులకు పాల్పడి మాపై (నేను, నా భార్య) దాడులు చేశారు. మా కుటుంబంలో నేను, మా నాన్న, మా తమ్ముడు వికలాంగులం అవ్వడంతో సమాజంలో వెనుకబడి ఉండడం చేత మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు. నన్ను ఒంటరిగా రమ్మని చెప్పడంతో నేను నా భార్యని తీసుకొని వెళ్ళాను. తీరా అక్కడికి వెళ్లేసరికి అవతల వైపు వ్యక్తులకు సంబంధించి 30 మంది దాకా వత్తాసుగా వచ్చారు. వీరందరూ కలిసి మమ్మల్ని బలవంతంగా ఒప్పందానికి ఒప్పుకోవాలి అంటూ అసభ్యకరమైన పదజాలం వాడుతూ నన్ను, నా భార్యను కొడుతూ ఇష్టానుసారంగా దౌర్జన్యం చేశారు. నన్ను చంపుతాను అంటూ బెదిరింపులకు పాల్పడుతూ మీది మీదికి వచ్చారు. ఈ విషయాలన్నీ పరిగణలోకి తీసుకొని ఎడి ఖమ్మం నిర్వహించిన సర్వే ప్రకారంగా క్షేత్రస్థాయిలో ఉండేలా చూస్తూ మాపై దాడి చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, మాకు వీరందరినీ నుంచి ప్రాణహాని ఉందని, వెంటనే మాకు ప్రాణ రక్షణ కల్పించాలని మీడియా ద్వారా కోరుతున్నామన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు..



చింతకాని ఏప్రిల్ 7 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర లో మంగళవారం నాడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం వేడుకలను డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యము పట్ల మంచి అవగాహన కల్గి యుండాలని ప్రపంచ ఆరోగ్య దినోత్సవం థీమ్ నా ఆరోగ్యం-నా హక్కుఅని ప్రతీ ఒక్కరూ ఈ నినాదంతో అందరికీ అవసరమైన ఆరోగ్య సేవలు, విద్య సమాచారం, అలాగే సురక్షితమైన త్రాగు నీరు స్వచ్ఛమైన గాలి, మంచి పోషకాహారం, నాణ్యమైన నివాసం మంచి పర్యావరణ పరిస్థితులు, వివక్షత నుండి స్వేచ్ఛను పొందడం కోసం ప్రతీ ఒక్కరికీ ప్రాథమిక హక్కు వాటి కొరకై ఈ నినాదం నొక్కి చెపుతుందన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రస్తుత వేసవి కాలంలో ఎండలు ఎక్కువగా ఉన్నందున ఎండబారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే చింతకాని గ్రామంలో ఊరు వాడ తిరుగుతూ ప్రజలకు అవగాహన కలిగిస్తూ పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సూపర్వైజర్లు కృష్ణారావు ల్యాబ్ అసిస్టెంట్లు, ఏ.ఎన్. ఎమ్ లు ఆశ వర్కర్లు ఆరోగ్య మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించాలి బీసీ సంఘాల డిమాండ్



సిద్దిపేట, విజన్ఆంధ్ర , ఏప్రిల్ 7: ఈ నెల ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని అధికారికంగా, ఘనంగా నిర్వహించాలని సిద్దిపేట జిల్లా బీసీ కుల సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నేడు సిద్దిపేట కలెక్టరేట్‌లోని బీసీ వెల్ఫేర్ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ అధికారి సయ్యద్ రఫీతో కలిసి పలువురు నాయకులు వినతిపత్రం సమర్పించారు.జయంతి కార్యక్రమాన్ని కేవలం సంప్రదాయ పద్ధతిలో కాకుండా, మహాత్మా పూలే జీవిత స్ఫూర్తి, ఆలోచనలు, ఆశయాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసే విధంగా నిర్వహించాలని వారు కోరారు. జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థలు, బీసీ సంఘాల నాయకులను భాగస్వామ్యం చేసి అధికార యంత్రాంగం సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సామాజిక ప్రజాస్వామిక సమాఖ్య చైర్మన్ పోచబోయిన శ్రీహరి యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కంకటి నవీన్ గౌడ్, వీరశైవ బలిజ లింగాయత్ సమాజ అధ్యక్షుడు ఆకుల ప్రశాంత్, బోయ సంఘం రాష్ట్ర నాయకుడు బోయ రాములు, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మామిండ్ల ఐలయ్య యాదవ్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోరే ఎల్లయ్య, మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి ఆకుల బాలయ్య, బట్రాజు సంఘం రాష్ట్ర నాయకుడు రామరాజు బట్టు, నాయీబ్రాహ్మణ సంఘ నాయకుడు కొత్వాల్ నరేందర్, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకుడు మురళీకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు నారోజు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సమస్యలుతలెత్తకుండా చూడండి.



ఊట్కూర్, ఏప్రిల్ 7 ( విజన్ ఆంధ్ర) : గ్రామాల్లో వేసవి కాలంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండి పరిష్కరించాలని ఊట్కూర్ ఎంపీడీవో కొండన్న అన్నారు. మంగళవారం ఊట్కూర్ ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించి ఇంటి టాక్స్ లు వసూలు చేయాలనిఅన్నారు. వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి విద్యుత్ సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. నర్సరీలో మొక్కలు ఏపుగా పెరిగే విధంగా చూస్తూ ఉపాధి హామీ పనులు వేగవంతంగా చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టే వివిధ పనులపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పని ప్రదేశంలో కూలీలకు నిబంధనల ప్రకారం వసతులు కల్పిస్తూ నర్సరీల్లో చలువ పందిర్లు వేయాలనిఅన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పకడ్బందీగా చేపడుతూ ఆయా గ్రామాల్లో వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది బాధ్యతగా పనిచేస్తూ ప్రభుత్వం చేపడుతున్న వివిధ పథకాలు పారదర్శకంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎం పి ఓ బాలాజీ, ఉపాధి హామీ ఎపిఓ లక్ష్మీరెడ్డి, ఈసీ మహిపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ ఓఎస్‌డిగా వెంకట్రామ్ రెడ్డి



వరంగల్,ఏప్రిల్7 : కాకతీయ విశ్వవిద్యాలయ ఆఫీసర్ అన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్డీ)గా, భౌతికశాస్త్ర విభాగ ఆచార్యులు ప్రొఫెసర్ బి. వెంకట్రామిరెడ్డి నియమితులయ్యారు. ఒక సంవత్సర కాలానికి నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డిని పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు అభినందించారు. ప్రస్తుతం వెంకట్రామిరెడ్డి టీజీఎడ్‌సెట్ కన్వీనర్‌గా కూడా వ్యవహరిస్తున్నారు.

# ఆన్లైన్ ఇసుక విధానంపై ట్రాక్టర్ యూనియన్ ఆందోళన ఎమ్మెల్యే కోవ లక్ష్మికి వినతి పత్రం అందజేత



విజన్ ఆంధ్ర ఆసిఫాబాద్ ఏప్రిల్:07 ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోవ లక్ష్మికి ట్రాక్టర్ యూనియన్ సభ్యులు తమ సమస్యను వివరించారు. ఇంతకుముందు రూ.1400 డీడీ తీసుకుని ఇసుక రవాణా నిర్వహించుకునే విధానం అమల్లో ఉండేదని,అయితే ప్రస్తుతం ప్రభుత్వం ఆన్లైన్ విధానం ద్వారా మాత్రమే ఇసుక తవ్వకం, రవాణా చేయాలని ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ట్రాక్టర్ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ, ఆన్లైన్ విధానం ప్రాక్టికల్గా సరిగా పనిచేయడం లేదని, గ్రామీణ ప్రాంతాల్లో నెట్వర్క్ సమస్యలు, సాంకేతిక సమస్యల వల్ల ఇబ్బందులు పెరుగుతున్నాయని చెప్పారు. దీంతో తమ ఉపాధి దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పాత డీడీ విధానాన్ని కొనసాగించాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మిని కోరారు.కొత్త విధానం వల్ల సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఇసుక రవాణాను తాత్కాలికంగా నిలిపివేస్తామని ట్రాక్టర్ యూనియన్ హెచ్చరించింది. ఎమ్మెల్యే స్పందించి,ట్రాక్టర్ యూనియన్ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.

# నాయి బ్రాహ్మణ హక్కుల పరిరక్షణ కొరకై ఎం ఆర్ ఓ కు వినతి పత్రం అందజేత.

**- జూలూరుపాడు నాయి బ్రాహ్మణ సేవా సంఘం.**



జూలూరుపాడు ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కడియాల సత్యనారాయణ ఆదేశాల మేరకు ఈ రోజు జూలూరుపాడు మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షుడు కడియాల శీను ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణ సేవ సంఘం హక్కుల పరిరక్షణ కోసం ఎమ్మార్వో కు వినతి పత్రం అందించడం జరిగింది. కార్యక్రమం లో వైరా నియోజకవర్గ ఇన్చార్జి మాడుగుల నాగరాజు,కో కన్వీనర్ కడియాల పుల్లయ్య, వల్లోజి రమేష్,కడియాల మణి,మండల కార్యదర్శి పెద్దారపు కృష్ణార్జున్, ఉపాధ్యక్షుడు మాడుగుల నరేష్, మార్కాపూర్ రాంబాబు, వల్లోజి నాగరాజు, ఉప్పెర్ల నరసింహారావు, కడియాల దయాకర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను ఆకస్మిక తనిఖీచేసిన జిల్లా కలెక్టర్

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07 ( విజన్ ఆంధ్ర ) : హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మంగళవారం హన్మకొండలోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను ఆకస్మికంగా సందర్శించి, ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను సమగ్రంగా పరిశీలించారు. మొదటగా ఓపీ కౌంటర్ల వద్ద సేవల పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, రిజిస్టర్ల నిర్వహణపై సమీక్ష చేశారు. అనంతరం ఫార్మసీని తనిఖీ చేసి, ఔషధాల నిల్వలు, పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా లేబర్ రూమ్, వార్డులు మరియు ఇతర విభాగాలను సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. కొన్ని వార్డుల్లో స్వల్పంగా శుభ్రత లోపం గమనించిన కలెక్టర్, వెంటనే శుభ్రత ప్రమాణాలను మెరుగుపరచాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు.వైద్య సేవల అమలు విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్, రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న సేవలపై అభిప్రాయాలను సేకరించారు. వైద్య సిబ్బంది విధులకు సమయానికి హాజరు కావడంతో పాటు, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు.ఆసుపత్రి క్యాంటీన్‌ను కూడా పరిశీలించిన కలెక్టర్, ఆహార పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా వంట నూనెను పునర్వినియోగం చేయవద్దని హెచ్చరించారు. మొత్తం ఆసుపత్రి నిర్వహణను మరింత సమర్థవంతంగా, శుభ్రతతో నిర్వహిస్తూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఆర్ఎంఓ డాక్టర్ మంజుల, డ్యూటీ డాక్టర్లు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజల్లో ఆరోగ్య స్పృహను పెంపొందించాలి - జడ్జి. దిలీప్ కకుమార్

**- న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం.**

భూపాలపల్లి జిల్లా 07 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) : గ్రామీణ ప్రాంత ప్రజల్లో ఆరోగ్యం పట్ల స్పృహను పెంపొందించాలని, వైద్యం తో పాటుగా నైతిక మద్దతును వారికీ అందించాలని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. ఆర్. దిలీప్ కుమార్ నాయక్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చెల్పూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మాట్లాడుతూ క్షేత్ర స్థాయిల్లో పనిచేసే ఆశ వర్కర్లు, ఏ.ఎన్.ఎం లు, హెల్త్ అసిస్టెంట్ లు ఆరోగ్యం చెడిపోయిన వారికీ వైద్య సేవలను అందించడంతో పాటుగా, వారికీ నైతిక మద్దతును ప్రకటించాలని సూచించారు. మానసిక ధైర్యంతో రోగి యొక్క జబ్బు సగం నయం అవుతుందని పేర్కొన్నారు. ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహనా పెంచినప్పుడు,



ఎవరికీ వారు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించినప్పుడు ఆరోగ్య భారతం నిర్మితం అవుతుందని జడ్జి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మధుసూదన్, గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆకుల రాములు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ పుప్పాల శ్రీనివాస్, కంప అక్షయ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, పి.హెచ్.సి వైద్యులు డాక్టర్ స్వాతి, న్యాయవాదులు మంగళంపల్లి రాజ్ కుమార్, దుప్పటి ప్రవీణ్, గ్రామ సర్పంచ్ రజిత తదితరులు పాల్గొన్నారు.



## తహసిల్దార్ పి లక్ష్మి రాజయ్యను సన్మానించిన. మస్జిద్

భూపాలపల్లి జిల్లా 07 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) : భూపాలపల్లి మండల నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన తాసిల్దార్ పి లక్ష్మీ రాజయ్య . భూపాలపల్లి జామ మస్జిద్ అబ్బాసీయా మస్జిద్ కమిటీ సభ్యులు శాలువా,బొకేతో శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో మజీద్ అధ్యక్షులు మొహమ్మద్ హబీబుద్దీన్, ఉపాధ్యక్షులు అబ్దుల్ హఫీజ్, మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు మొహమ్మద్ ఇర్ఫాన్, కమిటీ సభ్యులు అబ్దుల్ కలాం తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ హ్యాకథాన్‌లో గ్రాండ్ ప్రైజ్ విన్నర్ - కిట్స్ వరంగల్ విద్యార్థి పావుశెట్టి యశ్వంత్ కృష్ణ

***- విద్యార్థిని అభినందించిన కెప్టెన్ లక్ష్మీకాంతరావు***

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07 ( విజన్ ఆంధ్ర ) : ఇటీవల మార్చి 2026వ సంవత్సరంన ప్రపంచవ్యాప్తంగా " టేస్ట్ స్ప్రైట్ " హ్యాకథాన్ జరిగిన కాంపిటీషన్లో ఇండియా నుండి యశ్వంత్ కృష్ణ విన్నర్‌గా నిలిచాడు. కిట్స్ వరంగల్‌కు చెందిన పావుశెట్టి యశ్వంత్ కృష్ణ ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ " టేస్ట్ స్ప్రైట్ "ఇంటర్నేషనల్ హ్యాకథాన్‌లో గ్రాండ్ ప్రైజ్ (1వ బహుమతి) నగదు బహుమతితో 1500 యు ఎస్ డాలర్లు (1.4 లక్షల రూపాయలు) గెలుచుకున్నారు అని ఫార్మర్ రాజ్య సభ ఎం.పి., కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు సగర్వంగా తెలిపారు. భారత్ నుంచి ఎంపికైన ఏకైక విద్యార్థి కిట్స్ విద్యార్థి కావడం గొప్ప గర్వకారణం అన్నారు, ఇంటర్నేషనల్ హ్యాకథాన్ లో గ్రాండ్ ప్రైజ్ (1వ బహుమతి) గెలుచుకున్న యశ్వంత్ కృష్ణ ను అభినందించినారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే & కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రెటరీ, వి. సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ ఇదే కాకుండా యశ్వంత్ కృష్ణ పలు విజాయాలను సోంతం చేసుకున్నారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో జనవరి 2025వ సంవత్సరంలో జరిగిన హైపర్మోడ్ నాలెడ్జ్ గ్రాఫ్, ఏఐ ఛాలెంజ్ ఇంటర్నెషనల్ హ్యాకథాన్ ప్రపంచవ్యాప్తంగా 533 మంది పాల్గొనగా మొదటి బహుమతిని యశ్వంత్ కృష్ణ, ఈశా ల జోడి విజేతగా నిలిచింది. ఫిబ్రవరి 25 సంవత్సరంలో ప్రఖ్యాత " ఐబీఎం " కంపెనీ హ్యాకథాన్ నిర్వహించగా ప్రపంచ వ్యాప్తంగా 1900 మంది పాల్గొనగా ఇండియా నుండి యశ్వంత్ కృష్ణకు ప్రథమ బహుమతి లభించింది. జూన్ 2025 సవరం ప్రఖ్యాత " అడోబ్ " కంపెనీ కి ప్రాజెక్టు సెలెక్ట్ కావడం జరిగింది. నవంబర్ 25



సంవత్సరంలో " ఓపస్ కంపెనీ" ఏఐ జెనసిస్ హ్యాకథాన్ నిర్వహించగా ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుండి 5000 మంది పాల్గొనగా తృతీయ బహుమతి లభించింది. జనవరి 2026వ సంవత్సరం " వెబ్ - 3" వారు హ్యాకథాన్ నిర్వహించగా ప్రపంచవ్యాప్తంగా 2000 మంది పాల్గొనగా యశ్వంత్ కృష్ణకు ప్రథమ బహుమతిగా రావడం జరిగింది. ఇటీవల మార్చి 26వ సంవత్సరం ప్రఖ్యాత అడోబ్ కంపెనీకి మరోసారి రెండవ ప్రాజెక్ట్ కూడా ఎంపిక కావడం విశేషం అన్నారు.ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్య సభ ఎం.పి., కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు గారు, కోశాధికారి పి.నారాయణరెడ్డి గారు & హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే & కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రెటరీ, వి. సతీష్ కుమార్ గారు ఇతర మేనేజ్‌మెంట్ సభ్యులు మరియు ప్రిన్సిపాల్ ప్రొ.కె. అశోక రెడ్డి శుభాకాక్షలతో యశ్వంత్ ని అభినందించారు మరియు ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ .కె. అశోక రెడ్డి మాట్లాడుతూ యశ్వంత్ కృష్ణ సాధనను గుర్తించి మేము చాలా గర్విస్తున్నాము. మా కిట్స్ వరంగల్ సంస్థలో భాగంగా వారి విజయాన్ని జరుపుకుంటున్నాము. వారి కృషి, అంకితభావం మరియు వినూత్న ఆలోచనలు మా ఇన్‌స్టిట్యూట్ పెంపొందించే అద్భుతమైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తాయి. ఈ విద్యార్థి సాధించిన ఘనత కిట్స్ వరంగల్‌కు గర్వకారణం కావడమే కాకుండా భవిష్యత్ తరాల ఆవిష్కర్తలకు పెద్ద కలలు కనడానికి మరియు భవిష్యత్ స్టార్టప్‌ల కోసం ఒక ప్రేరణగా కూడా ఉపయోగపడుతుంది అని తెలిపారు. కిట్స్ వరంగల్‌మరియు సెంటర్ ఫర్ ఐ స్క్వేర్ ఆరఈ తరపున, ఈ అద్భుతమైన విజయాలు సాధించిన యశ్వంత్, వారి తల్లిదండ్రులకు మేము హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము. వారి విజయానికి మేము చాలా గర్విస్తున్నాము మరియు కిట్స్ వరంగల్ , వారి డిపార్ట్‌మెంట్ యొక్కహెడ్ , అధ్యాపకులు మరియు ఇన్‌స్టిట్యూట్ సిబ్బంది నుండి తిరుగులేని మద్దతుకు కృతజ్ఞతలు. ఈ విజయం యశ్వంత్ అంకితభావం మరియు ప్రతిభను మాత్రమే కాకుండా మా ఇన్సిట్యూట్ అందించిన బలమైన, సహాయక పునాదిని కూడా ప్రతిబింబిస్తుంది అని తెలిపారు.ఈ సందర్భంగా ఎంపికైన తాజా అంతర్జాతీయ ఆవిష్కరణకు యశ్వంత్ కృష్ణను నిర్వాహణ సభ్యులు, వివిధ విభాగాల విభాగాధిపతులు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యం కోమల్ రెడ్డి, డీన్ లు, డీన్ అకాడెమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ డా యస్ నర్సింహారెడ్డి, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ - నెట్‌వర్క్ (సి ఎస్ ఎన్) హెడ్ & ప్రొఫెసర్, డాక్టర్ వి శంకర్ , ఐ స్క్వేర్ ఆరఈ హెడ్ & ప్రొఫెసర్ డాక్టర్ కె. రాజ నరేందర్ రెడ్డి, డాక్టర్ వి చంద్రశేఖర్ రావు ,యశ్వంత్ కృష్ణ తల్లిదండ్రులు, డాక్టర్ పావుశెట్టి శ్రీధర్, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, & పి.ఆర్. ఓ డాక్టర్ డి. ప్రభాకరా చారి, యశ్వంత్ ని శుభాకాక్షలతో అభినందించారు.

# గిరిజన ప్రాంతాల్లో ఉత్తమ వైద్య సేవలకు రాష్ట్ర స్థాయి గుర్తింపు

**- భద్రాద్రి కొత్తగూడెం టీవీవీపీ ఆసుపత్రులకు అత్యధిక అవార్డులు**

కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 08(విజన్ ఆంధ్ర) : 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రకటించిన అవార్డుల్లో గిరిజన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం విశిష్ట స్థానం సంపాదించింది. జిల్లా డీసీహెచ్ఎస్ డా. రవి బాబు పరిధిలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు అత్యధిక అవార్డులు సాధించడం విశేషం. గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన, సమయోచిత వైద్య సేవలు అందించడంలో చూపిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డులు లభించాయి. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా మంగళవారం అవార్డుల ప్రదానం హైదరాబాద్ లోని రవీంద్రభారతి లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యదర్శి క్రిస్టినా, కమిషనర్ ఫ్యామిలీ & హెల్త్ సంగీత, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్ , హైదరాబాద్ జిల్లా కలెక్టర్ మరియు ఆరోగ్య శాఖకు సంబంధించిన పలు విభాగాధిపతులు పాల్గొన్నారు. ఈ అవార్డులు అందుకున్న వారిలో సి హెచ్ సి పాల్వంచకు చెందిన డా. శైలేష్ కుమార్ (సిఎఎస్-ఆర్థో), డా. పి. రామ్ ప్రసాద్ (డి వై సీ ఎస్ -అనస్తీషియా), ఏరియా హాస్పిటల్ భద్రాచలం నుంచి డా. క్రపా విజయ్ (డి వై సి ఎస్ -పెడియాట్రిక్స్),



నర్సింగ్ ఆఫీసర్ కృష్ణవేణి, ఎ బి ఎ ఎస్ సేవలలో ఎ. వెంకట రావు (98%), అలాగే ల్యాబ్ సేవల విభాగంలో భద్రాచలం మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ కృష్ణ ఉన్నారు. ఏరియా హాస్పిటల్ మనుగూరు నుంచి నర్సింగ్ ఆఫీసర్ మానస , సీఎంఎస్ ఇంచార్జ్ ఫార్మాసిస్ట్ గ్రేడ్I ఏ. శారధ అవార్డులు అందుకున్నారు. అదనంగా భద్రాచలం, మనుగూరు, చర్ల వంటి గిరిజన ప్రాంతాల్లో ఉత్తమ సేవలు అందించినందుకు "బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇన్ ట్రైబల్ ఏరియా" విభాగంలో డీ సి హెచ్ ఎస్ డాక్టర్ జి రవి బాబు మూడు అవార్డులు ఆయా సూపరింటెండెంట్లు అయిన రామ కృష్ణ,గౌరీప్రసాద్, సాయి వర్ధన్ లతో కలిసి అందుకున్నారు.. జిల్లా టీవీవీపీ ఆసుపత్రులు ఇప్పటికే పలు సందర్భాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు పొందగా, ఈ అవార్డులు గిరిజన ప్రజలకు అందిస్తున్న ఉత్తమ వైద్య సేవలకు మరో గొప్ప గుర్తింపుగా నిలిచాయి.

# విద్య, వైద్యం, మౌలిక వసతులపై సమగ్ర తనిఖీలు

**- అశ్వరావుపేటలో జిల్లా కలెక్టర్ అంకిత్ పర్యటన**

కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 08(విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం విస్తృతంగా పర్యటించి పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రతిపాదిత యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థలాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, మౌలిక వసతులపై సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. మొదటగా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను పరిశీలించి వాటి నాణ్యతను సమీక్షించారు. డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ నిర్వహణను పరిశీలించి, నిల్వ ఉంచిన బెల్లం నాణ్యతపై సందేహం వ్యక్తం చేస్తూ సరఫరా వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే చింతపండు, కూరగాయల నాణ్యతను కూడా పరిశీలించి ఎల్లప్పుడూ తాజా, నాణ్యమైన ఆహారం మాత్రమే విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు వడ్డించే ఆహారాన్ని ముందుగా పూర్తిగా పరిశీలించిన తర్వాతే అందించాలని, ఇందుకు 8,9,10 వ తరగతి విద్యార్థులను కూడా ఆహార పరిశీలనలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. మెనూ ప్రకారం పోషకాహారం అందించడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని స్పష్టం చేశారు. తరగతి గదిలో 6 వ, 7వ తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, చికెన్ ఎన్ని సార్లు పెడుతున్నారు,ఆహార నాణ్యత, ఇతర సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం ఆహారం అందుతున్నదా అనే విషయంపై సిబ్బందిని ప్రశ్నించారు. గ్యాస్





సరఫరా, వంటశాల నిర్వహణ, పరిశుభ్రతపై వివరాలు తెలుసుకొని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సరిపడా నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. జిల్లాలో మెనూ పాటించని పరిస్థితులు తమ దృష్టికి వచ్చిందని అలాంటివి పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అనంతరం అశ్వరావుపేట ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్, ఔట్ పేషెంట్ విభాగం, వార్డులు, రక్త పరీక్ష కేంద్రం, మందుల నిల్వ గదులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, కొరత ఉంటే వెంటనే ఇండెంట్ చేయాలని సూచించారు. ఆరోగ్యశ్రీ సేవల విభాగాన్ని పరిశీలించి అర్హులైన ప్రతి రోగికి సమయానికి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్కానింగ్, ఎక్స్-రే విభాగాలను పరిశీలించిన సందర్భంగా సేవల్లో ఆలస్యం జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రేడియాలజీ టెక్నీషియన్‌ల కొరత ఉన్నట్లు తెలుసుకొని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఇన్ పేషెంట్ వార్డుల్లో రోగులకు అందించే ఆహారాన్ని పరిశీలించి,ఆహారం తయారు చేసే ప్రదేశాన్ని తనిఖీ చేశారు. ప్రభుత్వం ప్రతి రోగికి ఆహారం కోసం ఎంత నిధులు చెల్లిస్తున్నారని కాంట్రాక్టర్ను అడగగా 80 రూపాయలు చెల్లిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చెల్లించే నిధులకు అనుగుణంగా నాణ్యమైన ఆహారం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రోగులకు అందించాల్సిన పోషకాహారంలో అరటిపండ్లు, గుడ్లు కనిపించకపోవడాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి వచ్చే పేదవారికి ఆరోగ్యకరమైన పోషక విలువలతో కూడిన ఆహారం అందించడం కోసమే ప్రభుత్వం ఈ భోజనాన్ని అందిస్తుందని దానికి అనుగుణంగా ప్రతి రోగికి నాణ్యమైన పరిశుభ్రమైన ఆహారం అందించడం అధికారుల బాధ్యత అన్నారు. వైద్యశాఖ అధికారులు రోగులకు అందించే ఆహారం పై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, స్థలం విస్తీర్ణం, భౌగోళిక పరిస్థితులు, చేరువ మార్గాలు, మౌలిక వసతుల లభ్యత వంటి అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిర్మాణానికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించి పనులను త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించారు. ఈ తనిఖీలలో కలెక్టర్ వెంట తహసీల్దార్ కిషోర్, ఎంపీడీవో అప్పారావు, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఆర్ఎంఓ మౌనిక, ప్రధానోపాధ్యాయురాలు సంగీత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడం లో సాయి (ఎక్సలెంట్ ) పాఠశాల

- **ప్రశంసలు కురిపిస్తున్న మండల ప్రజలు.**
- **గురుకులం ల్లో 48 సీట్లు సాధించిన సాయి ఎక్సలెంట్ విద్యార్థులు.**
- **విద్యార్థులకు ప్రతిభతో పాటు క్రమశిక్షణ అవసరం .**
- **సాయి ఎక్సలెంట్ పాఠశాల డైరెక్టర్ జక్కుల శివ కుమారి.**

జూలూరుపాడు ఏప్రిల్ 08 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండలకేంద్రంలో ఉన్న సాయి ఎక్సలెంట్ పాఠశాలలో 2026 - 2027 వ విద్యా సంవత్సరంలో 5 వ తరగతి ప్రవేశానికి గురుకులం లో 50 మంది ప్రవేశ పరీక్ష రాయగా 48 మంది విద్యార్థులు అర్హత సాధించడం హర్షించదగ్గ విషయం అని సాయి ఎక్సలెంట్ పాఠశాల డైరెక్టర్ జక్కుల శివ కుమారి మంగళవారం అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ కూడా చాలా అవసరమన్నారు . సాయి ఎక్సలెంట్ లో నవోదయ, గురుకుల, ఏకలవ్య, మోడల్ స్కూల్లో ప్రవేశానికి అనుభవం కలిగిన ఉపాధ్యాయుల చే శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా విద్యార్థులు విని నేర్చుకోవడం కాకుండా రాయడం చూసి నేర్చుకుంటే ఎక్కువ జ్ఞాపకం ఉంటుంది అని మేధావులు, విద్యావంతులు, కార్పొరేట్ విద్యాసంస్థలు డిజిటలైజేషన్ క్లాసులు నిర్వహిస్తున్నాయని, అదే స్థాయిలో 2026 - 2027వ విద్యా సంవత్సరంలో మన సాయి ఎక్సలెంట్ పాఠశాలలో కూడ నిర్వహిస్తున్నామన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జూలూరుపాడు మండల ప్రజలు మీ పిల్లలను విద్య తో పాటు మంచి క్రమ శిక్షణ తో కూడిన విద్యావంతులు గా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాయి ఎక్సలెంట్ పాఠశాల డైరెక్టర్లు ఆరెబోయిన హుస్సేన్, ఆరెబోయిన నాగలక్ష్మి, ఉపాధ్యాయులు నాగరాజు, అనిత, అశోక్, నవీన, రమేష్, దుర్గ భవాని, సత్యావతి, ప్రశాంతి, నవీన, ఉదయభాను, పావని, చలమల విద్య , కళ్యాణి, భార్గవి, నందిని, శిరీష, అరుణ, రమాదేవి, సౌజన్య, త్రివేణి, ఉమా, హైమావతి, శాంతమ్మ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.




# అతి గతి లేని నిర్మాణాలు.. ప్రభుత్వ నిధులు ఆగమాగం

- **అడవిని తలపిస్తున్న పల్లె క్రీడ ప్రాంగణం పట్టించుకోని అధికారులు...**
- **వరదలకు కొట్టుకుపోయిన బొప్పారం స్మశాన వాటిక డంపింగ్ యార్డ్**
- **పైగా జిల్లా అధికారులకు సిఫారసులు చేశారట**

చింతకాని ఏప్రిల్ 7 విజన్ ఆంధ్ర : ఖమ్మం జిల్లా చింతకాని మండల పరిధిలోని చింతకాని నర్సింహాపురం బొప్పారం గ్రామపంచాయతీలలో నాటి ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ పథకం కింద లక్షల రూపాయలను మంజూరు చేసి పల్లె క్రీడా ప్రాంగణాలు స్మశాన వాటికలు నిర్మించారు. ముందుచూపు లేని అధికారులు అవినీతికి అలవాటు పడిన కొందరు బ్రోకర్లు దళారుల సహాయంతో లక్షలాది రూపాయలు చింతకాని మండల వ్యాప్తంగా దుర్వినియోగం ఆరోపణలు మండల వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో విజన్ ఆంధ్ర. చింతకాని ప్రతినిధి సేకరించిన సమాచారం మేరకు చింతకాని మండలం కేంద్రంలో స్మశాన వాటిక అతీగతీ లేకుండా



కళావిహీనంగా శిథిలావస్థకు చేరడంతో పాటు మండల కేంద్రానికి సమీపంలోని నరసింహపురం స్మశాన వాటిక చెరువు పరివాహ ప్రాంతంలో నిర్మించారు అదే ప్రాంతంలో సుమారు 20 కుంటల విస్తీర్ణంలో పల్లె క్రీడా ప్రాంగణం ఆర్భాటంగా ప్రారంభించి వదిలేశారు. దీంతో పందులకు ఆవాసంగా మారి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని ఆరోపణలు విమర్శలు ఉన్నాయి. కాగా ప్రధానంగా బొప్పారం గ్రామపంచాయతీ పరిధిలోని నాళ్ల చెరువు సమీపంలో స్మశాన వాటిక డంపింగ్ యార్డ్ వరదలకు పూర్తిగా ధ్వంసం అయినట్లు ఆనవాళ్లు లేకుండా పోయిందని గ్రామస్తులు మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై మండల శాఖ అధికారులు జిల్లా పంచాయతీ అధికారికి సిఫారసు చేసి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామంటూ పేర్కొనడం అధికారుల పనితీరుకు నిదర్శనంగా మారిందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉండగా చింతకాని స్మశాన వాటికలో కనీసం వ్యయం నిలువల పట్టికను కూడా నమోదు చేయలేదు అంటే ఎంత నిధుల దోపిడి జరిగిందో ఆలోచించండి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రజా ప్రభుత్వం స్పందించి నాటి ప్రభుత్వ హయాంలో నాణ్యతా ప్రమాణాలు లేకుండా ముందు చూపు లేకుండా చేసిన నిర్మాణాల వలన లక్షలాది రూపాయలు దారి మళ్ళినట్లు భవిష్యత్తులో ముందు చూపుతో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని ప్రభుత్వ ఖజానాకు గండి పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చింతకాని మండల ప్రజలు కోరుతున్నారు..

## 108 ఇఎంటి, పైలట్ లకు రాష్ట్ర ఉత్తమ అవార్డు లు



జన్నారం, ఏప్రిల్ 07 (విజన్ ఆంధ్ర) : 108 ఇఎంటి కిషన్, పైలట్ రఫిక్ లు రాష్ట్ర ఉత్తమ అవార్డులు అందుకున్నారు. జన్నారం మండలంలో 108 ఇఎం టి కిషన్, పైలట్ రఫిక్ లు అత్యవసర పరిస్థితుల్లో క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించి ఎంతో మంది ప్రాణాలను రక్షించినందుకు గాను రాష్ట్ర ఉత్తమ ఇఎంటి, ఉత్తమ పైలట్ అవార్డులకు ఎంపి కయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచ ఆరోగ్య దినో త్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజున రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం దామోదర్ నరసింహ, ఫ్యామిలీ వెల్ఫేర్ కమి షనర్ క్రిస్టియానో, హెల్త్ కమిషనర్ సం గీత, హైదరా బాద్ కలెక్టర్ ల చేతుల మీదుగా ఉత్త మ అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా వారిని ప్రోగ్రాం జిల్లా మేనేజర్ సామ్రాట్, జిల్లా ఈ ఎంఈ కొండలరావులు అభినందించారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవ అవగాహన ర్యాలీ ప్రారంభించిన.అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ మేడం




కరీంనగర్ (విజన్ ఆంధ్ర) మార్చ్ 07.ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ జెండా ఊపి ప్రపంచ ఆరోగ్య దినోత్సవ అవగాహన ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు మహిళా సిబ్బందికి ఆరోగ్య మహిళ క్లినిక్ నిర్వహించి వైద్య పరీక్షలు జరిపారు,తదనంతరము జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ అధ్యక్షతన సమావేశం జరిగినది.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఒక్కొక్క థీమ్ తోని 1948 సంవత్సరం నుంచి జరుపుకుంటూ వస్తున్నాం. ఈ సంవత్సరము ఆరోగ్యం కోసం మనమంతా కలిసి శాస్త్రీయ ఆధారంతో నిలబడదాం (ఀశీస్త్రవీష్ట్రవతీ టఀశీతీ ష్ట్రఘఖ్రశ్రీష్ట్ర - ్ఘఖఅఐ ఏష్ట్ర ూఐఖఅవఅవఐవ) అనే థీమ్ తోని ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకుంటున్నాం, తల్లి బిడ్డల ఆరోగ్యం పై ప్రభుత్వము మరియు ప్రజలు అందరూ వారి బాధ్యతగా స్వీకరించడం సుస్థిర, సంపన్న, భవిష్యత్తు నిర్మాణానికి మానవజాతి మనుగడకు చాలా అత్యవసరం. స్త్రీ సురక్షిత గర్భధారణ, నాణ్యమైన ప్రసూతి పొందడం ప్రతి స్త్రీ యొక్క ప్రాథమిక మానవ హక్కు.ఆరోగ్యంగా ఉన్న స్త్రీ ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనిస్తుంది. తల్లి బిడ్డల ఆరోగ్యం బిడ్డ పుట్టిన తర్వాత మరియు జీవితంలో చాలాకాలం వరకు ప్రభావితం చూపుతుంది. కనుక అత్యున్నత ఆరోగ్య వైద్య సేవలు అందరికీ అందుబాటులో ఉంచినట్లైన ఇప్పుడున్న భారతదేశం యొక్క మాతృ మరణాల రేటు 97, తెలంగాణలో 43 గాను, శిశు మరణాల రేటు భారతదేశంలో 35, తెలంగాణలో 21 గాను ఉన్నది వీటిని ఇంకా గణనయంగా తగ్గించవచ్చు అన్నారు.ఈ ప్రపంచానికి ఆరోగ్య దినోత్సవ సమావేశంలో అడిషనల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధా, డాక్టర్ ఉమాశ్రీ,డాక్టర్ సాజిదా, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రాజగోపాల్ ,డాక్టర్ సన జవేరియా, మరియు కార్యాలయ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై చిట్యాల పోలీసుల దాడులు.

**- 15 లీటర్ల గుడుంబా స్వాధీనం ఒకరిపై కేసు నమోదు. ఎస్సై సతీష్ .**



భూపాలపల్లి జిల్లా 07 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) : భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండలంలోని పాశగడ్డ గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ తమ సిబ్బందితో దాడులు చేశారు. గుడుంబా తయారు చేస్తున్న లావణ్య సమ్మయ్య అలియాస్ తైలాల్ అదులోకి తీసుకొని అతని వద్ద 15 లీటర్ల గుడుంబా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గుడుంబా తయారీకి వినియోగిస్తున్న సామాగ్రిని సంఘటన స్థలంలోనే పోలీసులు ధ్వంసం చేశారు నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు. పాశగడ్డ గ్రామంలోని గ్రామస్తులకు ఇకముందు గుడుంబా తయారుచేసిన నిల్వ ఉంచిన చట్టపరమైన చర్యలు తీసుకుంటూ జైలుకు పంపుతామని తెలిపారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ యాకయ్య కానిస్టేబుల్ లాల్ సింగ్ రంజిత్ రాజు హోంగార్డు రాజయ్య పాల్గొన్నారు.

## ఆటోల ఎల్పీజీకి కొరత రాకూడదు

**- ఎల్పీజి సరఫరా కంపెనీతో కమిషనర్ సమీక్ష**

హైదరాబాద్,ఏప్రిల్7 : ఆటో ఎల్పీజీ తెప్పించి బంకుల్లో ఎక్కడా కొరత లేకుండా చూడాలని కంపెనీలకు తెలంగాణ పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. గత వారం రోజులుగా కంపెనీలు మంచి పనితీరు కనబరిచాయని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆటో ఎల్పీజీ సరఫరా చేసే ప్రైవేట్ మార్కెటింగ్ కంపెనీలతో కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. గత వారం రోజుల్లో మొత్తం 363 మెట్రిక్ టన్నుల ఆటో ఎల్పీజీని తెప్పించి సరఫరా చేశారని వివరించారు. మూతపడిన 17 బంకులను మళ్లీ తెరిపించారని పేర్కొన్నారు. గ్యాస్ సరఫరాను పెంచి, మూతపడిన బంకులను మళ్లీ తెరిపించడంలో సూపర్ గ్యాస్ (÷ూబూ।స ఉజీబ), గో గ్యాస్ (ఉనీ ఉజీబ), టోటల్ ఎనర్జీస్ (÷ునీబిజీ ఇని।సణతి।బ), ప్రైమ్ ఫ్యూయల్ (ఖసతిప। ఈబీ।) కంపెనీలు చేసిన కృషిని ఈ సందర్భంగా కమిషనర్ అభినందనలు తెలిపారు. పని తీరు ఏ మాత్రం మెరుగు పరుచుకోని పలు కంపెనీల పట్ల ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆటో ఎల్పీజీని అధికంగా తెప్పించి, బంకులన్నింటిలో సరఫరా చేయాలని కంపెనీలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆటో డ్రైవర్ల ఉపాధి దెబ్బతినకుండా ఉండాలంటే ఆటో ఎల్పీజీ సరఫరా ఆగకుండా చూడాలని ఆయిల్ కంపెనీలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఆటో గ్యాస్ కొరత రాకుండా ఉండేందుకు చర్యలు చేపట్టామన్నారు. బంకులకు గ్యాస్ వస్తున్న లెక్కలను పౌరసరఫరాల శాఖ ప్రతి రోజు పర్యవేక్షిస్తుందని కమిషనర్ స్టీఫెన్ రవీందర్ వెల్లడించారు. ఏదైనా సమస్య ఉంటే హెల్ప్ లైన్ 1967కు ఫోన్ చేయాలని సూచించారు.

# బోడుప్పల్ మున్సిపల్ కార్యాలయంపై

# ఏసీబీ నజర్...?




- మెరుపు దాడులకు సన్నాహాలు....?
- ముడుపుల మయంగా మారిన కార్యాలయం
- పేరుకుపోయిన ఫిర్యాదులతో ఏసీబీ అప్రమత్తం
- సమీప భవిష్యత్తులో పెద్ద చర్యలకు సంకేతాలు

బోడుప్పల్, ఏప్రిల్ 07 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో అవినీతిపై ప్రభుత్వం చేస్తున్న పోరాటం రోజురోజుకూ మరింత తీవ్రమవుతున్న తరుణంలో హైదరాబాద్ శివారు ప్రాంతమైన బోడుప్పల్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయంపై యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ) తన దృష్టిని కేంద్రీకరించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. కార్యాలయంలోని పలు విభాగాల్లో సుదీర్ఘకాలంగా పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు నిరాఘాటంగా సాగుతున్నాయనే పక్కా సమాచారంతో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలు స్థానికంగా తీవ్ర సంచలనం రేపుతున్నాయి. బోడుప్పల్ మున్సిపల్ సర్కిల్ పరిధి వేగంగా విస్తరిస్తున్న నగర శివారు ప్రాంతం. ఇక్కడ కొత్త నిర్మాణాలు, వ్యాపార సముదాయాలు, నివాస కాలనీలు రోజురోజుకూ పుట్టుకొస్తున్నాయి. దీంతో భవన నిర్మాణ అనుమతులు, ఆస్తి పన్నులు, మ్యుటేషన్లు వంటి అనేక అవసరాలతో వందలాది మంది ప్రతిరోజూ ఆ కార్యాలయానికి వస్తుంటారు. అయితే అధికారుల వద్దకు వచ్చే ప్రతి పనీ ముడుపుల ద్వారానే జరుగుతోందని, డబ్బు చేతిలో పెట్టకుండా ఏ ఫైలూ కదలడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పేరుకుపోయిన ఫిర్యాదులు చర్యకు దిగిన ఏసీబీ**

కార్యాలయంలో జరుగుతున్న అవినీతిపై నెలల తరబడి ఏసీబీకి అనేక ఫిర్యాదులు అందుతూ వచ్చాయి. సాధారణ పౌరుల నుండి, కాంట్రాక్టర్ల నుండి, స్థానిక వ్యాపారుల నుండి వేర్వేరు వర్గాల నుండి వచ్చిన ఫిర్యాదులు ఒకే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి ఆ కార్యాలయంలో అవినీతి వ్యవస్థీకృతంగా, నిర్భయంగా సాగుతోందని. చిన్న పనికైనా, పెద్ద పనికైనా ముడుపులు తప్పనిసరి అనే సంస్కృతి అక్కడ బలంగా వేళ్ళూనుకుపోయిందని ఆ ఫిర్యాదుల సారాంశం స్పష్టం చేస్తోంది. ఈ ఫిర్యాదులను తేలిగ్గా తీసుకోని ఏసీబీ అధికారులు, వాటిని క్రోడీకరించి, స్వతంత్రంగా ప్రాథమిక విచారణ నిర్వహించినట్లు తెలుస్తోంది. ఆ విచారణలో అందిన సమాచారం ఫిర్యాదులను బలపరచడంతో, అధికారులు మరింత సీరియస్‌గా తదుపరి చర్యలకు సన్నాహాలు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

**మూడు కీలక కోణాల్లో విచారణ...**

ఏసీబీ విచారణ ప్రధానంగా మూడు కీలక అంశాలపై కేంద్రీకృతమైనట్లు సమాచారం. భవన నిర్మాణ అనుమతులు అక్రమ కట్టడాలు:బోడుప్పల్ పరిధిలో చట్టబద్ధమైన భవన నిర్మాణ అనుమతులు జారీ చేయడంలో తీవ్రమైన అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు మంజూరు చేయడానికి, అక్రమ కట్టడాలను కళ్ళు మూసుకుని వదిలిపెట్టడానికి భారీగా ముడుపులు తీసుకున్నారనే ఆరోపణలు ఏసీబీ వద్ద ఉన్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకున్న ఈ ప్రాంతంలో అనుమతుల విషయంలో కోట్ల రూపాయల లావాదేవీలు జరిగాయని అనుమానిస్తున్నారు.

**అభివృద్ధి పనులు కాంట్రాక్టర్ల బిల్లులు:**

కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పార్కులు వంటి అభివృద్ధి పనుల కాంట్రాక్టులు మంజూరు చేయడంలో, బిల్లులు పాస్ చేయడంలో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిర్ణీత నాణ్యత లేకుండా పనులు చేయించి పూర్తి మొత్తం బిల్లులు వసూలు చేయడం, బిల్లు పాస్ చేయించుకోవడానికి కాంట్రాక్టర్లు శాతం వారీగా ముడుపులు చెల్లించడం వంటివి రివాజుగా మారిపోయాయని ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. ఈ అంశంపై ఏసీబీ అధికారులు కాంట్రాక్టర్లతో కూడా మాట్లాడే అవకాశం ఉందని వినిపిస్తోంది.

**"డబ్బు లేకుండా పని జరగదు" స్థానికుల వ్యథలు**

పేరు చెప్పుకోవడానికి ఇష్టపడని స్థానికులు మాట్లాడుతూ "ఒక చిన్న పని కోసం వెళ్తే చాలు, అయిదారు చేతులు చాపుతారు. ఎవరికి ఎంత ఇవ్వాలో అక్కడే ఒక అలిఖిత నిర్ణయం ఉంది. అది ఇవ్వకుండా పని జరగదు. ఫిర్యాదు చేస్తే ఇంకా ఇబ్బందులు పెడతారనే భయంతో చాలామంది సహించిపోయేవారు" అని వెల్లడించారు. కాంట్రాక్టర్లు కూడా "బిల్లు పాస్ చేయించుకోవడానికి నెలల తరబడి తిరగాల్సి వస్తోంది. ఆఫీస్‌లో పై నుండి కింద వరకు అందరికీ వాటా ఇవ్వాల్సిందే" అని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో ఏసీబీ కదలికలపై సమాచారం వినవచ్చేసరికి, స్థానికుల్లో ఒకవైపు ఆందోళన, మరోవైపు ఆశలు చిగురిస్తున్నాయి. అవినీతికి అడ్డుకట్ట పడుతుందని, ప్రభుత్వ సేవలు నేరుగా, నిజాయితీగా అందే రోజు వస్తుందని సామాన్యులు ఎదురు చూస్తున్నారు.

**తెలంగాణ ప్రభుత్వం ఏసీబీ కఠిన వైఖరి**

మున్సిపల్ కార్యాలయాల్లో అవినీతిని ఏ మాత్రం సహించేది లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టమైన సంకేతాలు పదే పదే ఇస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలపై ఏసీబీ దాడులు జోరందుకున్న నేపథ్యంలో, బోడుప్పల్ ఘటన ఆ పరంపరలో మరో కీలక అధ్యాయం కానున్నదని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ చర్యలు కేవలం ఒక్క కార్యాలయానికే పరిమితం కాకుండా, అవినీతికి పాల్పడుతున్న అన్ని స్థాయిల అధికారులకూ హెచ్చరికగా మారాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.పరిస్థితులు ఎలా పరిణమిస్తాయో, ఏసీబీ తదుపరి చర్యలు ఏమిటో వేచి చూడాల్సి ఉంది.

**రంగంలోకి 'స్పెషల్ టీమ్స్'....?**

రాష్ట్రవ్యాప్తంగా అవినీతి అధికారుల భరతం పడుతున్న ఏసీబీ, బోడుప్పల్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే కొందరు కీలక అధికారుల కదలికలు, వారి బినామీల వివరాలపై ఆరా తీసినట్లు తెలుస్తోంది. త్వరలోనే ముందస్తు ప్రణాళికతో ఏకకాలంలో దాడులు నిర్వహించి, అవినీతి తిమింగలాలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకునేందుకు వ్యూహరచన చేస్తోంది. మున్సిపల్ శాఖలో ప్రక్షాళన దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్న నేపథ్యంలో, బోడుప్పల్ కార్యాలయంలో జరగబోయే ఈ "ఆపరేషన్" ఇతర మున్సిపాలిటీలకు కూడా హెచ్చరికగా మారుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## భద్రాచలం నియోజకవర్గ కో ఆర్డినేటర్ గా గాజర్ల అశోక్

**- బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకంపై టిపిసిసి దృష్టి**



భూపాలపల్లి జిల్లా 07 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) : రాష్ట్రవ్యాప్తంగా బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ ఏ) నియామక ప్రక్రియను వేగవంతం చేసేందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రత్యేక కోఆర్డినేటర్లను నియమిస్తూ పార్టీ బలపరిచే దిశగా చర్యలు చేపట్టింది.ఈ నేపథ్యంలో 119-భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గానికి కోఆర్డినేటర్‌గా గాజర్ల అశోక్ ను నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలు జారీ చేశారు. గాజర్ల అశోక్ గతంలో టీపీసీసీ అధికార ప్రతినిధిగా పనిచేయడంతో పాటు, రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించారు. మేడ్చల్ జిల్లా డీసీసీ కమిటీల ఇన్‌చార్జ్‌గా, డోర్నకల్ మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీకి సేవలందించారు. ప్రస్తుతం ఆయనకు భద్రాచలం నియోజకవర్గంలో బూత్ లెవల్ ఆఫీసర్ల నియామక బాధ్యతలను అప్పగించడం పార్టీ ఆయనపై ఉంచిన నమ్మకాన్ని సూచిస్తుంది. భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మాజీ మావోయిస్ట్ నేత అయిన గాజర్ల అశోక్ గత సాదారణ ఎన్నికల ముందు పరకాల టికెట్ ఆశిస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరారు, అనంతరం పార్టీ పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించడంతో, రాష్ట్ర స్థాయిలో పార్టీ చేపట్టే అనేక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. పార్టీ వర్గాల అభిప్రాయం ప్రకారం, ఈ నియామకం ద్వారా భద్రాచలం నియోజకవర్గంలో బూత్ స్థాయి వ్యవస్థ మరింత బలపడడంతో పాటు, రాబోయే ఎన్నికల దిశగా పార్టీకి మద్దతు పెరుగుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది. పలు నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

## పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం

**- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని నగదు బహుమతి**

**- మొలార్ దేవరంపల్లి గ్రామ విద్యార్థిని మోదుగుపురం పల్లవికి 2500 చెక్కు అందజేత**

**- గ్రామ సర్పంచ్ కొమ్మని అనంతయ్య, ఉపసర్పంచ్ మాడపు వసంత బస్వలిఃగం**



వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 07 ( విజన్ ఆంధ్ర ) : పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నగదు ప్రోత్సాహం అందజేస్తున్నారని మైలార్ దేవరంపల్లి గ్రామ సర్పంచ్ కొమ్మని అనంతయ్య ఉపసర్పంచ్ మాడపు వసంత బసవలింగం అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలో కంటే ప్రభుత్వ పాఠశాలలో అత్యుత్తమంగా రాణించాలని లక్ష్యంతో చేవెళ్ల ఎంపీ నగదు ప్రోత్సాహం అందజేయడం అభినందనీయమని వారు అన్నారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోగల మైలార్ దేవరంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో మోదుగుపురం కిష్టయ్య కూతురు మోదుగుపురం పల్లవి 473 మార్కులు సాధించడంతో 2500 రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లవిని ఆదర్శంగా తీసుకుని గ్రామానికి మండలానికి జిల్లాకు మంచి పేరు వచ్చేటట్లుగా ఈ విద్యా సంవత్సరం విద్యార్థులు రాణించాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థులకు ఏ ఇబ్బంది రాకుండా అన్ని విధాలుగా చూసుకుంటామని వారు హామీ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల కృషిని నిలబెట్టే విధంగా విద్యార్థులు రాణించాలని వారు హితవు పలికారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యంగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందజేస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేందర్, ఉపాధ్యాయులు, బూత్ అధ్యక్షుడు పాండు రంగా రెడ్డి, మండల నాయకుడు అర్థ రాఘవేందర్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితునికి జైలు శిక్ష

***ఐదు సంవత్సరాల కఠిన కారాకార శిక్ష 5,500 జరిమానా విధించిన న్యాయమూర్తి ఏ నాగరాజు***



భూపాలపల్లి జిల్లా 07 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) : ఘణపురం మండలం చెల్పూరు గ్రామంలో జరిగిన హత్యాయత్నం కేసులో నిందితునికి భూపాలపల్లి అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి ా. నాగరాజు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,500/- జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. కేసు వివరాలు: చెల్పూరు గ్రామానికి చెందిన బమ్మ బిక్షపతి (50 సంవత్సరాలు), బజ్జీల దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. తేదీ 07.01.2022న అదే గ్రామానికి చెందిన తాళ్ల పెల్లి రాజు మద్యం సేవించి అక్కడికి వచ్చి బిక్షపతిని నూనెలో వేయించిన చాప ముక్కలు ఇవ్వమని అడిగాడు. డబ్బులు ఇవ్వాలని చెప్పడంతో ఆగ్రహించిన నిందితుడు దుర్భాషలాడుతూ, చంపాలనే ఉద్దేశంతో మూకుడులో మసులుతున్న వేడి నూనెను ఫిర్యాదిదారిపై పోశాడు.దీంతో ఫిర్యాదిదారికి కాళ్లపై గాయాలు కాగా, ప్రాణభయంతో అక్కడి నుంచి పారిపోయాడు. అదే రోజు గణపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయగా, అప్పటి ఎస్‌హెచ్ఓ ఉదయ్ కిరణ్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టు విచారణలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.డి. రఫీక్ వాదనలు వినిపించగా, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ జి. వెంకన్న ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ శ్వేత సాక్షులను ప్రవేశపెట్టారు. విచారణలో నిందితునిపై నేరం రుజువైనందున న్యాయమూర్తి శిక్ష విధించారు.ఈ కేసులో నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ అభినందించారు.

## ఎల్లమ్మ బోనాల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే



జన్నారం, ఏప్రిల్ 07 (విజన్ ఆంధ్ర) : ఎల్లమ్మ బోనాల పండుగలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. జన్నారం మండలంలోని కలమడుగు గ్రామంలో మంగళవారం రోజున ని ర్వహించిన ఎల్లమ్మ బోనాల పండుగ వేడుకల్లో ఖా నాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. గ్రామ ప్రజల సుఖశాంతులు, ప్రాంత అ భివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయాలకు ప్ర తీక అయిన బోనాల పండుగను భక్తి భావంతో జ రుపుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా మహిళలు సంప్రదాయ వేష ధారణలో బోనాలు తీసుకువచ్చి ఊరేగింపుగా ఆ లయానికి చేరుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిం ది.ఈ కార్యక్రమంలో ఆయన వెంట జన్నారం మా ర్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీ నారాయణ, మల్లే ష్, పోనకల్ గ్రామ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఖమ్మం అర్బన్ తహసిల్దార్ గా దాసరి జయ చందర్



ఖమ్మం అర్బన్ ఏప్రిల్ 07(విజన్ ఆంధ్ర) : అర్బన్ నూతన తహసిల్దారిగా బాధ్య తలు స్వీకరించిన దాసరి జయచందర్ ని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు సమక్షంలో అర్బన్ తహసిల్దార్ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్, 30 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మా ఉదయ్ మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, నగర కాంగ్రెస్ నాయకులు దేవర వెంకన్న, మన్నే హరికృష్ణ, వట్టికూటి ఉమా ప్రసాద్ తదితరులు. రాష్ట్రమంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నియోజక వర్గంలో పెద్ద ఎత్తున చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మీ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికీ చేరే విధంగా చూడాలని, మీ హయం లో మంత్రి ఆకాంక్షల మేరకు సర్వతో ముఖాభివృద్ధి జరగాలని కోరుకుంతున్నామని అన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.